సమావేశము – IX
వాల్యూము – I
నెం. 1

వెల : రూ. 29–00
14 మార్చి, 2018
బుధవారం,
(శక సం. 1939,
ఫాల్గుణం బ. 12)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

I. ప్రశ్నోత్తరాలు ... 1

II. సభా కార్యక్రమం : ... 19

1. ప్రత్యేక ప్రస్తావనలు
2. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ – రెండవ రోజు కొనసాగింపు
3. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రభుత్వ ప్రత్యుత్తరం

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి. కమలాకర్<br>శ్రీమతి అలివేలు<br>శ్రీ ఎమ్. కృపాకర్ రావు<br>శ్రీమతి బి. ప్రమీల<br>శ్రీమతి యస్. నాగమణి<br>శ్రీ డి. శ్రీనివాసులు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (తొమ్మిదవ సమావేశము - రెండవ రోజు)

## బుధవారం, మార్చి 14, 2018

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:-** సభకు నమస్కారం. ఇప్పుడు క్వశ్చన్ అవర్. Now Qn.No.2740.

**తహసీల్దార్లచే భూమి రిజిస్ట్రేషన్లు**

ప్రశ్న నెం. 2740(12)

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, సర్వశ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ మరియు నారదాసు లక్ష్మణ్‌రావు, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషను) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రెవెన్యూ శాఖ తహశీల్దారులకు భూముల రిజిస్ట్రేషను విధులను అప్పగించాలని ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఎప్పటిలోగా దీనిని అమలు చేయడమవుతుంది?

**గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు) (శ్రీ మహమ్మద్ మహమూద్ అలి)** :- అ) అవునండీ.

ఆ) ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

ఇ) త్వరలో ఖరారు చేయడమవుతుంది.

**డా. పల్లా రాజేశ్వర రెడ్డి (పట్టభద్రుల నియోజక వర్గం - మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్):-** అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ళ పట్టాలు, కమర్షియల్స్‌కు సంబంధించిన రెండు రకాల రిజిస్ట్రేషన్లు ఉంటాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం వలన రాష్ట్రంలో 1500 బృందాలు గ్రామీణ ప్రాంతాలలో గ్రామసభలను ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్స్ విషయమై ప్రస్తుతం ఉన్న పరిస్థితిని consolidate చేస్తూ త్వరలో జరగబోయే రిజిస్ట్రేషన్స్ ఎలా ఉండాలి అనే అంశాల మీద నిర్ణయాలు తీసుకున్నారు. అందుకు చాలా సంతోషంగా ఉంది.

తహసీల్దార్లే ఇప్పటి వరకు మ్యుటేషన్స్ చేయడం వలన పనులలో కొంత జాప్యం జరిగేది. గ్రామీణ ప్రాంతాలలో భూమి పహాణిలో ఒకరి పేరు మీద, అసలు భూ యజమాని వేరొకరుగా మరియు ఆ భూమిలో వ్యవసాయం మరొకరు చేస్తున్నారు. ఈ విషయంలో కొంత గందరగోళ పరిస్థితులు ఉన్నాయి. దానిని తగ్గించడానికి గ్రామ సభలను ఏర్పాటు చేసి రెవెన్యూ శాఖ వారు దాదాపు 96 శాతం వరకు ఈ సమస్యను ఒక దశకు తీసుకొచ్చారని అంటున్నారు. కాని కొన్ని గ్రామాలలో తహసీల్దార్లకు అనుమానాలున్నాయని రైతులను పిలవడం జరుగుతుందని అంటున్నారు. అటువంటి విషయాలు మీ దృష్టికి వచ్చాయా? వస్తే వాటి మీద ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? భూ వివాదాలు ఉన్న కేసులు కోర్టులో ఉంటే వాటికి సంబంధించిన నిర్ణయాలు కోర్టువారే తీసుకుంటారు. కోర్టులో లేని కేసులను ఇరుపార్టీలను కూర్చోబెట్టి పరిష్కరించాలి. ఆ భూములకు సంబంధించిన రికార్డులలో ఎవరి పేరు ఉన్నది? భూమి ఎవరి ఆధీనంలో ఉన్నది? సంబంధిత అంశాలను తెలుసుకున్నట్లైతే బాగుంటుంది. వాటికి సంబంధించి సాదా బైనామా ద్వారా కొంత వెసులుబాటు కల్పించడం జరిగింది. కోర్టులో కేసు లేకుండా వివాదంలో ఉన్న కేసులను పరిష్కరించి వెంటనే తగిన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందా? భూ రికార్డుల ప్రక్షాళనలో భూములకు సంబంధించిన వివరాలు చాలా వరకు రికార్డు అయ్యాయి. ప్రభుత్వానికి సంబంధించిన భూములను అన్నీ రికార్డు చేయలేదని అన్నారు. ఒక గ్రామంలో స్కూలు,

పిహెచ్‌సి, లేక ఇతర ప్రభుత్వ అవసరాలకు భూములను ఆయా గ్రామాల ప్రజలు/దాతలు ఇచ్చినప్పుడు దానికి సంబంధించిన వివరాలు అప్పట్లో నమోదు చేయలేదు కాబట్టి, వాటిని కూడా ఈనాడు నమోదు చేయవలసిన అవసరం ఉన్నది. అటువంటి వాటిని పూర్తి స్థాయిలో నమోదు చేయడానికి ఏమన్నా చర్యలు తీసుకుంటున్నారా?

ఇంతకు ముందు రిజిస్ట్రేషన్లు చేసేది ఒకరు, మ్యుటేషన్ చేసేది ఒకరు కాబట్టి, ఆ పని చేయడంలో కొంత జాప్యం జరిగేది. తహసీల్దారులే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడం, ఒకవేళ వారి కర్తవ్యం నిర్వహించడంలో కొంత జాప్యం జరిగితే అపరాధ రుసుము వేస్తామనడం చాలా ఆనందకరమైన విషయం. భూ రికార్డుల ప్రక్షాళనకు సంబంధించిన విషయాలను తెలుపవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ (శాసనసభ నియోజక వర్గం):-** అధ్యక్షా, తహసీల్దార్ల ద్వారా భూములు రిజిస్ట్రేషన్స్ చేయించడం చాలా హర్షించదగిన విషయం. రాష్ట్రంలో ఎక్కడైనా భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే సంబంధిత రిజిస్టర్ ఆఫీస్ కాకుండా ఎక్కడైనా రిజిస్టర్ చేసుకునే వీలు గత ప్రభుత్వాలు కల్పించడం వలన బోగస్ రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగాయి. దీనిని అరికట్టడానికి రిజిస్ట్రేషన్ అధికారాలను తహసీల్దార్లకు ఇవ్వడం జరిగింది. దీని వలన బోగస్ రిజిస్ట్రేషన్‌ను అరికట్టడం జరుగుతోంది. దీనితోపాటు మ్యుటేషన్ చేసే అధికారం కూడా వారికే ఇవ్వడం వలన వారు అన్ని రకాలుగా రికార్డులను పరిశీలన చేసిన తరువాత రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్ చేసుకోవడానికి కూడా ఇబ్బంది లేకుండా ఉంటుంది. కాకపోతే దీనికి సంబంధించి తగిన సిబ్బంది లేరు. అవసరమైన సిబ్బందిని నియమించకపోతే ఈ పనులు చేయడం సాధ్యం కాదు. సిబ్బంది నియామకం గురించి ప్రభుత్వం ఏ విధమైన ఆలోచన చేస్తున్నది? దానికి ఎంత సమయం పడుతుందని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ నారదాసు లక్ష్మణ్‌రావు (స్థానిక సంస్థలు - కరీంనగర్):-** అధ్యక్షా, భూ రికార్డుల ప్రక్షాళన అనేది ఒక విప్లవాత్మకమైన చర్య. నిజాం కాలంలో దాదాపు 90 సంవత్సరాల క్రితం భూ రికార్డులను క్రమబద్ధీకరించడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు చేయకపోవడంతో రైతులు తమ యాజమాన్య హక్కుల కొరకు బాగా ఇబ్బందులు పడ్డారు. గ్రామాలలో దాదాపు 80 శాతం వివాదాలు భూ రికార్డులలో జరిగాయి. పొరపాట్లు, తప్పిదాలతో కోర్టులకు వెళ్లి రైతులు ఆర్థికంగా చాలా నష్టపోయారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రపరిపాలనను ప్రక్షాళన చేసే దశలో రైతాంగం ఎదుర్కొంటున్న ఈ సమస్య మీద దృష్టి పెట్టి రికార్డు స్థాయిలో రెవెన్యూ సిబ్బందిని వినియోగించి భూ రికార్డుల ప్రక్షాళన చేయడం అనేది చాలా అభినందించదగిన విషయం. కొత్త పట్టేదారు పాసు పుస్తకాలు ప్రజలకు ఎప్పటి నుండి ఇవ్వబోతున్నారు? వాటిని గ్రామ సభల ద్వారా లేదా కార్యాలయాలకు వచ్చి తీసుకొని వెళ్లమంటారా? వంటి విషయాలను వివరించమని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ టి. భాను ప్రసాద రావు (స్థానిక సంస్థలు - కరీంనగర్):-** అధ్యక్షా, ప్రస్తుత పెద్దపల్లి జిల్లా, పాత కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్నటువంటి ఎలిగేడు మండలాన్ని 2002వ సంవత్సరంలో జూలపల్లి మండలం నుండి విభజించి వేరు చేయబడింది. ఆ ఎలిగేడు మండలం ఏర్పాటు చేయబడినప్పటి నుండి కూడా ఆ మండలానికి క్రెడిట్ కావలసిన శాంక్షన్డ్ రిజిస్ట్రేషన్ వాటా రాకపోగా పాత జూలపల్లి మండలానికే క్రెడిట్ అవుతోందని రెండు సంవత్సరాల క్రితం సంబంధిత ఎం.పి. లేఖ రాస్తే, అప్పటి నుండి నిధుల విడుదలను పూర్తిగా నిలిపేశారు. పాత జూలపల్లి మండలంతోపాటు, కొత్తగా ఏర్పడిన ఎలిగేడు మండలానికి కూడా నిధులు విడుదల కావడం లేదు. కాబట్టి, ఇప్పటి వరకు ఎలిగేడు మండలానికి క్రెడిట్ కావలసిన గత సంవత్సరాలకు చెందిన రిజిస్ట్రేషన్ వాటాను ఎలిగేడు మండలానికే క్రెడిట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. గతంలో పాత జూలపల్లి మండలానికి క్రెడిట్ అయిన రిజిస్ట్రేషన్ వాటా నుండి కొత్తగా ఏర్పడిన ఎలిగేడు మండల ప్రాంతానికి చెందవలసిన వాటాను విడదీసి, ఎలిగేడు మండలానికే క్రెడిట్ చేయవలసిందిగా కోరుతున్నాను. అందుకు సంబంధించిన ఒక విజ్ఞాపన పత్రాన్ని తగు చర్యల నిమిత్తం గౌరవ మంత్రిగారికి అందజేస్తున్నాము.

**శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:-** అధ్యక్షా, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, శ్రీ మహ్మమద్ ఫరీదుద్దీన్, శ్రీ నారదాసు లక్ష్మణ్‌రావు, శ్రీ టి. భానుప్రసాద రావు గార్లు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా గౌరవ ముఖ్యమంత్రిగారు భూ వివాదాల సమస్యలు తగ్గాలంటే రిజిస్ట్రేషన్ విధానంలో మార్పు రావాలని అధికారులను సమావేశపరిచి, అందరి అభిప్రాయాలను తీసుకొని ఒక మంచి ఆలోచన చేశారు. భూ రికార్డుల ప్రక్షాళన చాలా హర్షించదగిన విషయం. పహాణిలో యజమాని పేరు, భూమి అధీనంలో ఉన్నవారి పేరు వేర్వేరుగా ఉన్నటువంటి లిటిగేషన్ అంశాలను ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్

కార్యక్రమంలో మొత్తం క్లియర్ చేయడం జరిగింది. పూర్తి వివరాలను రెండవ ప్రశ్నలో భాగంగా తరువాత చెబుతాను. నిజాంకాలంలో 'పైగా' భూములు, 'జాగిర్దార్' భూములు, 'సాలర్‌జంగ్' భూములు మొదలగు భూములు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో భూములకు సంబంధించిన కేసులు ఎక్కువగా ఉన్నాయి. అప్పుడు ఎవ్వరూ ఆ సమస్యలను పరిష్కరించలేదు. 1930వ సంవత్సరం తరువాత ఇప్పుడే భూ రికార్డుల ప్రక్షాళనను గౌరవ ముఖ్యమంత్రి గారు చేపట్టడం జరిగింది. అందుకు చాలా ధైర్యం కావాలి. గతంలో చార్మినార్ కూడా రిజిస్ట్రేషన్ జరుగుతుందని అనేటటువంటి పరిస్థితులుండేవి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రక్షాళణ చేస్తూ, మరింతగా కఠినతరం చేయడం జరిగింది.

కొన్ని భూ వివాదాల కేసులు కోర్టులో ఉన్నాయి. వాటిని మనమేమీ చేయలేము. కాని జాయింట్ కలెక్టర్ లేదా తహసీల్దార్‌ల దగ్గర ఉన్నటువంటి కేసుల విషయంలో, అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి వారినే ఈ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. భూ రికార్డులకు సంబంధించిన సమస్యలన్నింటిని చాలామటుకు పరిష్కరించడం జరిగింది. రిజిస్ట్రేషన్ జరిగిన తరువాత మ్యుటేషన్ జరగడం లేదు రిజిస్ట్రేషన్ జరిగిన 72 గంటలలో మ్యుటేషన్ జరగాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు.

భూ రికార్డులలో ప్రభుత్వ భూములు, పాఠశాల భూములు, ఆసుపత్రుల భూములు, రోడ్డుకు ఎంత భూమి ఉందనే విషయాలను సపరేట్‌గా రికార్డ్ చేయడం జరిగింది. మొత్తం 8 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. 20 లక్షల ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు బోగస్ రిజిస్ట్రేషన్ ఉండేది. ఇప్పుడు జరగడం లేదు. రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22(A) ప్రకారం ఎక్కడ లిటిగేషన్ భూములు ఉన్నాయి, ఎక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయి అన్న విషయాలకు సంబంధించిన రికార్డు జిల్లా కలెక్టర్ దగ్గర ఉంది. ఇప్పుడు మన దగ్గర 72 లక్షలకు పైగా పట్టా పాస్ పుస్తకాలున్నాయి. మ్యుటేషన్ చేసిన తరువాత కొత్త పాస్ పుస్తకాలు ఇచ్చిన తరువాత అవసరమున్నచోట్ల సిబ్బందిని నియమించడం జరుగుతుంది.

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు భూ రికార్డులు 80 శాతంపైగా లిటిగేషన్స్‌లో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత రంగారెడ్డి జిల్లాలో 97 శాతం లిటిగేషన్స్‌ను క్లియర్ చేయడమయింది. తెలంగాణ రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కూడా లిటిగేషన్స్‌ను చాలా వరకు క్లియర్ చేయడం జరిగింది. ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ అండ్ అప్‌డేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ వల్ల ఇకముందు సమస్యలు రావు. మండల రిజిస్ట్రేషన్స్ గురించి గౌరవ సభ్యులు శ్రీ భాను ప్రసాద రావు గారు మాట్లాడుతూ, జూలపల్లి నుండి వేరు చేయబడిన ఎలిగేడు మండలంకు రావలసిన రిజిస్ట్రేషన్ రెవెన్యూ గురించి ప్రస్తావించారు. భూములను కొన్న రైతులకు ఎక్కడ రిజిస్ట్రేషన్‌కు అనుకూలంగా ఉంటే అక్కడ రిజిస్ట్రేషన్ చేయించుకునేటట్లుగా తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

## జిల్లాల్లో ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రాలు

ప్రశ్న నెం.2657(14)

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ మరియు డా.ఆర్. భూపతి రెడ్డి, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య మరియు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని జిల్లాలన్నింటిలో ప్రాంతీయ కేన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి ?

**గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య మరియు సంక్షేమ శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):-** అ) లేదండీ.

ఆ) రెండు జిల్లాలలో అంటే వరంగల్, ఖమ్మంలలో ఎంఎన్‌జెఐఓ మరియు ఆర్‌సిపి రెండు జిల్లా కేన్సర్ కేంద్రాలను ప్రారంభించింది. వరంగల్‌లో పూర్తి స్థాయిలో శాఖ పనిచేస్తూ, అవసరమైన రోగులకు కేన్సర్ చికిత్సను అందిస్తున్నది. ఖమ్మంలో రోగులను స్క్రీనింగును మాత్రమే నిర్వహించడమవుతున్నది.

ఇ) మహబూబ్‌నగర్, కరీంనగర్, సిద్ధిపేట, ఆదిలాబాదు, ఖమ్మంలో మరో 5 జిల్లా కేన్సర్ చికిత్సా కేంద్రాలను ప్రారంభించడమవుతున్నది.

**శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజక వర్గం):-** అధ్యక్షా, అన్ని వ్యాధుల కంటే క్యాన్సర్ ఒక మహమ్మారిలాగా దేశంలోనూ, రాష్ట్రంలోనూ వ్యాపిస్తూ ఉన్నది. దీనిని పూర్తి స్థాయిలో అరికట్టవలసిన అవసరం ఉన్నది. ఇతర వ్యాధులకు కొన్ని లక్షణాలు కనపడతాయి కానీ, క్యాన్సర్ వ్యాధి 4వ స్టేజ్ వచ్చే వరకు ఆ వ్యాధి వచ్చినట్లుగా పసికట్టలేకపోతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు క్యాన్సర్‌కు సంబంధించిన సెంటర్లను జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో మరియు

రీజనల్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసినట్లుగా చెప్పారు. టాటా కంపెనీ వారు కొన్ని జిల్లాల కలెక్టర్లతో టైఅప్ అయి క్యాన్సర్ వ్యాధి చికిత్సకు వారి సహకారం అందిస్తారనే వార్తను మనం వార్తా పత్రికలలో చూడటం జరిగింది. బొంబాయిలో పెద్ద క్యాన్సర్ ఆసుపత్రి ఉంది. మన రాష్ట్రం నుండి కూడా ఈ చికిత్స కొరకు రోగులు బొంబాయికి వెళ్లడం జరుగుతోంది. టాటా కంపెనీ వారి సహకారంతో తెలంగాణ జిల్లాలో పరీక్షలు నిర్వహించడం వలన వ్యాధిని ప్రాథమిక దశలోనే కనుగొనే అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి టాటా కంపెనీ వారు ఏ ఏ జిల్లాలో తమ సహకారం అందిస్తామన్నారో ఆ విషయాలను తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

జిల్లాలో కంటికి సంబంధించిన పరీక్షలు చేయడానికి క్యాంపులను ఏ విధంగానైతే ఏర్పాటు చేయబోతున్నారో ప్రతి జిల్లాలో క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు నిర్వహించేటట్లుగా క్యాంపులను పెట్టేవిధంగా ప్రభుత్వం ఏమన్నా ఆలోచనలు చేస్తున్నదా? ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కూడా ప్రజలు క్యాన్సర్ బారిన పడి 4వ స్టేజ్ వచ్చేవరకు తెలుసుకోలేకపోతున్నారు. కాబట్టి, అక్కడ ఒక రీజనల్ సెంటర్‌ను ఏర్పాటు చేసే అవకాశమున్నదా తెలపాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**డా. ఆర్. భూపతి రెడ్డి (స్థానిక సంస్థలు – నిజామాబాద్)**:– అధ్యక్షా, రోడ్డు ప్రమాదాలు మరియు షుగర్, బీపీల తరువాత ఎక్కువగా ఉన్న వ్యాధి ఇది. మా నిజామాబాద్ జిల్లాలో ఎక్కువగా గుట్కా, సారాలను సేవించడం వలన కూడా ఈ వ్యాధి రావడానికి ఎక్కువ అవకాశాలున్నాయి. బీడి కార్మికులకు కూడా ఈ వ్యాధి ఎక్కువగా వస్తోంది. చివరి దశకు వచ్చేవరకు ఈ వ్యాధి వచ్చినట్లుగా తెలుసుకోలేకపోతున్నారు. నేను మంత్రి గారిని కోరేదేమంటే స్క్రీనింగ్ పరీక్ష ముఖ్యమైనది కాబట్టి, బీపీ, షుగర్ పరీక్షలను ఏ విధంగానైతే చెకప్ చేస్తున్నారో దానిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షను చేర్చాలని కోరుతున్నాను. నిజామాబాద్ జిల్లాలో మెడికల్ కాలేజీ ఉంది. దానిలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కూడా ఉన్నాయి. కొన్ని శాఖలలో పీజీ సీట్లను కేటాయించడం జరిగింది. కొత్తగా ప్రారంభించ బోయే డిస్ట్రిక్ట్ క్యాన్సర్ సెంటర్స్‌లు మహబూబ్‌నగర్, సిద్ధిపేట, ఆదిలాబాద్, ఖమ్మం, కరీంనగర్‌లలో ఉన్నాయి.

**10.20 ఉ.**

మా నిజామాబాద్ జిల్లాలో క్యాన్సర్ చికిత్సా కేంద్రం లేదు. ఇంతకుముందు నేను చెప్పినటువంటి కారణాల వల్ల మా ప్రాంతంలో క్యాన్సర్ వ్యాధి చాలా ఎక్కువగా ఉంది. కాబట్టి క్యాన్సర్ కేర్ సెంటర్‌ను వెంటనే ఏర్పాటు చేసి, 104ను కూడా రాష్ట్రవ్యాప్తంగా పెడితే బాగుంటుందని నా అభిప్రాయం. దాని వలన క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి, చికిత్స చేయడం వల్ల చాలామటుకు మరణాల సంఖ్యను కూడా తగ్గించవచ్చు.

**డా. సి. లక్ష్మారెడ్డి**:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా క్యాన్సర్ వ్యాధి కొంత ఎక్కువగా ప్రబలుతున్న మాట వాస్తవం. అటువంటి క్యాన్సర్‌ని మనం ప్రాథమిక దశలోనే గుర్తించినట్లయితే పూర్తి స్థాయిలో చికిత్స అందించడానికి అవకాశముంటుంది. ఆ దిశగా ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టడం కూడా జరుగుతున్నది. గత ప్రభుత్వాలకు, ఈ ప్రభుత్వ ఆలోచనా విధానానికి తేడా చూసినట్లైతే నేటి మన గౌరవ ముఖ్యమంత్రిగారు వైద్య రంగాన్ని బలోపేతం చేసి, ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అసలు ప్రాథమిక స్థాయిలోనే జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. అందుకని పిల్లలు పుట్టినప్పుడే వారికి ఇమ్యునైజేషన్ ఇచ్చినట్లయితే వారు జబ్బుల బారిన పడకుండా, ఆరోగ్యంగా ఎదుగుతారు. ప్రివెంటివ్ మెజర్స్ కూడా తీసుకోవలసిన అవసరం ఉంది. తరువాత early detection of disease అనేది కూడా చాలా ముఖ్యమైన అంశంగా గుర్తించాలి. దాని వలన ఒక్క క్యాన్సరే కాకుండా, అనేక వ్యాధులు తగ్గించడానికి అవకాశం ఉంటుంది.

రాష్ట్రంలో కొత్తగా 40 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. వాటిని ఎందుకు ఏర్పాటు చేశామంటే ఈ మధ్య కిడ్నీ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. కిడ్నీ ఫెయిల్యూర్స్ కూడా ఎక్కువగా జరుగుతున్నాయి. అందుకని, మొదటి దశలోనే అటువంటి వ్యాధులను గుర్తించి మంచి ట్రీట్‌మెంటు అందిస్తే, కిడ్నీ ఫెయిల్యూర్స్‌ను అరికట్టడానికి అవకాశం ఉంటుంది. ఆ రకంగా క్యాన్సర్‌ను కూడా ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లయితే, పూర్తి చికిత్స అందించడానికి వీలుంటుంది. కాబట్టి ఆ దిశగా ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టడం జరుగుతున్నది. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించిన అందరికీ కంటి పరీక్షలు అనే పథకంలో భాగంగా చర్యలు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సకు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. పన్నెండు జిల్లాలలో ఇప్పటికే ఆ కేంద్రాలు నడుస్తున్నాయి. మిగతా జిల్లాలలో కూడా ఈ క్యాన్సర్ స్కానింగ్ సెంటర్స్‌ను ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. నిజామాబాద్ జిల్లాలో కూడా ఏర్పాటు చేస్తాము. క్యాన్సర్ వ్యాధి ప్రబలకుండా ప్రభుత్వం అన్ని రకాల

ప్రయత్నాలు చేస్తోందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

**లెండి ప్రాజెక్టు పనుల పూర్తి**

ప్రశ్న నెం. 2563 (15)

సర్వశ్రీ డి. రాజేశ్వర రావు మరియు సబావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.లు,:- గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గడువు దాటిన తర్వాత లెండి అంతర్ రాష్ట్ర ప్రాజెక్టు నిర్మాణ పనులను చేపడుతున్నారన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి;

ఇ) ప్రాజెక్టు, కాలువల పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**గౌరవ సాగు నీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు):-** అ) అవునండీ.

ఆ) మహారాష్ట్ర రాష్ట్రంలో ఆర్ అండ్ ఆర్, భూసేకరణలో సమస్యల కారణంగా పనులు ఆలస్యమవుతున్నాయి.

ఇ) మహారాష్ట్ర రాష్ట్రంలో ఆర్ అండ్ ఆర్, భూసేకరణ సమస్యలు పరిష్కారమైన వెంటనే పనులను పూర్తి చేయడమవుతుంది.

**శ్రీ సబావత్ రాములు నాయక్ (నామినేటెడ్):-** అధ్యక్షా, ఈ మధ్యనే ఎమ్మెల్సీలందరమూ కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుని సందర్శించడం జరిగింది. గౌరవ సభ్యులు శ్రీ రామచంద్రరావుగారు మరియు జాఫ్రీ గారు కూడా మాతో వచ్చారు. మన సాగునీటి శాఖ మంత్రి గారు అన్ని ప్రాజెక్టులకు వెంటవెంటనే అనుమతులు తీసుకువస్తున్నారు. కాని 'లెండి' ప్రాజెక్టు ఎప్పటి నుండో పెండింగ్‌లో ఉండిపోయింది. తెలుగుదేశం హయాంలో 'లెండి' ప్రాజెక్టుకి నీళ్లు వస్తాయని కలలు కన్నాము. కానీ, పోలీసు లాఠీలు వచ్చాయి. ఈ రోజు ఆ ప్రాంతంలో రైతులు లెండి ప్రాజెక్టులో నీటి కొరకు ఎదురు చూస్తున్నారు. నల్గొండ జిల్లాలో 'డిండి' ప్రాజెక్టు పూర్తయింది. అన్ని ప్రాజెక్టులకు క్లియరెన్సులు వస్తున్నాయి కాని, ఈ ప్రాజెక్టుకి ఎందుకు రావడం లేదని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఎన్ని రోజులకు వస్తుంది? నిజామాబాద్ జిల్లా రైతులు ఈ లెండి ప్రాజెక్టు కొరకు ఎంతో ఎదురుచూస్తున్నారు. కాబట్టి మహారాష్ట్రప్రభుత్వంతో మాట్లాడి, తక్షణమే క్లియరెన్సులు తీసుకురావాలని కోరుతున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ లెండి ప్రాజెక్టును వీలైనంత వేగంగా చేయాలని సంకల్పించారు. ఎందుకంటే ఈ ప్రాజెక్టు, మన తెలంగాణలోని అత్యంత వెనుకబడిన జుక్కల్ నియోజక వర్గంలో మదునూరు, బిచ్‌కుంద మండలాలలోని 22వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు అంతర్ రాష్ట్ర ప్రాజెక్టు. మన రాష్ట్రంలో ఉండి ఉంటే పనులు వేగవంతంగా పూర్తి చేసే వాళ్లం. ఇది రెండు రాష్ట్రాల మధ్య జరుగుతున్నటువంటి ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు యొక్క హెడ్ వర్క్స్ మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో ఉంటుంది. మెయిన్ ప్రాజెక్టు యొక్క బ్యారేజి నాందేడ్ జిల్లాలో మహారాష్ట్ర ప్రభుత్వం కట్టవలసి ఉంది. అయితే అక్కడ ఈ ప్రాజెక్టు క్రింద మొత్తం 9 గ్రామాలు ముంపుకి గురవుతున్నాయి. అందులో 5 గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం పూర్తి చేశారు. మరో 4 గ్రామాలకు సంబంధించిన పనులు అక్కడ పెండింగ్‌లో ఉన్నాయి.

కాబట్టి అక్కడ బ్యారేజి పనులు పూర్తి కానంత వరకు, మన రాష్ట్రంలో 22వేల ఎకరాలకు సంబంధించిన పనులు ఎంత వేగవంతంగా పూర్తి చేసినా చుక్క నీరు కూడా మనకు వచ్చేటటువంటి అవకాశం లేదు. అయినప్పటికీ మన రాష్ట్రంలో మెయిన్ కెనాల్, రైట్ బ్యాంక్‌కి సంబంధించి 25 కిలోమీటర్ల కెనాల్ పనులు మొత్తం పూర్తయినాయి. లైనింగ్ పనులు పూర్తయినాయి. స్ట్రక్చర్లు కూడా 43 వరకు నిర్మాణం చేశాము. డిస్ట్రిబ్యూటరీ పనులు కూడా 63 కిలోమీటర్లకు గాను 36 కిలోమీటర్ల వరకు ఆ పనులు పూర్తి చేశాము. అయితే మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనబడడం లేదు. మనం చాలా ప్రయత్నాలు చేశాము. తెలంగాణ ఏర్పడిన వెంటనే 23-07-2014న నేనే స్వయంగా అక్కడికి వెళ్లి అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరిపి, లెండి ప్రాజెక్టు పనులు వేగవంతం చెయ్యండి, మా రాష్ట్రవాటా తరఫున చెల్లించవలసిన డబ్బుని పూర్తి స్థాయిలో చెల్లిస్తామని చెప్పడం జరిగింది. ఈ ప్రాజెక్టుకి 38 శాతం డబ్బు తెలంగాణ ప్రభుత్వం చెల్లించాలి, మిగిలిన 62 శాతం మహారాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి. మన తరఫున వాళ్లు ఎంత డబ్బు అడిగినా ఇస్తూ వచ్చాము. వాళ్లని త్వరగా బ్యారేజి నిర్మాణం పూర్తి చేయమని అడుగుతూ వచ్చాము. నీటి లభ్యతకు ఇబ్బంది లేదు. మొత్తం 6.36 టిఎంసిల నీళ్లు ఈ ప్రాజెక్టు క్రింద ఉంది. ఇందులో 2.43 టిఎంసిలు తెలంగాణ, మిగిలిన 3.93 టిఎంసి ల నీరు మహారాష్ట్రప్రభుత్వం వాడుకుంటుంది. కానీ, ముందు బ్యారేజి నిర్మాణం పూర్తి కావాలి. అది జరగాలంటే మిగిలిన నాలుగు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ కాలనీల పనులు పూర్తి కావాలి. కాబట్టి అక్కడి ప్రభుత్వం ఆ నాలుగు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం పూర్తి చేసినట్లయితే మనం వెనువెంటనే తదుపరి చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

ఈ విషయంలో మన ముఖ్యమంత్రిగారు కూడా స్వయంగా 23.11.2015న మహారాష్ట్రకు వెళ్లి, రాజ్‌భవన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారితో చర్చలు జరిపి, లెండి ప్రాజెక్టు పనులను వేగవంతం చేయండని కోరడం జరిగింది. తదనంతరం మరో రెండు మీటింగులు జరిగాయి. 23-11-2015 మరియు 17-06-2016 తేదీల్లో నేను మహారాష్ట్ర ఇంజనీర్లతో సమావేశమయ్యాను. అటు మహారాష్ట్ర కరవు ప్రాంతమే. ఇటు తెలంగాణలో కూడా వెనుకబడిన ప్రాంతమైనటువంటి జుక్కల్ నియోజక వర్గానికి నీళ్లు రావాలి. మన శాసన సభ్యులు శ్రీ షిండేగారు మరియు శ్రీ డి. రాజేశ్వర రావుగార్లు కూడా ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని, ఆ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి నాతో పాటు మహారాష్ట్రకు వచ్చారు. మహారాష్ట్ర ప్రభుత్వం మీద మరింత ఒత్తిడి తీసుకువచ్చి, లెండి ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసే దిశగా ప్రయత్నం చేస్తాము. మనం మన రాష్ట్రం తరఫున మన కెనాల్ పనులు పూర్తి చేసుకున్నాము, మహారాష్ట్ర ప్రభుత్వానికి ఎంత డబ్బు కట్టాలో దానిని కట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇది అంతర్ రాష్ట్ర ప్రాజెక్టు కావడం వలన కొంత ఇబ్బంది కలుగుతోంది. ఇది మన ప్రాజెక్టు అయి ఉంటే, ఎప్పుడో పూర్తి చేసి, నీరు అందించే వాళ్లం. అసలు హెడ్ వర్క్స్ అక్కడ ఉన్నాయి కనుక, ఆ ప్రభుత్వం పై మరింత ఒత్తిడి తీసుకువచ్చి, చర్చలు జరిపి, వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

## అర్చకులకు వేతనాలు

ప్రశ్న నెం. 2742 (16)

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, సర్వశ్రీ పురాణం సతీష్‌కుమార్ మరియు సుంకరి రాజు, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన గృహ నిర్మాణ, దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రెగ్యులర్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అర్చకులకు ఖజానా ద్వారా జీతాలను చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఈ విషయంలో వ్యయాన్ని భరించడానికి ఏదేని అదనపు బడ్జెటు కేటాయింపు చేయడమయిందా?

**గౌరవనీయులైన గృహ నిర్మాణ, దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి):-** అ&ఆ) లేదండీ. అయితే, నిర్ధారించదగిన 646 సంస్థలలో ప్రస్తుతం పూర్తి కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న అర్హతగల అన్ని కేటగరీల అర్చకులు, ఇతర దేవాదాయ ఉద్యోగులకు 2015 పి.ఆర్.సి పే స్కేళ్లను వర్తింపు చేయడమవుతున్నది.

ఇ) అవునండీ.

**డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:-** అధ్యక్షా, ప్రభుత్వం వేతనాలు చెల్లిస్తుందని దేవాలయ సిబ్బంది ఎంతో ఆశతో ఉన్నారు. అంటే కేవలం 646 సంస్థలలో ఉన్న వారికే వేతనాలు చెల్లిస్తారా, లేక మిగతా వారికి కూడా ఇస్తారా, ఇవ్వరా? ఇవ్వాలంటే వారికి ఉండవలసిన అర్హతలు ఏమిటి అనేది తెలుపవలసిందిగా కోరుతున్నాను. రెండవ అంశం అనేక దేవాలయాలకు భూములు ఉన్నాయని చెప్పి, వాటికి మనం ధూప, దీప నైవేద్యాలకు డబ్బు ఇవ్వడం లేదు. కొత్తగా ఉద్యోగాలను కూడా కల్పించలేము. ఉన్న ఉద్యోగాలను కూడా చేయనివ్వడం లేదని అనేక మంది దేవాలయాల సిబ్బంది రిప్రజంటేషన్స్ ఇస్తున్నారు. ఉదాహరణకు ఒక దేవాలయానికి వంద ఎకరాల భూమి ఉందని రికార్డులు చూపుతాయి, కాని వాస్తవానికి ఆ భూమి మరొకరి స్వాధీనంలో ఉంటుంది. రికార్డుల్లో మాత్రం ఆ దేవాలయం వంద ఎకరాల భూమిని కలిగి ఉన్నట్లు ఉంటుంది. దాని పైన దేవాలయానికి ఆదాయం వస్తుంది కాబట్టి మనం వారికి ఏమీ ఇవ్వవలసిన అవసరం లేదని ప్రభుత్వం చెబుతున్నది. అర్చకులు గాని, భక్తులుగాని అనేది ఏమిటంటే ఈ విషయాన్ని పునఃపరిశీలించి, వాస్తవంగా దేవాలయానికి చెందిన భూమి వారి స్వాధీనంలోనే ఉందా, లేదా, ఒకవేళ లేకపోతే తిరిగి స్వాధీనం చేసుకోవడానికి అవకాశం ఉందా, లేదా, లేనట్లయితే ప్రభుత్వం తరఫునుండి ఆ దేవాలయాలకి సహాయం అందించవలసిన అవసరం ఉంటుంది.

కొన్ని దేవాలయాలకు ఆదాయం ఉంది. అటువంటి చోట్ల వాళ్లు కొంతమంది సిబ్బందిని నియమించుకోవాలనుకుంటున్నారు. అర్చకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు లేదా స్వీపర్లుగాని లేదా అటెండర్లుగాని తమ అవసరాలకు తగ్గట్లు నియమించుకోవాలనుకుంటున్నారు. ఉదాహరణకు నల్గొండ దగ్గర పానగల్లు గ్రామంలో ఎల్లమ్మ దేవాలయం ఉంది. వాళ్లు తమకు కేవలం అనుమతి ఇవ్వండని అడుగుతున్నారు. మన దేవాలయ అధికారులు మీ దగ్గర డబ్బులు ఉన్నట్లయితే మీరే రిక్రూట్ చేసుకోండని చెబుతున్నారు. అందుకు మాకు అధికారం లేదు, మాకు పర్మిషన్ కావాలని దేవాలయం తరఫున అడుగుతున్నారు. ఇందులో కొంత గందరగోళం ఉంది కాబట్టి దానిని తొలగించడానికి ఆదాయం ఉన్న దేవాలయాలను పరిశీలించి, వాటికి అవసరమైన సిబ్బందిని వారే రిక్రూట్ చేసుకోవడానికి అవసరమైన అనుమతుల్ని మనం ఇక్కడ నుండి

ఇవ్వడానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా తెలుపవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పురాణం సతీష్ కుమార్ (స్థానిక సంస్థలు - ఆదిలాబాద్):-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఎవరూ కూడా పట్టించుకోని అర్చకుల గురించి ఆలోచించి, వారి సంక్షేమం కొరకు పాటుపడుతున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మంత్రిగారి సమాధానం చాలా సంతృప్తిగా ఉన్నప్పటికీ, అర్చకులు తమకు ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రధానంగా కోరుతున్నారు. ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ, 646 సంస్థలలో మాత్రమే ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లిస్తున్నామని మరియు 2015 పిఆర్‌సిని అమలు చేస్తున్నామని చెప్పారు. కానీ, మొత్తంగా ఎంతమంది అర్హులు ఉన్నారో వారందరికి తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించినట్లయితే వారికి భద్రత ఉంటుంది. వాళ్లని మధ్యవర్తులు, దళారీలు దోచుకోకుండా ఉంటారు. పాపం వాళ్లు నిత్యం పూజలు చేసి, జీవనాన్ని సాగిస్తుంటారు. అటువంటి వారిని మధ్యవర్తులు బ్లాక్‌మెయిలింగ్ చేస్తూ, ఇబ్బందులు పెడుతుంటారు. కాబట్టి వారికి ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించినట్లయితే వారికి భద్రత ఏర్పడుతుంది. అర్హులైన అర్చకులందరికీ ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని కోరుతున్నాను.

అలాగే ఇంతకుముందు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు చెప్పినట్లు ఆదాయం కలిగి ఉన్న దేవాలయాలలో వారి అవసరాన్ని బట్టి డేటా ఎంట్రీ ఆపరేటర్లుగాని, సూపర్‌వైజర్లు, లేదా స్వీపర్లు గాని తదితర సిబ్బందిని నియమించుకునేందుకు ఆ దేవాలయ ఈ.ఓ. లేదా ఛైర్మన్‌కు లేదా ఆ జిల్లాలో ఉండే అసిస్టెంట్ కమీషనర్‌కు పర్మిషన్ ఇచ్చినట్లయితే వారికి సులువుగా ఉంటుందని భావిస్తున్నాను. అలాగే ఈ అర్చకులు ఏ గ్రామాలలో వారు అర్చకులుగా పని చేస్తున్నారో అక్కడ వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయిస్తే వాళ్లు ఆ గ్రామంలోనే ఉండి, దేవాలయాన్ని చూసుకుంటూ, ఆ ఊరి పౌరోహిత్యాన్ని కూడా సక్రమంగా నిర్వహించుకునే వెసులుబాటు ఉంటుందని తెలియజేసుకుంటున్నాను. ఈ సమస్యలన్నిటికి మంత్రిగారు పరిష్కారం చెబుతారని ఆశిస్తూ, సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

**శ్రీ సబావత్ రాములు నాయక్ (నామినేటెడ్):-** అధ్యక్షా, మా గిరిజనులలో కూడా అర్చకులు ఉంటారు. మాకు ప్రత్యేక దేవాలయాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు తిరుపతిలో హాతీరాం బాబా దేవాలయం ఉంది. మొదటి నైవేద్యం హాతీరాం బాబా మఠ్‌కు వెళుతుంది. అలాగే తెలంగాణలో కూడా చాలా గిరిజన దేవాలయాలు ఉన్నాయి. కాని మేము దేవాదాయ శాఖ నుండి ఒక్క రూపాయి కూడా తీసుకోము. ఆ తాండా నాయక్ కారోబారి ఎవరైతే ఉంటారో వాళ్లు దేవాలయాన్ని కట్టాలని నిర్ణయం తీసుకుంటే, దాని ప్రకారం టెంపుల్ నిర్మాణం జరుగుతుంది. ఒక్కొక్క టెంపుల్ బ్రహ్మాండంగా కోటి రూపాయలు, యాభై లక్షల రూపాయల విలువ కలిగి ఉంటుంది. కాని అక్కడ అర్చకులు టెంకాయ కొట్టడానికి, ధూప, దీప, నైవేద్యాలకు చాలా ఇబ్బందిగా ఉంటోంది. మిగిలిన దేవాలయాల్లో అర్చకులకు ఏ విధంగానైతే జీతాలు చెల్లిస్తున్నారో ఆ విధంగానే గిరిజన అర్చకులకు కూడా కనీసంగా ధూప, దీప, నైవేద్య పథకాన్ని వర్తింపజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు:-** అధ్యక్షా, అర్చకులకు ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. గతంలో దీనిపైన అర్చకులు ఆందోళన చేయడం జరిగింది. దీనితోపాటు ప్రభుత్వం వంద కోట్ల రూపాయల బడ్జెట్‌తో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. దాని ద్వారా నాన్-ఎండోమెంట్ అర్చకులకు సహాయం చేసే అవకాశాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే వాళ్లు చాలా దీన స్థితిలో ఉన్నారు. స్వంత ఇళ్లు కూడా లేవు. పిల్లలకు సరైన చదువులు చెప్పించే స్థితిలో కూడా లేరు. అందుకని బ్రాహ్మణ్ కార్పొరేషన్ ద్వారా వారికి సహాయం అందజేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఏమైనా ఉందా తెలుపవలసిందిగా కోరుతున్నాను.

10.40 ఉ.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు, పురాణం సతీష్ కుమార్ గారు, రాములు నాయక్ గారు, అదే విధంగా రామచంద్రరావు గారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతున్నాను. సమైఖ్య రాష్ట్రంలో తెలంగాణ దేవాలయాలు చాలా వెనకబడిన పరిస్థితి ఉండేది. మన గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చిన తర్వాత దేవాలయాలకు ఎంతో ప్రాముఖ్యతను ఇవ్వడం జరుగుతోంది. దీంట్లో భాగంగా యాదాద్రి, వేములవాడ, కాళేశ్వరం, భద్రాచలం, బాసర తదితర చాలా దేవాలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తున్నారు. దేవాలయాలలో పని చేస్తున్న అర్చకులు, ఇతర ఉద్యోగులకు ప్రభుత్వోద్యోగులతో సమానంగా 2015 పిఆర్‌సి వర్తింపజేయడానికి కేబినెట్ సబ్‌కమిటీ నివేదికను ఆమోదించి

జీ.ఓ.ఆర్‌టి నెం. 577, తేదీః 15.9.17 ను జారీ చేయడం జరిగింది. ఈ సిబ్బందికి వేతనాలు చెల్లించే పద్దు క్రింద రూ.50కోట్లు రాష్ట్ర ఖజానా నుంచి 2017-18 ఆర్థిక సంవత్సరంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ కేటాయించడం జరిగింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో కూడా తగు మొత్తం ప్రతిపాదించబడుతోంది.

మొత్తం 4470 రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులు 646 అసెస్‌మెంటు జరిగిన దేవాలయాలలో పని చేయుచున్నారు. వారిలో 1897 మంది అర్చకులు, 2571 ఇతర ఉద్యోగులున్నారు. 1121 మంది సిబ్బంది పెద్ద దేవాలయాలలో పని చేస్తుండడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు సదరు దేవాలయాల పద్దు కిందే చెల్లించబడుతున్నాయి. 787 మంది రెగ్యులర్ ఉద్యోగులు దేవాలయాల ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడం వల్ల, అతి తక్కువ వేతనాలతో అనగా 1993, 1999, 2005, 2010 పిఆర్‌సి సిఫారుసుల మేరకు తీసుకుంటున్న వారికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధుల నుంచి ప్రభుత్వోద్యోగులతో సమానంగా 2015 పిఆర్‌సి వేతనాలు 1.11.2017 నేరుగా సదరు ఉద్యోగుల ఖాతాలకు జమ చేయడం జరుగుతోంది. 400 మంది ఉద్యోగులు వివిధ దేవాలయాలలో బ్యాన్ పీరియడ్ అనగా 18.10.2005 తర్వాత నియమించబడి రెగ్యులర్ వేతనాలు పొందుతున్నారు. 796 మంది బ్యాన్ పీరియడ్ తర్వాత కాంట్రాక్ట్ బేసిస్ మీద నియమించబడి అలాగే కొనసాగుతున్నారు. మరియు 1330 మంది బ్యాన్ పీరియడ్‌లో కాంట్రాక్ట్ బేసిస్‌లో నియమించబడి ఉన్నారు. కావున కమిషనర్ పై ఉద్యోగుల విషయంలో 02.06.2014 కంటె ముందు నియమించబడిన వారికి పే స్కేల్స్ అమలు చేయడానికి ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. అట్టి ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించి జీ.ఓ.ఆర్‌టి.నెం.212 తేదీః 09.03.2018 ద్వారా ఆమోదించి ఉన్నారు. కావున 2.6.14 కి పూర్వం నియమించబడిన ఉద్యోగులందరికీ పిఆర్‌సి-2015 తో కూడిన సమాన వేతనాలు చెల్లించుటకు చర్యలు తీసుకోబడుతున్నాయి. మిగతా వారికి ఈ మార్చి-ఏప్రిల్ నెలల్లో ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ అర్చకుల విషయంలో ఎండోమెంటు ఇ.ఓ.లు గానీ, ఛైర్మన్లు గానీ వాళ్ల ఇష్టానుసారం అపాయింట్‌మెంట్ చేయడం వల్ల, రోస్టర్ పాటించకుండా, రిజర్వేషన్ అమలు చేయకపోవడం వల్ల వాళ్లకి ట్రెజరీ నుంచి 010-హెడ్ ఆఫ్ అకౌంటు క్రింద జీతాలు ఇవ్వలేకపోతున్నాం. ఒకవేళ ఆవిధంగా ఇస్తే, ఎవరైనా కోర్టుకు పోతే దాన్ని కోర్టు కూడా కొట్టేసే అవకాశం ఉంది కాబట్టి దీన్ని ఆలోచించి, ఆ అర్చకులకు న్యాయం జరిగేలా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి వాళ్లందరికీ కూడా ప్రభుత్వోద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడంతో ఆవిధంగా ఇవ్వడం జరుగుతోంది. ఎవ్వరికీ తక్కువ లేకుండా, ఏ స్కేల్‌లో ఉంటే ఆ స్కేల్‌తో ప్రభుత్వోద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వడం జరుగుతోంది. గతంలో చాలా ఇల్లీగల్‌గా అర్చకుల నియామకం జరిగింది. దాని వల్ల ఇబ్బంది కలుగుతోందని ప్రభుత్వం బ్యాన్ పెట్టింది. ఏదైనా అవసరం ఉన్నట్లయితే, ప్రతిపాదనలు కమిషనర్‌కి పంపితే, వారు పరిశీలించి పర్మిషన్ ఇచ్చే విధంగా ప్రయత్నం జరుగుతోంది. జూన్, 2014 లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు దేవాలయాలలో కొత్తగా ఉద్యోగులు నియమించబడలేదు.

గౌరవ సభ్యులు ధూప, దీప, నైవేద్యం గురించి మాట్లాడారు. గతంలో 1805 దేవాలయాలలో అర్చకులకు ధూప, దీప, నైవేద్యం క్రింద రూ.2500 లు ఇవ్వడం జరిగేది. అది సరిపోదని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకొని, దాన్ని రూ.6 వేలకు పెంచడం వల్ల, రూ.4 వేలు వాళ్ల భృతికి పోగా, రూ.2 వేలు ధూప, దీప, నైవేద్యానికి ఖర్చు చేయాలనే నిబంధనతో ఇవ్వడం వల్ల వాళ్లు సంతోషంగా ఉన్నారు. ఐదుగురు మంత్రులతో కూడిన సబ్ కమిటీ మరో మూడు వేల దేవాలయాల అర్చకులకు ధూప, దీప, నైవేద్య పథకాన్ని వర్తింపజేయాలని దరఖాస్తులను స్వీకరిస్తే, ఆరు వేల మంది తమకు ఆ స్కీము వర్తింపజేయాలని కోరారు. ఆ దేవాలయాలు వయబులా కాదా అనే విషయాన్ని సంబంధిత అసిస్టెంట్ కమిషనర్స్, జాయింట్ కమిషనర్స్ ఎంక్వైరీ చేసి ఫైనలైజ్ చేయవలసి ఉంది. రానున్న మూడు, నాలుగు నెలల్లో ధూప, దీప, నైవేద్య పథకాన్ని ఇప్పుడున్న మూడు వేల మందికి అదనంగా మరో 1800 మందికి, అంటే దాదాపు ఐదు వేల మంది అర్చకులకు ఈ స్కీమును వర్తింపజేసే అవకాశం ఉంది. దాదాపుగా 4770 మంది అర్చకులకు రెగ్యులర్ స్కేల్ ఇస్తున్నాం. ఇప్పుడు వాళ్లకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంది.

గౌరవ సభ్యులు రాములు నాయక్‌గారు చెప్పినట్లు జగదాంబ మాత, సేవాలాల్ దేవాలయాలను గిరిజనులే నిర్వహించుకుంటున్నారు. వాళ్లు ఎప్పటి నుంచో అడుగుతున్నారు, మా దేవాలయాల అర్చకులకు కూడా ఈ ధూప, దీప, నైవేద్య పథకాన్ని వర్తింపజేయమని కోరుతున్నారు. ఎండోమెంటు నిధులు ఏమీ ఉండవు. ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద

మీరు ప్రొవిజను పెట్టుకొని, ప్రతి సంవత్సరం 500 మందికి ఇస్తారా, 1000 మందికి ఇస్తారా ఇవ్వండి, ఆవిధంగా చేస్తే బాగుంటుంది. ట్రైబల్ సబ్ ప్లాన్ ద్వారా కేవలం డెవలప్‌మెంటు కార్యక్రమాలు చేస్తున్నారు కాబట్టి వెల్ఫేర్ యాక్టివిటీ క్రింద సహాయం చేయడానికి అవకాశం ఉంది. అయినా మేము కూడా ప్రయత్నం చేస్తాం. విశ్వకర్మలు కూడా తమకు పథకాన్ని వర్తింపజేయమని కోరుతున్నారు. వాళ్ల నుంచి కూడా ప్రతిపాదనలు తీసుకున్నాం, వాళ్లలో కొంత మందికి ఇవ్వడానికి మేము తప్పకుండా ప్రయత్నం చేస్తాం.

**శ్రీ పురాణం సతీష్ కుమార్:-** అధ్యక్షా, ఆదాయం ఉన్న దేవాలయాలలో అవసరాన్ని బట్టి అటెండర్స్, స్వీపర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్‌ను ఆ దేవాలయ కమిటీ వాళ్లే అపాయింట్‌మెంటు చేసుకొని, వాళ్లే జీతాలు చెల్లిస్తారు. అయితే దానికి గవర్నమెంటు నుంచి పర్మిషన్ రావాలి. దీన్ని మంత్రి గారు క్లారిఫై చేయాలి.

రెండు – తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత చరిత్రలో మొట్ట మొదటిసారిగా రూ.50 కోట్లు కేటాయించడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ గవర్నమెంటు కూడా బడ్జెటులో ఈవిధంగా కేటాయింపులు చేయలేదు. మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం కేటాయింపులు చేసింది, చాలా సంతోషం. అయితే ఈ రూ.50 కోట్లు సిజిఎఫ్ కంట్రిబ్యూషన్‌కే సరిపోవడం లేదు. ఇతరత్రా సంక్షేమ కార్యక్రమాలు చేయాలంటే 2018-19 బడ్జెటులో దాన్ని రూ.100 కోట్లకు పెంచినట్లయితే సఫీషియంట్‌గా ఉంటుందని మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

**శ్రీ సబావత్ రాములు నాయక్:-** సార్, మంత్రిగారు మాట్లాడుతూ, ఎస్టీ సబ్‌ప్లాన్ నుంచి కొన్ని నిధులు కేటాయించి, 500 మందికి లేదా వెయ్యి మందికి ఇస్తే బాగుంటుందని అన్నారు. మీరు ముందు ఎండోమెంటు నుంచి ఇవ్వండి. తర్వాత ఎస్టీ సబ్‌ప్లాన్ నుంచి ఇవ్వడానికి మీరు, ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్, ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్, ఎండోమెంటు కమిషనర్ కూర్చొని మాట్లాడితే సరిపోతుంది. ఫస్ట్ టైము ఎస్టీ సబ్ ప్లాన్ నుంచి ఇవ్వమంటే వాళ్లకి కూడా ఇబ్బంది అవుతుంది. ట్రైబల్స్ అన్ని టెంపుల్స్‌కి వెళ్లి మొక్కుతారు, దేవాలయాల ఆదాయంలో గిరిజనుల కంట్రిబ్యూషన్ కూడా ఉంటుంది. మీరు ముందు ఎండోమెంటు నుంచి ఆరు వందలు లేదా ఎనిమిది వందల మందికి ఇవ్వండి. మీరిచ్చే దాంట్లో 12 శాతం రిజర్వేషన్ పాటించినా ఒక రెండు, మూడు వందల టెంపుల్స్ కవర్ అవుతాయి. అప్పుడు ఒక తోవ ఏర్పడుతుంది. తర్వాత మేము తప్పకుండా కొట్లాడి ఎస్టీ సబ్‌ప్లాన్ నుంచి తీసుకొస్తాం, ఎందుకంటే సబ్ ప్లాన్ క్రింద బ్రిడ్జీల నిర్మాణం అవీ ఇవీ తీసుకుంటున్నారు. దయచేసి మంత్రివర్యులు ఎండోమెంటు నుంచి ఇస్తే నేరుగా గిరిజన పూజారులకు అందే అవకాశం ఉంటుంది. ప్రతిసారీ మేము ఈ గిరిజన టెంపుల్స్‌కి ధూప, దీప, నైవేద్యం పథకాన్ని వర్తింపజేయమని అడుగుతున్నాం. టెంపుల్స్ కట్టిన తర్వాత వాటిల్లో ధూప, దీప, నైవేద్యం నిత్యం జరుగుతుండాలి. టెంపుల్స్ చాలా ఇంపార్టెంట్ సార్. ఎండోమెంట్ మినిస్టర్ గారికి కొత్తేమీ కాదు, వారు ట్రైబల్ ఏరియాస్‌లో బాగా తిరుగుతారు, వారికి ట్రైబల్స్‌తో బాగా సంబంధాలున్నాయి. వారి నియోజకవర్గం ఆదిలాబాద్‌కు దగ్గరగా ఉంటుంది. ఏవిధంగానైతే భగవంతుడు ఆశీర్వదిస్తాడో అదే విధంగా మంత్రివర్యులు కూడా ఆశీర్వదిస్తే, ట్రైబల్ పూజారులకు మేలు జరుగుతుందని మనవి చేస్తున్నాను.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:-** అధ్యక్షా, సభ్యులు పురాణం సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ, ఆదాయం ఉన్న దేవాలయాలలో ఉద్యోగులను నియమించుకోవడానికి పర్మిషన్ ఇవ్వాలని కోరారు. అటువంటి ప్రతిపాదన ఏదైనా ఉంటే, దాన్ని కమిషనర్‌కి పంపిస్తే వారు దాన్ని పరిశీలించి పర్మిషన్ ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పటి వరకైతే అటువంటి పర్మిషన్ ఇవ్వలేదు. భవిష్యత్తులో ఏమైనా అవకాశం ఉంటే ప్రయత్నం చేస్తాం.

దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, భూములున్నా ఆదాయం ఉండడం లేదని సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు చెప్పారు. భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో దేవాలయ భూములను గుర్తించి, దేవాలయాల పేరు మీదే పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. రెవెన్యూ డిపార్టుమెంటు ఆ దిశలో ప్రయత్నం చేస్తోంది. దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా మేము కూడా ఎప్పటికప్పుడు వాటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నాం.

దేవాలయాల అర్చకులు/పూజారులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కేటాయించాలని సభ్యులు కోరారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారందరికీ వీటిని ఇవ్వడం జరుగుతుంది. గ్రామంలో గ్రామ సభ జరిగినపుడు వాళ్లు నమోదు చేసుకుంటే వాళ్లకు కూడా ఇచ్చే అవకాశం ఉంటుంది. ఇందులో వారిని పట్టించుకోకపోవడం ఉండదు. స్థానికంగా ఉండే టెంపుల్‌ని బట్టి, వాళ్లు అప్లికేషన్ పెడితే ఇచ్చే అవకాశం ఉంటుంది. గిరిజన పూజారులకు ధూప, దీప, నైవేద్యం పథకాన్ని వర్తింపజేయడానికి

మేము, ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ గారు సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. మేము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. వారేమీ ప్రతిపాదనలు ఇవ్వలేదు. ఈసారి కొంత మందికైనా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఎండోమెంట్స్‌లో రిజిస్ట్రేషన్ అయిన వాటికే మేము ఇవ్వాలి. అలా రిజిస్ట్రేషన్ కాకుండా ప్రత్యేకంగా అడిగితే మాకు కూడా ఇబ్బందిగా ఉంటుంది. దానికి సంబంధించి కొంత వెసులుబాటు చేసుకొని ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాం. విశ్వకర్మలకు కూడా ఆవిధంగా ఇవ్వడానికి అవకాశం ఉంటుంది.

రామచంద్రరావు గారు కొన్ని విషయాలు అడిగారు. బ్రాహ్మణ కార్పోరేషన్ సెపరేటుగా ఉంది. ఎండోమెంటులో మాత్రం ఉద్యోగులకు ఆర్థిక సహాయం చేయడానికి రూ.50 లక్షల లిమిట్‌తో, ఆదాయం తక్కువ ఉన్న వారికి ఉపనయనం గ్రాంటు కానీ, విద్యా సదుపాయాలు, వివాహ ఋణం, గృహ నిర్మాణ ఋణం, వైద్య ఖర్చులు, మరణానంతర గ్రాట్యుటీ, ఉద్యోగ సమయంలో పూర్తి అంగవైకల్యం ఏర్పడితే రూ.2 లక్షలు ఇవ్వడం వంటి అర్చక వెల్ఫేర్ కార్యక్రమం ఉంది. బ్రాహ్మణ కార్పోరేషన్ సెపరేటుగా ఉంది, సెపరేటుగా అప్లికేషన్ పెట్టుకుంటే దాని ద్వారా ప్రత్యేకంగా ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

### ప్రభుత్వ ఆసుపత్రులలో పడకల సామర్థ్యం

ప్రశ్న నెం.2737(17)

సర్వశ్రీ పూల రవీందర్ మరియు కాటేపల్లి జనార్థన్ రెడ్డి, ఎమ్మెల్సీలు:- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో అనేక ప్రభుత్వ ఆసుపత్రులలో సరిపడినన్ని పడకలు లేని విషయం వాస్తవమేనా;

ఆ) దాని వల్ల రోగులను ఆసుపత్రులలోని నేల పైన ఉంచి చికిత్స చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, దానికి గల కారణాలేమిటి;

ఈ) ప్రభుత్వ ఆసుపత్రులలో పరిస్థితులను మెరుగుపరచి, కనీస మౌలిక సదుపాయాలను కల్పించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):-** అ, ఆ మరియు ఇ) ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న పడకల మొత్తం సంఖ్య 25,251.

ప్రభుత్వాసుపత్రులలో ఉన్న పడకల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| టివివిపి | ... 7850 |
| డిపిహెచ్ & ఎఫ్‌డబ్ల్యు | ... 5648 |
| డిఎంఇ | ... 9089 |
| ఆయుష్ | ... 754 |
| నిమ్స్ | ... 1460 |
| ఎంఎస్‌జె | ... 450 |
| మొత్తం: | 25251 |

4263 అదనపు పడకలను ప్రతిపాదించడమయింది.

ఈ) సేవలను అందించడాన్ని మెరుగుపర్చినందున అనేక మంది రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స చేయడమవుతున్నది. అంతేగాక ఈ క్రింది సౌకర్యాలను ప్రారంభించడమయింది.

| | |
|---|---|
| ఎంసిహెచ్ సెంటర్లు | ... 39 |
| డయాలిసిస్ సెంటర్లు | ... 44 |
| వెల్‌నెస్ సెంటర్లు | ... 4 |
| కొనసాగుతున్న భవన పనులు (కొత్తవి, స్థాయిని పెంచినవి) | ... రూ.932 కోట్ల విలువ గల 178 పనులు |

**శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయుల నియోజక వర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ):-** అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ వైద్యశాఖ మంత్రివర్యులు ఒక మంచి నిర్ణయం తీసుకున్నందుకు వారిని అభినందిస్తున్నాం. గతంలో ప్రైవేటు హాస్పిటల్స్‌లో అవసరమున్నా లేకున్నా సిజేరియన్ ఆపరేషన్స్ చేయడం మూలంగా అటు ఆరోగ్యం, ఇటు డబ్బులు రెండు విధాలుగా నష్టం జరిగేది. అయితే, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం జరిగి ఆడపిల్ల పుడితే రూ.13వేలు, మగ పిల్లవాడు పుడితే రూ.12వేల చొప్పున ఇవ్వడం, ధనవంతుల్లో పుట్టిన పిల్లలకు ఏ రకమైన సబ్బులు, పౌడర్లు మొదలైనవి ఉంటాయో అదే మాదిరిగా పేద వారి పిల్లలకు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకొని కెసిఆర్ కిట్లను ఇవ్వడంతో గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీస్ 40శాతం ఉంటే, అవి 52 శాతానికి పెరిగాయి. అయితే, అదే రేషియోలో మనం పడకలు పెంచుకోలేక పోయాము. ఇంత మంచి నిర్ణయం తీసుకొని, ప్రజల ఆరోగ్యం విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ మంత్రివర్యులు చిత్తశుద్ధితో పని చేస్తున్నందుకు అభినందనలు

తెలియజేస్తున్నాం. ఆసుపత్రుల్లో డెలివరీ అయిన మహిళలు క్రింద పడుకునే పరిస్థితి లేకుండా పడకలను పెంచవలసిన అవసరం ఉంది. ఒకేసారి ఉన్న ఫళంగా అన్నీ చేయలేం కానీ టైము తీసుకొని సౌకర్యాలను మెరుగుపరచాలి.

ఇప్పటి వరకు నాలుగు వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేశారు. పాత జిల్లా కేంద్రాలలో మరొక ఆరు సెంటర్లను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అన్ని జిల్లా కేంద్రాలలో వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తే అక్కడ ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు మంచి సౌకర్యవంతంగా ఉంటుంది.

డయాలిసిస్ సెంటర్లు 44 ఏర్పాటు చేశారు, వాటిల్లో సౌకర్యాలు మెరుగుపరచాలి. ఈ సెంటర్ల సంఖ్యను పెంచితే బాగుంటుంది. ఈరోజు మన రాష్ట్రంలో కేన్సర్ పేషంట్లలా కిడ్నీ పేషంట్లు అధికంగా ఉన్నారు. ఎంసిహెచ్ సెంటర్లు 39 ఏర్పాటు చేశారు. మన డిపార్టుమెంటు బాగానే పని చేస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకల సంఖ్యను పెంచుకోవాలి, అదే విధంగా సౌకర్యాలను మెరుగుపరచాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాను, బాగా స్పందించారు. చలి కాలంలో బెడ్‌షీట్స్, రగ్గులు సప్లై చేయాలని ప్రభుత్వం, మంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. అయితే, కారణాలేమిటో తెలియదు కానీ చలి కాలం పోయేంత వరకు అధికారులు ఆ రగ్గులు సప్లై చేయలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ మంత్రిగారికి సంబంధిత అధికారులు సహకరిస్తే ప్రభుత్వానికి ఇంకా మంచి పేరు వస్తుంది, ప్రజలకు మంచి సౌకర్యాలు అందుతాయని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు - హైదరాబాద్):-** సార్, నగరంలో ఉన్న ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వంద సంవత్సరాల క్రితం జి+2 ప్రొవిజనుతో కట్టిన హాస్పిటల్. మొన్న ఇంజినీర్స్ హాస్పిటల్‌ను సందర్శించి, సెకండ్ ఫ్లోర్ చాలా వీక్‌గా వుంది, దాన్ని ఉపయోగించవద్దని ఆదేశించారు. 1138 పడకల హాస్పిటల్ అది. 300 బెడ్స్ మనం ఆల్‌రెడీ కోల్పోయాం. పాత బిల్డింగును రెనోవేట్ చేస్తారా? లేక కొత్త బిల్డింగును కట్టడానికి ప్రయత్నం చేస్తారా? కొత్త బిల్డింగు కావాలని అక్కడ రెండు నెలల నుంచి డాక్టర్స్ నుంచి వార్డ్‌బాయ్స్ వరకు నిరసనలు, ధర్నాలు చేస్తున్నారు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త బిల్డింగు నిర్మిస్తేనే వైద్యం చేయడానికి వీలవుతుందని అంటున్నారు. అక్కడ 15 ఫ్లోర్ల బిల్డింగు వస్తుందని గతంలో చెప్పారు. దానికి సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు కాబట్టి, మంత్రిగారిని అడుగుతున్నాను. అక్కడ కొత్త బిల్డింగును నిర్మించే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉందా? లేకపోతే కనీసం ప్రస్తుతం ఉన్న పాత భవనానికి రిపేర్లు చేసే అవకాశాలేమైనా ఉన్నాయా? దయచేసి చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి (ఉపాధ్యాయుల నియోజకవర్గం - మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్):-** అధ్యక్షా, ఈరోజు కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో ఒక నమ్మకం కలిగే విధంగా చర్యలు చేపట్టినందుకు ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని, అదే విధంగా ఆరోగ్యశాఖా మంత్రివర్యులను అభినందిస్తున్నాను. కెసిఆర్ కిట్ లాంచింగ్ కార్యక్రమంలో నేను కూడా పాల్గొనడం జరిగింది. నిజానికి కార్పోరేటు హాస్పిటల్స్‌ని తలపించే విధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని హంగులు కల్పించడం జరిగింది. ఈ మధ్యన మన గౌరవ గవర్నర్ గారు గాంధీ హాస్పిటల్‌కి వెళ్లి ట్రీట్‌మెంటు తీసుకున్నారు. ఉస్మానియా ఆసుపత్రిలో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు నిర్వహించి ప్రజల ఆదరాభిమానాలను చూరగొనడం జరిగింది. దీని వల్ల రోగుల సంఖ్య ప్రభుత్వ ఆసుపత్రుల్లో గణనీయంగా పెరిగింది. ఒక రోజు నేను నిమ్స్‌కు వెళ్లినపుడు చాలా మంది రోగులు ఎమర్జన్సీ వార్డులో బెడ్స్ లేకపోవడం వలన స్ట్రెచర్స్ మీదే పడుకోవడం చూశాను. ప్రభుత్వ ఆసుపత్రుల మీద ఏదైతే నమ్మకం పెరిగిందో ఆ నమ్మకానికి అనుగుణంగా మనం వాటి స్థాయి పెంచేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

**11.00 ఉ.**

ఈ.హెచ్.ఎస్. స్కీమ్‌ను ప్రవేశపెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఆరోగ్య శాఖామంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అందులో భాగంగా హైదరాబాద్‌లో 6 వెల్‌నెస్ సెంటర్లను, ప్రతి పాత జిల్లా హెడ్‌క్వార్టర్లలో ఒక్కో వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించాలని కోరుతున్నాను. హైదరాబాద్‌లో రెండు వెల్‌నెస్ సెంటర్లు మాత్రమే ఉన్నాయి. ఉద్యోగులు అత్యధికంగా ఉండేది హైదరాబాద్ నగరంలోనే కాబట్టి, ఎక్కడైనా ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్నట్లయితే, వాటిలో మరో 4 వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కుషాయిగూడ ప్రాంతంలో ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన పెద్ద భవనం ఉంది. ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి ఆ భవనంలో వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయగలిగితే, ఉద్యోగులకు అనుకూలంగా ఉంటుందని తెలియజేస్తూ, తగు విధమైన చర్యలు చేపట్టాలని గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయుల నియోజకవర్గం - మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్**

**మరియు కరీంనగర్)**:- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు సరైన సదుపాయాలను కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 4 వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేశారు. సిఈఓ చేస్తున్నటువంటి సేవలకు ఉద్యోగస్తులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు వారిని ప్రశంసిస్తున్నారు. వెల్‌నెస్ సెంటర్ల సేవలు బాగున్నప్పటికీ, మందులు ఇచ్చే విషయంలో కొంత ఇబ్బంది కలుగుతోంది. కొన్ని దీర్ఘకాల వ్యాధులకు మందులు దొరకడం లేదు. కాబట్టి, మందుల సరఫరా మెరుగుపరచాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

నేషనల్ అవార్డు గ్రహీత అయిన మా రిటైర్డ్ హెడ్‌మాస్టర్ శ్రీ లక్ష్మయ్య గారు ఖైరతాబాద్ వెల్‌నెస్ సెంటరుకు నిన్న వెళ్ళి, మందులు కావాలని అడిగితే, ఆ మందులు మా దగ్గర లేవని వెల్‌నెస్ సెంటర్ వాళ్ళు చెప్పారు. ఆయనకు ప్రతి నెల సుమారు రూ.5000/-ల విలువ గల మందులు వాడవలసిన అవసరముంది. ఆయన పార్కిన్‌సన్స్ అనేటువంటి దీర్ఘకాలిక వ్యాధితో బాధ పడుతున్నారు. వారి వయస్సు సుమారు 80 సంవత్సరాలు. మందుల కోసం ఆయన జమ్మికుంట నుండి హైదరాబాదుకి వచ్చారు. ఆ వ్యాధికి సంబంధించిన మందులు ఆయనకు దొరకలేదు.

మేము మా ప్రభుత్వం గురించి గొప్పగా చెప్పుకుంటున్నాం. అటువంటి పరిస్థితుల్లో మందుల కోసం హైదరాబాద్‌కు వచ్చిన వారికి కూడా వెల్‌నెస్ సెంటర్లలో మందులు దొరకకపోతే వారు ఎంతో బాధ పడతారు. కాబట్టి, మందుల లభ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా నేను తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పురాణం సతీష్ కుమార్**:- అధ్యక్షా, ధన్యవాదాలు. ఆసిఫాబాద్ ఇవాళ ఒక జిల్లా కేంద్రం. గతంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రధాన కేంద్రంగా ఉన్నప్పుడు అక్కడ 50 పడకల ఆసుపత్రి ఉంది. అక్కడ ప్రైవేటైజేషన్ కూడా పెద్దగా జరగలేదు. డబ్బులు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకోవాలనుకున్నా, అక్కడ ప్రైవేటు హాస్పిటల్స్ కూడా లేవు. ఇప్పుడు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంగా మారినందున, అక్కడున్న 50 పడకల ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఆసిఫాబాద్‌లోని హాస్పిటల్ ప్రస్తుతం బ్రహ్మాండమైన భవనంలో ఉన్నది. మొన్ననే గౌరవ మంత్రిగారు వచ్చి ఆ భవనాన్ని ప్రారంభించారు. కాబట్టి, అక్కడ కొత్తగా భవనాన్ని నిర్మించవలసిన అవసరం లేదు. ప్రస్తుతం చాలా మేరకు ఆ బిల్డింగ్ ఖాళీగా ఉంది. కాబట్టి, అక్కడున్న 50 పడకల ఆసుపత్రిని, 300 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మరొక్క విషయం. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో లొద్దిగూడ గ్రామంలోని ప్రజలలో ఎక్కువగా కిడ్నీ పేషెంట్లు ఉన్నారు. లొద్దిగూడ గ్రామానికి ఒక టీముని పంపించిన గౌరవ మంత్రివర్యులు అక్కడి ప్రజలకు వైద్య పరీక్షలు చేయించడం జరిగింది. వారందరినీ వేరొక చోటకు షిఫ్ట్ కూడా చేయడం జరిగింది. కొమురం భీమ్ జిల్లాలో కిడ్నీ పేషెంట్లు ఎక్కువగా ఉన్నారు కాబట్టి, అక్కడ ఒక డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

గౌరవ ఆరోగ్యశాఖ మంత్రి గారి నిరంతర పర్యవేక్షణ వల్ల ఏజెన్సీ ప్రాంతాలలో మరణాలు పూర్తిగా తగ్గాయి. జయనూర్ పి.హెచ్.సి.ని, సి.హెచ్.సి.గా చేసేందుకు గౌరవ మంత్రిగారు ఒప్పుకున్నారు కాబట్టి, భవిష్యత్తులో కూడా మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించుకునేందుకు వెసులుబాటు కలిగించేందుకు జయనూర్ పి.హెచ్.సి.ని, సి.హెచ్.సి.గా చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజక వర్గం)**:- అధ్యక్షా, జనగామ నియోజకవర్గంలో, జనగామ మండలంలో ఓబ్లాకేశవ్‌పూర్ గ్రామంలో 12 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయింది. గడచిన 6 మాసాలుగా అది ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు. కాబట్టి, గౌరవ మంత్రివర్యులు స్వయంగా వచ్చి త్వరగా ప్రారంభించ వలసిందిగా వారిని కోరుకుంటున్నాను.

**శ్రీ వి. భూపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు - మెదక్)**:- అధ్యక్షా, మా నియోజకవర్గంలో తెల్లాపూర్ అనే గ్రామముంది. ఇప్పుడే 12,000 జనాభా అక్కడ నివాసముంటున్నారు. క్రొత్త ఇండ్ల నిర్మాణాలు జరుగుతుండడంతో క్రొత్తగా అక్కడికి వచ్చి నివాసం ఉంటున్నారు. అక్కడ 12,000 రెండు పడక ఇళ్లను కూడా నిర్మించడం జరిగింది. అక్కడ ఒక పి.హెచ్.సి. మంజూరు చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాము. కేవలం పి.హెచ్.సి.ని మంజూరు చేయగలిగితే, అక్కడున్న బిల్డర్స్ మరియు ఇండస్ట్రియలిస్ట్స్ సహకారంతో ఒక మంచి ఆసుపత్రి భవనాన్ని కట్టించే ప్రయత్నం చేస్తాం. తద్వారా అక్కడ నివసించే ప్రజలకు మేలు జరుగుతుందని తెలియజేస్తున్నాను.

**శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్)**:- అధ్యక్షా, గత రెండు, మూడు సమావేశాలలో నేనొక ప్రశ్న అడిగాను. భువనగిరి నియోజకవర్గంలోని భువనగిరి మండలంలోని కూనూరు గ్రామం దగ్గర ఆ చుట్టు ప్రక్కల గల 15, 20 గ్రామాలకు ఉపయోగపడే

విధంగా ఒక పి.హెచ్.సి.ని ఏర్పాటు చేయవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేశాం. పేదవాళ్ళ కొరకు ఏర్పాటు చేసే పి.హెచ్.సి.ని భువనగిరి మండలంలోని కూనూరు దగ్గర ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రి గారికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము.

**శ్రీ సబావత్ రాములు నాయక్:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం గడచిన మూడున్నర సంవత్సరాలలో ఆరోగ్యవంతమైన తెలంగాణగా మారుతోంది. మొన్న సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్‌కు వైద్య శాఖ మంత్రిగారు, నేను, మంత్రి హరీశ్ రావు గారు ఒకే కారులో వెళ్ళాము. ఆ వెల్‌నెస్ సెంటర్ సిటీలో ఉంది. కానీ, సిటీకి 40 కి.మీ.ల దూరంలోని మారుమూల ప్రాంతంలో నారాయణ్‌ఖేడ్ గ్రామం ఉంది. మహారాష్ట్ర మరియు కర్నాటక రాష్ట్ర సరిహద్దులకు మధ్యలో ఉన్నటువంటి గ్రామం. అక్కడ గిరిజనులు ఎక్కువగా నివశిస్తుంటారు. రిటైర్డ్ టీచర్లు కూడా ఎక్కువగా అక్కడ ఉన్నారు. దయచేసి అక్కడ ఒక వెల్‌నెస్ సెంటరుని ఏర్పాటు చేస్తే, నారాయణ్‌ఖేడ్ గ్రామ ప్రజలు ఆరోగ్యవంతులవుతారని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

**డా. సి.లక్ష్మారెడ్డి:–** అధ్యక్షా, ఇంచుమించు సభలో ఉన్న గౌరవ సభ్యులందరూ కూడా ప్రశ్నలు వేయడం జరిగింది. వారందరికీ ప్రజల ఆరోగ్యం పట్ల ఇంత కన్‌సర్న్ ఉన్నందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించకముందున్న ఆసుపత్రుల పరిస్థితిని మనం చూశాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వపరంగా తీసుకున్న చర్యలతో, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఓ.పి. కావచ్చు, ఐ.పి. కావచ్చు లేదా మిగతా అన్ని రకాల పేషెంట్ల సంఖ్య గణనీయంగా పెరిగింది.

పెరుగుతున్న పేషెంట్ల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని, ఇప్పటికే నిమ్స్ ఆసుపత్రిలో పడకల సంఖ్యను 500 పడకలకు పెంచడం జరిగింది. నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో 40 పడకలుగా ఉన్న సంఖ్యను 100 పడకలకు పెంచడం జరిగింది. అయినప్పటికీ, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద పేషెంట్ల వెయిటింగ్ ఉంటోందంటే, ప్రభుత్వాసుపత్రుల మీద ప్రజలకు నమ్మకం పెరుగుతోందని అర్థం చేసుకోవచ్చు. అలాగే నీలోఫర్ ఆసుపత్రిలో 500 పడకలకు పెంచడం జరిగింది. పేట్లబురుజు, సుల్తాన్ బజార్‌లో 500 పడకలకు పెంచడం జరిగింది. అలాగే పలు ప్రాంతాలలోని ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడం ద్వారా 1500 పడకలను పెంచడానికి ప్రయత్నం జరుగుతోంది. కొన్ని చోట్ల పనులు నడుస్తున్నాయి. కొన్ని చోట్ల మొదలయ్యాయి. కొన్ని చోట్ల ప్రాసెస్‌లో ఉన్నాయి. క్రొత్తగా ఎం.సి.ఏ. సెంటర్లను ప్రారంభించాలని యోచిస్తున్నాము. దాదాపుగా 1900 పడకలు వీటి ద్వారా పెంచడానికి వీలు అవుతుంది. ఆ విధంగా ఇప్పటి వరకు ఉన్న పడకలతో పోలిస్తే, క్రొత్తగా 5000 పడకల వరకు పెంచడం జరుగుతుంది.

డి.ఎం.ఇ. తరఫున ఉస్మానియా ప్రభుత్వాసుపత్రి, గాంధీ ప్రభుత్వాసుపత్రి, వరంగల్ ఎం.జి.ఎం. ప్రభుత్వాసుపత్రుల్లో మొత్తంగా 4,206 పడకలను పెంచడానికి ఇప్పటికే ప్రతిపాదించడం జరిగింది. ఈ విధంగా చాలా సంవత్సరాల క్రితం అప్పటి జనాభా ప్రాతిపదికన ఏర్పాటు చేసిన ఆసుపత్రులకు, ఇప్పుడు పెరిగిన జనాభా ప్రాతిపదికన వాటికి అవసరమైన అని సౌకర్యాలను కల్పిస్తున్నాము. ముఖ్యంగా కేసిఆర్ కిట్ కార్యక్రమం ప్రారంభమయ్యాక ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరగడంతో, దానికి అవసరమైన అరేంజ్‌మెంట్స్ చేయడం జరుగుతోంది. ఎక్కడికక్కడ పడకల సంఖ్యను పెంచడం జరుగుతున్నప్పటికీ, అంతకు మించి పేషెంట్ల సంఖ్య కూడా పెరుగుతూ ఉండడంతో అక్కడక్కడా ఇబ్బందులు కలుగుతున్న మాట కూడా వాస్తవం. దానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలించి, అవసరమైన అరేంజ్‌మెంట్స్ చేస్తున్నాం.

గౌరవ సభ్యులు శ్రీ పూల రవీందర్ గారు మాట్లాడుతూ, కెసిఆర్ కిట్‌కు సంబంధించి, ఎం.సి.ఏ. సెంటర్ గురించి అడగడం జరిగింది. వెల్‌నెస్ సెంటర్లను మిగతా జిల్లాల్లో ఏర్పాటు చేయాలని, డయాలసిస్ సెంటర్‌లను అదనంగా ఏర్పాటు చేయాలని అడగడం జరిగింది. వెల్‌నెస్ సెంటర్ల విషయంలో ఇప్పుడు ఉన్నవాటికి అదనంగా మొదట అనుకున్న ప్రకారం మిగతా అన్ని ప్రాంతాలలో వెల్‌నెస్ సెంటర్లను ముందుగా ప్రారంభించడం జరుగుతుంది. అందుకు తగిన పనులు కూడా జరుగుతూ ఉన్నాయి. త్వరలో ఆ వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభిస్తాం.

గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు గారు ఉస్మానియా ఆసుపత్రికి సంబంధించిన క్రొత్త భవనం గురించి, అదే విధంగా పాత ఉస్మానియా ఆసుపత్రి భవనానికి చెందిన మరమ్మత్తుల గురించి అడగడం జరిగింది. హెరిటేజ్ బిల్డింగుకు ప్రక్కనే క్రొత్త భవనం కట్టడానికి ఆలోచన చేయడం జరిగింది. టవర్స్ నిర్మించడానికి ప్రతిపాదించడం జరిగింది. హెరిటేజ్‌తో వచ్చిన సమస్య గురించి ఆలోచన చేస్తున్నాం. త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుని ఉస్మానియా ఆసుపత్రి క్రొత్త భవనాన్ని ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తాం.

గౌరవ సభ్యులు శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ, వెల్‌నెస్ సెంటర్లను ఇంకా పెంచాలని కోరడం జరిగింది. ఇప్పుడు ఉన్నవాటికి అదనంగా అనుకున్న ప్రకారం మిగతా వెల్‌నెస్ సెంటర్లను తప్పకుండా ఏర్పాటు చేస్తాం. నిమ్స్‌లో ఎమర్జెన్సీ సర్వీసును పెంచాలని కోరడం జరిగింది. నిమ్స్ ఎమర్జెన్సీ వార్డులో ఉన్న 40 పడకలను 100 పడకలకు ఇప్పటికే పెంచడం జరిగింది. ఇంకా అదనంగా పెంచడానికి ప్రయత్నం చేస్తాం.

గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, వెల్‌నెస్ సెంటర్లలో మందుల లభ్యత గురించి ప్రస్తావించారు. వెల్‌నెస్ సెంటర్లలో కొన్ని రకాల మందులు మాత్రమే ఉంటాయి. కానీ, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఆ పేషెంటుకు అవసరమైన మందులు వెల్‌నెస్ సెంటర్లలో అందుబాటులో ఉండే మందుల జాబితాలో ఉంటాయా, లేదా అని పరిశీలించి ఆ మందులను కూడా అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నం చేస్తాం.

గౌరవ సభ్యులు శ్రీ పురాణం సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ, ఆసిఫాబాద్‌లో 300 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఒక్క ఆసిఫాబాద్ మాత్రమే కాదు, అన్ని క్రొత్తగా ఏర్పడిన అన్ని జిల్లా కేంద్రాల్లో 300 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి తగిన ప్రతిపాదనలు ఇప్పటికే నడుస్తున్నాయి. త్వరలోనే వాటికి మంజూరు ఇస్తాం. అదే విధంగా 'లొద్దిగూడ' గ్రామంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు గురించి వారు అడగడం జరిగింది. ఇప్పటికే 40 డయాలసిస్ సెంటర్లు మంజూరు అయ్యాయి. కొన్ని పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయి. ఒక వారం రోజుల్లో మిగిలినవన్నీ కూడా పూర్తి స్థాయిలో పని చేస్తాయి. ఇంకా మరికొన్ని డయాలసిస్ సెంటర్ల కొరకు డిమాండ్ ఉంది. వాటిని పరిశీలించి, ఆసిఫాబాద్‌లో కూడా అవసరమవుతుందని అనుకుంటే తప్పకుండా డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తాం.

గౌరవ సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, జనగామ పట్టణంలో పి.హెచ్.సి. బిల్డింగ్ పూర్తయ్యింది కాబట్టి, త్వరగా ప్రారంభించాలని కోరారు. రాష్ట్రంలో ఇంకా అటువంటి పూర్తయిన బిల్డింగులున్నాయి. ప్రస్తుతం తగిన సిబ్బంది అందుబాటులో లేరు. సిబ్బంది నియామక ప్రక్రియ కొనసాగుతోంది. సిబ్బంది నియామకాలు పూర్తయిన వెంటనే, ఆ పి.హెచ్.సి.లు అన్నింటినీ ప్రారంభించడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు శ్రీ భూపాల్ రెడ్డి గారు వారి స్వంత గ్రామమైన తెల్లాపూర్‌లో క్రొత్త పి.హెచ్.సి. అడుగుతున్నారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. త్వరలోనే వాటికి మంజూరు ఇస్తాం.

గౌరవ సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ గారు కూడా కూనూరు గ్రామం దగ్గర ఒక పి.హెచ్.సి. సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగిన వాటన్నింటినీ కూడా పరిశీలించి, పరిష్కరిస్తాం. ప్రభుత్వపరంగా చేపట్టిన రిఫార్మ్స్ వల్ల ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్ల సంఖ్య గణనీయంగా పెరిగిన సందర్భంలో, అందుకు తగినట్లుగా సౌకర్యాలను పెంచడానికి కూడా ప్రయత్నం చేస్తున్నాం.

గౌరవ సభ్యులు శ్రీ సబావత్ రాములు నాయక్ గారు నారాయణ్‌ఖేడ్‌లో ఒక వెల్‌నెస్ సెంటర్ కావాలని అడిగారు. నారాయణ్‌ఖేడ్‌లో ఇప్పటికే అవసరానికంటే అదనంగానే, మరొక పది సంవత్సరాలకు సరిపోయినట్లుగా క్రొత్త ఆసుపత్రిని నిర్మించడం జరిగింది. ఆ నియోజకవర్గానికి సంబంధించి చాలా ఇవ్వడం జరిగింది. వెల్‌నెస్ సెంటర్ అక్కడ అవసరముందని అనుకుంటే, ముందుగా అనుకున్న సెంటర్ల ఏర్పాటు పూర్తయిన తరువాత తప్పకుండా పరిశీలిస్తాం.

**మిస్టర్ డెప్యూటీ చైర్మన్:-** ప్రశ్న నెం.2590. సమయం మించిపోతున్నందున గౌరవ సభ్యులు క్లుప్తంగా మాట్లాడడం ద్వారా సభకు సహకరించాలని కోరుతున్నాను.

## భూ రికార్డుల శుద్ధీకరణ

ప్రశ్న నెం.2590 (18)

సర్వశ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, వి. భూపాల్‌రెడ్డి మరియు బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రిగారు (రెవెన్యూ) దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలు ఎన్ని; భూమి పట్టా వివరాలు కలిగివున్న రికార్డుల సంఖ్య ఎంత;

ఆ) ప్రస్తుతం ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మొత్తం భూ విస్తీర్ణం ఎంత;

ఇ) భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం క్రింద సరిగ్గా ఉన్నాయని కనుగొన్న రికార్డుల సంఖ్య ఎంత;

ఈ) ఈ కార్యక్రమం క్రింద ప్రక్షాళన నిమిత్తం పెండింగులో ఉన్న రికార్డుల సంఖ్య ఎంత ?

**గౌరవ ఉప ముఖ్యమంత్రి(రెవెన్యూ) (శ్రీ మహమ్మద్ మహమూద్ అలి):-** అ) 10,823 రెవెన్యూ గ్రామాలు. 78,67,173 ఖాతాలు.

ఆ) 20,97,459 ఎకరాల 3 గుంటలు అసైన్డ్ ల్యాండ్. గవర్నమెంట్ ల్యాండ్ 7,12,264 ఎకరాలు.

ఇ) 72,12,111 ఖాతాలు.

ఈ) 6,55,062 ఖాతాలు పెండింగులో ఉన్నాయి.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః-** అధ్యక్షా, ఎన్నో ప్రశ్నలు వేస్తే, ఒక్క ప్రశ్న చర్చకు వస్తుంది. నిర్దిష్టంగా ఒక రైతుకు సంబంధించిన అంశం కాబట్టి, సరియైన వివరణ కావాలనే ఉద్దేశంతో ఈ ప్రశ్న వేశాము. 78,67,173 ఖాతాలలో పరిష్కరించబడినటువంటి ఖాతాలు 72,12,111. ఇంకా 6,55,062 ఖాతాలు పరిష్కారం కాకుండా ఉన్నాయి. అసలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ ఖాతాలు ఉమ్మడిలో ఉండే ఖాతాలుంటాయి. దానిలో ఎట్లవుతుందంటే, 'మేమిద్దరం అన్నదమ్ములమే. మా తమ్ముడేమో ఊళ్ళో ఉంటాడు. నేను పట్టణంలో ఉంటాను. ఆ ఊళ్ళో ఉండే ఆయనకు చెందిన భూమి అంతా అమ్ముకున్నాడు. నా భూమి మాత్రం ఆయన ఖాతాలోనే కొనసాగుతోంది'. ఇటువంటి పరిస్థితి భూ ప్రక్షాళన కార్యక్రమంలో పరిష్కారమవుతుందా?

సిద్దిపేట జిల్లా, కొహెడ మండలం, బసవాపూర్ రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెం.616, 617లో ఇద్దరు భాగస్వాములు. దానిలో 4 ఎకరాలు ఒకాయనది, 4 ఎకరాలు మరొకాయనది. అవమ్మకోగా మిగిలిన 4 ఎకరాలు కూడా 1బిలో అమ్ముకున్నాయన పేరు మీదే మళ్ళీ వస్తోంది. ఇది ఎంత వరకు సమంజసం అనేది మాకు అనుమానం వస్తోంది. అక్కడ అమ్ముకున్నటువంటి భూమి మాత్రం కొనుగోలు చేసిన వారి పేరు మీద 1 బిలో వచ్చేస్తోంది. విషయం జటిలంగా అనిపిస్తోంది. ఇటువంటి ఖాతాలు మన తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా ఉంటాయి. 1బి ప్రకారం 50 సంవత్సరాల నుంచి వ్యవసాయం చేస్తున్నా, 50 సంవత్సరాల నుండి మోకా మీద ఉన్నప్పటికీ 1బిలో సరైన మార్పులు జరగడం లేదు. కాబట్టి, 1బి విషయమై మా మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దానిని పరిష్కరిస్తారని ఆశిస్తూ, దానికి ఏ విధంగా ముల్‌జిమ్ పట్టా (ఉమ్మడి పట్టా) ఉన్నటువంటి వాళ్ళకు ఏవిధమైన పరిష్కారం లభిస్తుందో తెలియజేయాలని గౌరవ ఉప ముఖ్యమంత్రి(రెవెన్యూ) గారిని, సంబంధిత అధికారులను కోరుతున్నాను.

**శ్రీ వి. భూపాల్ రెడ్డిః-** అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నలకు మంత్రిగారు ఇచ్చిన సమాధానానికి తృప్తి చెందుతున్నాను. మా దృష్టికి వచ్చిన మూడు విషయాలు తెలియపరుస్తాను. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వాళ్ళు గ్రామాలకు వచ్చి భూమి లెక్కలు వేసిన తరువాత, పాస్ బుక్‌లు ఇవ్వడానికి రెండు మూడు మాసాల క్రిందట మమ్మల్ని గ్రామాలకు పిలవడం జరిగింది.

11.20 ఉ. అధ్యక్షా, కొన్ని భూములు ప్రక్షాళన అయినప్పటికీ, ప్రక్షాళన కానటువంటి మూడు గ్రామాల సమస్యలు మా ముందుకు వచ్చాయి. ఆ మూడు గ్రామాల సమస్యలను గౌరవ ఉప ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. అందులో ఒకటి - వెలుమల గ్రామంలో 84 ఎకరాలను 1990లోనే అసైన్డ్ చేయడం జరిగింది, సర్టిఫికెట్స్ కూడా ఇవ్వడం జరిగింది. కానీ, ఇప్పటివరకు వాటి పొసెషన్ ఇవ్వడం లేదు. కొన్ని రోజుల క్రితం ఆర్డీఓ గారిని సంప్రదించగా వారు పది రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పినప్పటికీ, ఇప్పటివరకు కూడా పూర్తి కాలేదు. కాబట్టి, వాటిపై చర్య తీసుకోవాలని గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అలాగే తెల్లాపూర్ గ్రామంలో 1960లో కొన్ని భూములు అసైన్డ్ అయ్యాయి. ఆ తరువాత బిహెచ్ఈఎల్ ఎంప్లాయిస్ ఒక సొసైటీగా ఏర్పడి అందులోని కొన్ని భూములను కొనుగోలు చేసుకోవడం జరిగింది. కానీ, 2004లో సొసైటీ కొనుగోలు చేసిన ఆ భూమి ప్రభుత్వ స్థలమని కలెక్టర్ గారు నోటీస్ ఇవ్వడం జరిగింది. సొసైటీలో దాదాపు 350మంది ఎంప్లాయిస్ ఉండగా, వారంతా సొసైటీ తరఫున 2008లో కోర్టుకు వెళ్లగా సరియైన నిర్ణయం తీసుకొని వారికి ఏదో ఒకటి న్యాయం చేయాలని 2014లో కోర్టు ఆదేశాలివ్వడం జరిగింది. కానీ, జడ్జిమెంట్ వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ దానిపై ఇప్పటి వరకు ఏ నిర్ణయం తీసుకోబడలేదు. ఆ ఎంప్లాయిస్ అంతా కూడా 200, 300 గజాలు కలవారే. వారంతా పదవీ విరమణ పొందిన వారే ఉన్నారు. అందుగురించి దయచేసి వాటిపైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

చివరిగా ముత్తంగి గ్రామంలోని అసైన్డ్ భూములను ఇమ్మీడియట్‌గా సరెండర్ చేయాలని 2007లో ప్రభుత్వం జీఓ ఇవ్వగా, అక్కడ ఉన్నటువంటి ఒక వ్యక్తి మరుసటి దినమే ఆయొక్క భూమిని సరెండర్ చేయడం జరిగింది. ఆ భూమి అతని దగ్గర దాదాపు 36 సంవత్సరాలుగా ఉంది. అసైన్డ్ భూములను ప్రభుత్వం తిరిగి అప్పజెబుతున్నామని చెప్పినప్పుడు, సదరు భూమి కూడా వారికి తిరిగి ఇవ్వడమనే మాట మా దృష్టికి వచ్చింది. కనుక, దానిని కూడా రెగ్యులరైజ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని మీద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి(రెవెన్యూ) గారిని కోరుతున్నాను.

ఈ మూడు విషయాలకు సంబంధించిన పేపర్స్ నా దగ్గర ఉన్నాయి. వీటన్నింటిని తమరి ద్వారా ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారికి పంపించడం జరుగుతుంది.

(సంబంధిత పత్రాలు గౌరవ ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది)

**శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు :-** అధ్యక్షా, తెలంగాణలో భూ రికార్డులు అంతా అయోమయం ఉన్నటువంటి పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో పార్ట్-ఎలో 93శాతం భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి చేసి గొప్ప విజయం సాధించడం జరిగింది.

పార్ట్-బి భాగంలో గల కోర్టు కేసులు, డిస్ప్యూట్స్‌లో ఉన్నటువంటి మిగతా 7శాతం భూములను కూడా ప్రక్షాళన చేస్తే ఎకరానికి ఎనిమిది వేలు ఇస్తామన్న గౌరవ ముఖ్యమంత్రి గారి కోరిక కూడా వంద శాతం పూర్తవుతుంది. కాబట్టి, పార్ట్-బిలోని భూములను కూడా త్వరితగతిన ప్రక్షాళన చేయాలని మీద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి(రెవెన్యూ) గారిని కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, సిద్దిపేటలోని సర్వే నెంబర్ 617 క్రింద ఉన్నటువంటి నాలుగు ఎకరాల భూమి గురించి తెలియజేయడం జరిగింది. వారు దానికి సంబంధించిన వివరాలతో నాకు ఒక లేఖ పంపిస్తే దానిని కలెక్టర్ గారికి పంపించి తగిన చర్యలు తీసుకునే విధంగా చూస్తానని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ వి.భూపాల్ రెడ్డి గారు తెలియజేసిన విషయంపై వారు కూడా నాకొక లేఖ పంపిస్తే, దానిని సంబంధిత జిల్లా కలెక్టర్‌కు పంపించి తప్పకుండా వంద శాతం చర్యలు తీసుకుంటాము.

అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు పార్ట్-బి గురించి అడిగారు. 1930 తరువాత భూ ప్రక్షాళన మళ్లీ ఇప్పుడు చేస్తున్నాము. అధ్యక్షా, ఈ భూ ప్రక్షాళన రాష్ట్ర వ్యాప్తంగా 6568 మండలాల్లో, 10,823 గ్రామాల్లో 1507 టీములతో ప్రతి గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్నటువంటి పెండింగ్ కేసులన్నీ పూర్తి చేయడం జరిగింది. గతంలో మొత్తం 57 సంవత్సరాల్లో కేవలం ఒక రంగారెడ్డి జిల్లాలోనే భూ ప్రక్షాళన చేయడం జరిగింది. మన రాష్ట్రంలో చాలా ల్యాండ్ లిటిగేషన్స్ ఉన్నాయని వాటిని నిర్మూలించాలంటే 35, 40 కిలో మీటర్ల లోపుగా ఉండేటట్లుగా చిన్న జిల్లాలు చేయాలనే ఉద్దేశంతో 31జిల్లాలుగా చేసుకోవడం జరిగింది. వివరాలకు వెళితే, 2,56,70,814 ఎకరాల భూముల్లో 2,39,81,994 ఎకరాలను ప్రక్షాళన చేయడంతో 93శాతం భూప్రక్షాళన పూర్తయినట్లయింది. త్వరలో పార్ట్-బి కూడా క్లియర్ చేస్తాము. చరిత్రలో ఇంత మంచి రికార్డు ఏ రాష్ట్రంలో చేయబడలేదు, కేవలం మన రాష్ట్రంలోనే చేయడం జరిగింది. దీనికంతా గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా కష్టపడ్డారు. అప్పుడు ల్యాండ్ సర్వే చేస్తామంటే, అందరూ..,

یہ دلدل میں ہاتھ کیوں ڈال رہے ہیں، ہاتھ خراب ہو جائیں گے۔ سی ایم صاحب نے کسی خوف کے بغیر ان سب لوگوں کی باتوں کا سامنا کر کے فیصلہ لیا کہ لینڈ کا جامع طریقہ سے purification کیا جائے۔ اس کا پہلا مرحلہ مکمل بھی ہو گیا۔ اتنا اچھا result کسی دوسری ریاستوں میں نہیں ہے۔ دوسری ریاستوں سے لوگ آ کر appreciate کر رہے ہیں۔ اس میں ایک اور خاص بات یہ ہے کہ جتنے زمینات ہیں، ان سب کی زمرہ بندی کی گئی۔ گورنمنٹ لینڈ کتنی ہے۔ phase-I میں زراعت کی زمین 1,43,50,767 ایکڑ ہے غیر زرعی زمین 11,99,489 اور assigned land 13,85,192 ایکڑ ہے، گورنمنٹ assigned land کا ریکارڈ آج تک نہیں تھا۔ پہلی مرتبہ اتنی assigned land درج کی گئی جو جملہ 20,13,868 ایکڑ ہے اور vacant land جو گورنمنٹ کی پوزیشن میں ہے۔ اس سے پہلے بھی سوال آیا تھا۔ 7,12,264 زمین گورنمنٹ کے تحت ہے۔ آج سے پہلے کبھی بھی اتنا ریکارڈ نہیں تھا۔ forest land 42,35,682 اور انڈومنٹ لینڈ 74,155.89 ایکڑ ہے، اور وقف کی جملہ زمین 45,579.85 ایکڑ ہے۔ اس طرح کل 2,39,81,994 ایکڑ زمین ہے۔ سی ایم صاحب نے وقف عہدیداروں کے ساتھ میٹنگ طلب کی تھی۔ وقف عہدیداروں سے جب سوال کیا گیا کہ وقف کی زمین کتنی ہے؟ وہ 200 ایکڑ زمین بھی نہیں بتا پا رہے تھے۔ وقف بورڈ سی ای او کے ساتھ اور بورڈ کے دیگر عہدیداروں کو طلب کیا گیا۔ سی ایم صاحب نے خاص طور پر سروے میں وقف اور انڈومنٹ کے تعلق سے کلکٹرس کو instructions دیا۔ کل اکبر صاحب نے اس کا تذکرہ بھی کیا تھا۔ چیرمین صاحب وقف اور انڈومنٹ لینڈ کبھی بھی ریونیو ریکارڈ میں مندرج نہیں تھی۔ ان کی ریونیو ریکارڈ میں شمولیت سے حفاظت ہوگی۔ اس ریکارڈ کو بہت اچھی طریقہ سے purification کیا گیا۔ گاؤں، گاؤں جا کر ریونیو ٹیم نے 15 دن میں تمام ریکارڈ کو اکٹھا کیا، بہت اچھا کام ہوا چیرمین صاحب، اور جو کچھ incomplete ہے اس کو phase-II میں مکمل کر دیا جائے گا۔ شکریہ

**మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ :-** ప్రశ్న నెం.2700(19)ను సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడమైనది.

## ప్రభుత్వ ఆస్పత్రులలో మోకాళ్ల మార్పిడి మొదలైన వాటికి చికిత్స

ప్రశ్న నెం.2659 (20)

సర్వశ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, బలసాని లక్ష్మీ నారాయణ మరియు డా. ఆర్ భూపతి రెడ్డి, ఎం.ఎల్.సీ.లు,:- గౌరవ నీయులైన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గాంధీ, ఉస్మానియా నిమ్స్ ఆసుపత్రులలో మోకాలు రీప్లేస్‌మెంట్, కిడ్నీ, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్లను చేపడుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఇప్పటి వరకు చికిత్స పొందిన రోగుల సంఖ్య, ఆసుపత్రి వారి వివరాలేమిటి?

**గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):-** అ) అవునండీ.

ఆ) బి & సి ) వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

**సంక్షిప్తి**

| ఆస్పత్రి పేరు | మోకాలు రీప్లేస్‌మెంట్ | కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ | లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ |
|---|---|---|---|
| హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రి (ఇప్పటి వరకు) | **300** | **103** | **8** |
| సికింద్రాబాదులోని గాంధీ ఆస్పత్రి (ఇప్పటి వరకు) | **100** | **5** | **0** |
| నిమ్స్, హైదరాబాదు (2015 నుండి 2017 వరకు) | **249** | **318** | **6** |
| **మొత్తం:** | **649** | **426** | **14** |

**శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం ఈ మూడు ఆసుపత్రుల్లో మోకాలు రీప్లేస్‌మెంట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ మరియు లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ లాంటి మూడు మేజర్ ఆపరేషన్స్ చేయడమనేది చాలా అభినందనీయమైన విషయం. అప్పుడప్పుడు గవర్నర్ గారు కూడా గాంధీ ఆసుపత్రికి వెళ్లి వారి రోగపరీక్ష చేయించుకుంటున్నటువంటి విషయంలో వారు ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై ఒక మంచి నమ్మకాన్ని కల్పించడాన్ని కూడా మనం గమనిస్తున్నాము. గ్రామ స్థాయిలోని చాలామంది రైతులకు మరియు ఇతర పేద వర్గాలకు మోకాళ్ల నొప్పులు అధికంగా వస్తున్నాయి. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఇటువంటి ఆపరేషన్స్‌కి చాలా డబ్బులు వసూలు చేస్తున్న సందర్భంలో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఉచితంగా చికిత్సను కల్పించడమనేది అభినందనీయం. అలా ఉచిత చికిత్సను అందించడం వల్ల గ్రామ ప్రజలకు ఆయుష్షు పెరిగేటటువంటి అవకాశం ఉంది.

ఉస్మానియా ఆసుపత్రిలో అదనపు భవనాలు నిర్మిస్తే ప్రజలకు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించేటటువంటి అవకాశం ఉంటుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా దగ్గర గన్నారం అనే గ్రామంలో కిడ్నీ సమస్యతో ఇద్దరు రోగులు చనిపోవడం జరిగింది. అటువంటివి జరగకుండా ఇంకా పెద్ద మొత్తంలో ఈ కార్యక్రమాలను అందిస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానిక సంస్థలు - ఖమ్మం):-** అధ్యక్షా, మోకాలు రీప్లేస్‌మెంట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ మరియు లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ లాంటి మూడు మేజర్ ఆపరేషన్స్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేపడుతున్నందుకు గౌరవ మంత్రివర్యులను మరియు గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందిస్తూనే, ఇటువంటి పెద్ద, పెద్ద ఆపరేషన్స్ జరిగేటప్పుడు సిసి కెమెరాల ఏర్పాటు చేసి, వాటి ద్వారా వీడియో తీయించాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను. ఎందుకంటే, మొన్న ఆదివారం నాడు మా దగ్గరి బంధువు ప్రమాదంలో చనిపోతే నేను వరంగల్ వెళ్లడం జరిగింది. అక్కడికి వెళ్లి లోకల్ ఎమ్మెల్సీ అయినటువంటి సోదరుడు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారికి ఫోన్ చేసి ప్రమాదంలో గాయపడిన వారికి ట్రీట్‌మెంట్ మరియు చనిపోయిన వారికి పోస్ట్‌మార్టమ్ కావాలని కోరడం జరిగింది. నేను మరియు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారి పి.ఏ. ఆసుపత్రికి వెళ్లడం జరిగింది. స్వయంగా మేమంతా అక్కడ ఉన్నప్పటికీ అక్కడి డాక్టర్లు వ్యవహరించిన తీరు చూస్తే మనం విస్తుపోతాం. నా స్థాయిలో నేను నా బంధువుల పోస్ట్‌మార్టం కొరకు అడిగినప్పుడు డాక్టర్ గారు కాకతీయ మెడికల్ కళాశాల నుండి రావాలని అన్నారు. వాళ్లు తొందరగా రారు. ఆఖరికి వచ్చారు. కానీ, పోస్ట్‌మార్టమ్ చేస్తానని చెప్పి అరగంట తిప్పించుకొని డబ్బులు ఇస్తే గానీ పోస్ట్‌మార్టమ్ చేయలేదు. అక్కడ నేను ఉన్నాను, శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారి పి.ఏ. ఉన్నారు. మేమంతా ఉన్నప్పటికీ కూడా ఆ డాక్టరు రూ.3,000/- తీసుకుంటే గానీ పోస్ట్‌మార్టమ్ చేయలేదు. అక్కడ నేను ఏమి చేయాలో నాకు అర్థం కాలేదు. నేను ఏంటీ, నా హోదా ఏంటీ, మన ప్రభుత్వ నిర్ణయం ఏంటీ, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన ఏంటీ అని ఒకసారి ఆలోచించుకున్నాను. వారు చనిపోయిన శవం దగ్గర కూడా మేము ఉన్నాము కాబట్టి వారి దగ్గర మూడు వేలు తీసుకున్నారంటా, మామూలుగా అయితే ఐదు నుండి పదివేలు తీసుకుంటారంటా. మామూలుగా భర్తనో, భార్యనో, పిల్లలో చనిపోతే కుటుంబంలోని మిగతా వారికి ఎంతో బాధ ఉంటుంది. మేము అక్కడ స్వయానా ఉన్నప్పుడే అన్ని గంటలు చేసి డబ్బులు తీసుకుంటే, ఇంకా సామాన్యుడి పరిస్థితి ఏమిటో గౌరవ మంత్రివర్యులను ఆలోచించాలని కోరుతున్నాను.

కాబట్టి, మార్చురీలో గానీ, ఆపరేషన్ థియేటర్లలో గానీ సిసి కెమెరాలు పెడితే ఆసుపత్రులకు రోగులు ఎప్పుడు వచ్చారు, చనిపోయిన వారు ఎప్పుడు వచ్చారు, అక్కడ ఏమి జరిగిందనే వివరాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. పోస్ట్‌మార్టమ్ కొరకు డబ్బులు ఆశించడం అనేది శవాల మీద పేలాలు ఏరుకున్నట్లుగా ఉంది. ఇప్పుడు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించకూడదని అనుకున్నాను. కానీ, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మాట్లాడాను. కాబట్టి, గౌరవ మంత్రివర్యులు ఈ విషయంలో చర్యలు చేపట్టాలి మరియు ఇటువంటి ప్రభుత్వ పెద్ద ఆసుపత్రుల్లో ఖచ్చితంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యం కొరకు ప్రభుత్వం ఏజెన్సీలకు దోమ తెరలు పంచడం జరుగుతోంది. వాటిని తీసుకువచ్చి ఆసుపత్రుల్లో పెట్టారు. కానీ, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులెవరికీ ఆ దోమ తెరలు పంచలేదు. భూపాలపల్లి జిల్లాకు చెందిన, నూగూరు తాలూకా, వెంకటాపురం గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించినప్పుడు నేను అక్కడ దోమ తెరలను గమనించి, వాటిని అలానే ఉంచారు ఏమిటని అడిగితే ఇంకా డి.ఎం. అండ్ హెచ్.ఓ. గారు ఏమి చెప్పలేదని అన్నారు. కాబట్టి, అటువంటి దోమ తెరల విషయంలో కూడా రాష్ట్రవ్యాప్తంగా రెవ్యూ చేసి, దోమ తెరలను ఏజెన్సీ ప్రాంతాల్లో పంచేందుకు చర్యలు తీసుకోవాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

**డా. ఆర్.భూపతి రెడ్డిః–** అధ్యక్షా, నేను స్వయానా ఆర్థోపెడిక్ సర్జన్‌ని కాబట్టి, ఈ టాపిక్ నాకు సంబంధించినది. జెనెటిక్ కారణాల ద్వారా గానీ, లైఫ్‌స్టైల్‌కు సంబంధించిన కారణాల వల్ల గానీ, యాభై సంవత్సరాలు దాటిన వారికి గానీ జాయింట్ పెయిన్స్ అనేది చాలా కామన్‌గా మారిపోయింది. అదేవిధంగా మోకాలు రీప్లేస్‌మెంట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ లాంటివి చాలా ఖరీదుతో కూడుకున్నవి. వీటికి రాష్ట్ర వ్యాప్తంగా మూడు ఆసుపత్రుల్లోనే ట్రీట్‌మెంట్ చేయడం జరుగుతోంది. అయితే, బయట కార్పొరేట్ ఆసుపత్రులతో పోల్చుకుంటే అందులో 99 శాతం మందికి ట్రీట్‌మెంట్ చేస్తే, మన ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేవలం 1 శాతం మందికి మాత్రమే ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతోంది. అలా చాలామందికి హెల్త్ ఇన్స్యూరెన్స్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ఉంటే గానీ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ట్రీట్‌మెంట్ చేయించునే పరిస్థితి ఉంది.

కాబట్టి, మెడికల్ కళాశాలలు ఉన్నటువంటి జిల్లాలలో వీటి సర్జరీల కొరకు మౌలిక సదుపాయాలు కల్పిస్తే, జిల్లాల్లోని బీదవారు సర్జరీలు చేయించుకునే అవకాశం ఉంటుంది. దానివల్ల నేషనల్ అస్సెట్ వస్తుంది, వర్కింగ్ అవర్స్ పెరుగుతాయి. గ్రామాల్లో యాభై సంవత్సరాల వయసు దాటిన వారు ఊరికే ఇంట్లో కూర్చునే పరిస్థితి లేదు, రెగ్యులర్‌గా ఉండేటువంటి వారి, వారి పనులు చేసుకుంటూ ఉండాలి. ఖరీదుతో కూడుకున్నది కాబట్టి, సర్జరీ చేసుకోలేక, రెగ్యులర్‌గా పెయిన్ కిల్లర్స్ వాడి కిడ్నీ సమస్యలు తెచ్చుకునే పరిస్థితులు గోచరిస్తున్నాయి. కాబట్టి, దీనిని సీరియస్‌గా తీసుకొని అందరికీ జనరల్ ఇన్స్యూరెన్స్ అయినా కల్పించాలి లేదంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో సర్జరీస్ చేయించుకునే అవకాశమున్నా కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

11.40 ఉ. **డా. సి. లక్ష్మారెడ్డిః–** అధ్యక్షా, గతంలో ప్రయివేటు ఆసుపత్రులలో అవయవ మార్పిడి వసతులు అనేవి లక్షలు, లక్షలు ఖర్చు పెట్టి చేయించుకునే ధనవంతులకు మాత్రమే పరిమితమయ్యేవి. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులలో కిడ్నీ, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్వీసులు నడిచినా అంత ఎక్కువగా జరిగేవి కావు. ఇప్పుడు వాటిని పెంచడం జరిగింది. మొదటిసారిగా మన రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో లివర్ అండ్ హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్వీసులను ప్రారంభించడం జరిగింది. ప్రయివేటు ఆసుపత్రులలో ఇటువంటి సర్జరీలకు రూ.35.00 లక్షల నుండి రూ.40.00 లక్షల వరకు ఛార్జ్ చేస్తారు. అటువంటి పరిస్థితి నుండి మన ప్రభుత్వ ఆసుపత్రులలోనే ఉచిత సర్జరీలు నిర్వహించడం జరుగుతోంది. వాటిని ఇంకా ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నాలు చేస్తాం.

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేదలకు అందుబాటులో ఉన్న జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఇటువంటి సర్వీసులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని గౌరవ సభ్యులు ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ గారు, భూపతి రెడ్డి గారు కోరడం జరిగింది. ఇప్పటికే ఉన్న కొన్ని టీచింగ్ ఆసుపత్రులలో మరియు మహబూబ్‌నగర్, సిద్ధిపేట జిల్లాలలో కొత్తగా ఏర్పాటు చేయబోయే ప్రభుత్వ వైద్య ఆసుపత్రులు మరియు జిల్లా ఆసుపత్రులలో కూడా ఇటువంటి సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తాం.

అలాగే సభ్యులు శ్రీ బలసాని లక్ష్మీనారాయణ గారు చెప్పిన విషయం చాలా బాధాకరం. ఆ విషయానికి సంబంధించి ఇప్పటికే ఎం.జి.ఎం. ఆసుపత్రిలో ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేయడం కూడా జరిగింది. ఇప్పటికే ఆ ఆసుపత్రిలో 80 సిసి

కెమెరాలు ఉన్నాయి. అవసరముంటే ఇంకా పెంచుతాం. గతంతో పోల్చి చూసినట్లయితే ప్రస్తుతం అటువంటి సంఘటనలు చాలా వరకు తగ్గిపోయాయి. అప్పట్లో అన్ని ఆసుపత్రులలో ఇటువంటివి నిత్యకృత్యంగా జరుగుతుండేవి. ఇప్పుడు కూడా కొన్ని ప్రాంతాలలో అక్కడక్కడ ఆయా వ్యక్తులను బట్టి కొన్ని జరుగుతూ ఉండొచ్చు. అటువంటి వారి మీద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. భవిష్యత్తులో అటువంటివి జరగకుండా చూసుకోవడం మనందరి బాధ్యత. అందరం కూడా ఆ దిశగా కృషి చేద్దాం.

ఇంతకుముందు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీల గురించి సభ్యులు భూపతి రెడ్డి గారు మాట్లాడారు. అసలు ఎవరికీ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీల అవసరమే రాకుండా ప్రభుత్వం పరంగా ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేశాం. డిసీజ్ వచ్చి కిడ్నీ ఫెయిల్ అయిన తర్వాత కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్వీసులు అవసరం వస్తున్నాయి. కిడ్నీ దాత లభించకపోతే లేదా చికిత్సకు అవసరమైన డబ్బులు లేకపోయినా వారు చనిపోయే పరిస్థితి వస్తోంది. ఆ పరిస్థితి రాకుండా, కిడ్నీ ఫెయిల్యూర్ ఏర్పడకుండా, నివారణ చర్యల మీద ప్రభుత్వం ఎక్కువ ఫోకస్ చేయడం జరుగుతోంది. కిడ్నీలు ఎందుకు ఫెయిల్ అవుతున్నాయి? అందుకు గల కారణాలు ఏమిటి? దానిని అరికట్టడానికి ఎటువంటి అవకాశాలున్నాయి? అనే దానిమీద గౌరవ సభ్యులందరూ చర్చలు జరపవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. స్క్రీనింగ్ చేయడం వంటి జాగ్రత్తలు పాటించడం వల్ల, వ్యాధిని ముందుగానే పసిగట్టి కిడ్నీ ఫెయిల్యూర్ వరకు పోకుండా ఆపడానికి అవకాశముంటుంది.

ఉదాహరణకు, కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే కిడ్నీ డిసీజ్‌ను తగ్గించడానికి అవకాశముంటుంది. 'Over medication' అనే ఒక టాపిక్ రావడం జరిగింది, దానిమీద కూడా చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడడం వల్ల కిడ్నీ మీద ఎక్కువగా ఎఫెక్ట్ పడుతోంది. దీని గురించి గౌరవ సభ్యుల ద్వారా ప్రజలకు చెప్పవలసిన అవసరముంది. చిన్నపాటి జాగ్రత్తలు తీసుకున్నట్లయితే, సమస్య పెరగకుండా అరికట్టడానికి అవకాశం ఉంటుంది. ఆ దిశగా ప్రభుత్వ పరంగా చర్యలు చేపడుతున్నాం.

మిగతా గౌరవ సభ్యులందరూ అడిగినట్లుగా, హైదరాబాదులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు జిల్లాలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను కూడా మెరుగు పరచి, ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందించే విధంగా ప్రయత్నాలు చేస్తాం. గతంలో ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీస్ అయిన తరువాత కూడా అవసరమైన మందులు అందుబాటులో ఉండేవి కావు. జీవితాంతం వారు మందులు వాడాల్సి ఉంటుంది. వాటిని బయట కొనటం కష్టమవుతుంది కాబట్టి, ఈ మధ్యనే ప్రభుత్వ పరంగా ఈ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలను నిర్వహించడమే కాకుండా జీవితాంతం వారు వాడే మందులను కూడా ఉచితంగా సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము.

## ప్రత్యేక ప్రస్తావన

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:–** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్స్‌గా పనిచేస్తున్న వారికి గంటకు రూ.300/– చొప్పున చెల్లిస్తున్నారు. కానీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్స్‌కి మాత్రం ఏ విధమైన పెంపుదల జరగలేదు. ఈ విషయం గురించి ఇదివరకే ఎన్నో పర్యాయాలు ప్రతిపాదించినప్పటికీ ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టలేదు. కాబట్టి ప్రత్యేక ప్రస్తావన ద్వారా వారి విజ్ఞాపన పత్రాన్ని తమరి ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి (విద్య)గారికి అందజేస్తున్నాను.

**శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:–** గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖామాత్యులకు అందజేయడం జరుగుతుంది.

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:–** టీ విరామం కొరకు సభను పదిహేను నిమిషాలపాటు వాయిదా వేయడమైనది.

(పదిహేను నిమిషాల టీ విరామం కొరకు సభ ఉదయం 11.45 గంటలకు వాయిదా పడింది.)

12.00 మ.

(స్వల్ప తేనీటి విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం 12.15 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:–** గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను కొనసాగించవలసిందిగా సభ్యులు శ్రీ జాఫ్రీ గారిని కోరుతున్నాను.

SRI SYED AMINUL HASAN JAFRI (LOCAL BODIES CONSTITUENCY - HYDERABAD):- I thank the Deputy Chairman Saab for giving me this opportunity to speak on the Motion of Thanks to the Governor's Address to the Legislature. At the outset, I want to condemn the incident that has taken place during the Governor's Address to the

Joint Session of the Legislature. It was unfortunate that some Members belonging to a political party had indulged in outrage and vandalism in the House and they wanted to attack the first citizen of the state i.e., the Governor of Telangana as also the Presiding Officers' of the two houses of the State Legislature. It is unfortunate that they had succeeded in creating commotion and in indulging in outrage and vandalism in the House. The Hon'ble Chairman of the Legislative Council has sustained an injury to his eye due to the acts of vandalism indulged by the Congress Members and it was also seen that the Members of the Congress Party from this House had also equally participated in the kind of incidents that have taken place there and it is appropriate that the Chair has suspended the six Members of the Congress Party from the service of this House for the rest of the current session.

Having said this, I have come across some reports in the Newspapers today that four Congress Members have indulged in violent acts and out of whom the expulsion proceedings were taken against two Members only. I would like to know whether the other two Members are also going to be expelled from the House.

Coming to the Governor's Address, I would like to say that it was fifth address by the Hon'ble Governor to the State Legislature after the formation of the Telangana State in June, 2014. The Governor Sir has addressed on all the aspects of the State such as developmental activities as also the welfare activities which are being implemented in the State. He has also said that the State Economy has made good progress. It has made rapid strides in the last 3 to 4 years after the formation of Telangana State. It is natural that Telangana has been endowed with lot of natural and social resources and it has made good progress and our growth rate has exceeded the national average also and the per capita income of Telangana State has also exceeded the national average too. But I feel that the State's growth would have been faster if the Central Government has not resorted to the demonetization on the one hand and the introduction of GST on the other. Otherwise growth rate of the State Economy would have been faster.

12.20 మ. When Telangana State was f ormed we were experiencing drought situation which was causing distress to the farmers and we had also inherited the power cuts from the undivided Andhra Pradesh State. There was severe shortage of power in the state and we were witnessing long duration of power cuts across the State including twin cities of Hyderabad and Secunderabad. Thanks to the initiatives that have been taken by the TRS Government in the last few years due to which the power generation capacity has been doubled and power cuts have also gone and I hope that the state would become power surplus in a couple of years.

With regard to the Irrigation sector, the present TRS Government has taken up three missions i.e., Mission Baghiratha which is providing drinking water supply to all the households in the state. It has taken up Mission Kakatiya for rejuvenation of all the minor irrigation tanks across the state and the state has also taken up task of creating irrigation potential of almost one crore acres across the state and the other project that has been taken up by the TRS Government is the Kaleshwaram Project. Under the leadership of the Hon'ble Chairman Mr. Swamy Goud, all the MLCs have visited the Kaleshwaram Project and we have seen that the progress of the project in all the areas which are going to be served by it is very fast and I think in a few months the first phase of the works of Kaleshwaram Project are going to be completed.

With regard to the finances of the State, I feel that the state is not able to generate the kind of revenues which it is expecting due to two or three reasons. As I said demonetization was one, the introduction of GST was another and the third important thing is that transfer of funds from the Central Government by way of devolution of taxes and also by way of Grants-in-Aid to the State. It is not commensurate with what the state is expecting. Due to the less Central Transfers to the State, we are not able to hit the targets of the state budget in the last three or four years. So, the point is that the debt of the state is growing largely because the State has to borrow funds from the banks, from the financial institutions and from the public to finance the developmental activities especially on the Central expenditure. So I feel that we have to make a strong plea before the 15th Finance Commission to increase the proportion of the

Central devolutions to the states especially the Southern States. I can cite one instance sir, when the demonetization was taken up lot of people have deposited the demonetized notes in the state of Telangana and more particularly in the twin cities of Hyderabad and Secunderabad but what is happening is that new currency notes have not been released to the State and to Hyderabad city in particular. The reason is that the Central Government and the Reserve Bank of India are releasing the new currency notes in proportion to the population of the states. So, in Uttar Pradesh, which has got 17% of the Country's population, is getting 17% of the new currency notes, although public who are depositing in the banks are very low. The Telangana state's population is 3% of the Country's population. So, we are getting 3% of currency notes which are being released by the Reserve Bank of India in lieu of the demonetized notes. I would like to demand that the State Government should exert pressure on the Central Government to release the new currency notes in proportion to the quantum of demonetized notes deposited in the state or cities so that we would be getting higher quantum of new currency notes. Otherwise, what is happening is that in the last 14 to 15 months the queues in front of ATMs have not come down for the simple reason that there is shortage of new currency notes and what is happening is in some places ATMs are not functioning at all since there is severe shortage of currency notes.

Therefore, I request the Hon'ble Finance Minister to take up the issue with the Reserve Bank of India. I think that the Telangana Government has already taken up the issue with the Reserve Bank of India in view of the Cash Incentive Scheme which is being introduced to the farmers in the State. In the last 4 years the State Government has implemented the Debt Waiver Scheme for the farming community and the debts have been waived in 3 to 4 installments all over the State. But there is a demand that the debt waiver scheme only covers the loans, it does not cover interest. So it would be better if the interest waiver is also announced for farming community and the subsidy i.e., the cash subsidy scheme which is being introduced for the farmer, is going to be really helpful to the farming community in overcoming their distress.

Another important initiative of the Telangana Government has been purification and updation of the land records in the state and this exercise, as the Deputy Chief Minister, Revenue has said, was taken up almost after 80 or 90 years. The last such exercise was taken up during the Nizam era in 1930. Updation program of land records was a very welcome step but I would like to suggest that all the Wakf properties which have been enumerated in the first survey as also the second survey of the Wakf should be reconciled with the revenue records of all the Wakf properties and Wakf lands should be incorporated in the revenue records as is the case of endowment lands. Accordingly, the pattadar passbooks should also be issued for the Wakf land holdings. The Government should help in protecting the Wakf lands in the State.

Sir, there are few issues with regard to Greater Hyderabad Municipal Corporation.

یہاں پر GHMC کا جو بجٹ ہے۔ GHMC میں تین یا ساڑھے تین ہزار کروڑ روپئے سے زیادہ خرچ نہیں ہو رہا ہے۔ اس کی وجہ یہ ہے کہ 4 سے 6 ہزار کروڑ روپئے کا بجٹ present ہوا GHMC کے لئے۔ خرچ تین یا ساڑھے تین ہزار کروڑ روپئے سے زیادہ نہیں ہو رہا ہے۔ اس کی ایک وجہ یہ ہے کہ سنٹرل گورنمنٹ سے گرانٹس برابر نہیں آرہے ہیں۔ آپ کو 14th Finance Commission کے Grant آتا ہے' 13th Finance Commission کے بقایا جات آتا ہے۔ اسی طریقہ سے ریاستی حکومت اپنے بجٹ میں GHMC کے لئے رقومات allocations کر رہی ہے لیکن اس کے حساب سے releases نہیں کیا جارہا ہے۔ 20% سے 30% ہی release ہو رہے ہیں۔ اس کی وجہ سے GHMC میں resource crunch ہے اور financial crunch ہے۔ جی ایچ ایم سی اپنے بجٹ کو خرچ نہیں کر پارہا ہے' کیوں کہ ان کو income برابر نہیں ہو رہی ہے۔ capital income نہیں آرہا ہے' تو وہ bonds کو issue کر رہے ہیں۔ اگر آپ 1,000 کروڑ روپئے کے bonds issue کریں گے۔ آپ نے یہ سال جو بجٹ تیار کیا ہے اس میں تقریباً 13,150 کروڑ روپئے کا ہے۔ اس میں Double Bedroom Housing کا بھی ہے' اور روڈ کی ترقی کا بھی ہے۔ موسی ندی کی ترقی کا بھی ہے۔ 13,150 کروڑ روپئے GHMC کا بجٹ ہے۔ GHMC کے 1,500 resources کروڑ روپئے سے زیادہ نہیں ہے۔ سنٹرل گورنمنٹ کے فنڈس جب تک ٹیپ نہیں کریں گے اور ریاستی حکومت جو بھی بجٹ allocation کر رہی ہے' اگر اس کو مکمل طریقہ سے release نہیں کرے گی تو GHMC کی improve financial condition ہونے والی نہیں ہے۔ شہر میں سڑکوں کی دیکھ بھال نہیں کے برابر ہے اور سڑکوں کے کاموں میں improvement نہیں آرہا ہے اور سڑکیں کشادہ نہیں ہو پا رہی ہیں۔ Storm water drain network نا کافی ہے۔ اس کی وجہ یہ ہے کہ کئی plans جی ایچ ایم سی بنائی ہے۔ وہ ہر چیز کو improve اور develop کرنے کے لئے بڑے بڑے plans بنائی ہے۔ مگر اب فنڈ کی کمی کی وجہ سے implement نہیں کر پارہے ہیں۔ تو میں یہ چاہتا ہوں کہ جو بجٹ present کیا جائے گا۔ گورنمنٹ کی طرف سے GHMC کو زیادہ سے زیادہ فنڈس allot کرنا چاہئے۔ حیدرآباد میں دو مسائل پیش آرہے ہیں۔ جتنے بھی slums کے اندر لوگ ہیں ان سے ہٹ کر آپ کے پاس middle class locality میں جو لوگ ہیں، یہاں حیدرآباد میں 6 تا 7 لاکھ خاندان ایسے ہیں جن کے پاس ذاتی گھر نہیں ہے۔ یہ تمام کرائے کے مکانوں میں رہتے ہیں۔ Double Bedroom Housing اسکیم میں آپ یہاں 1 لاکھ مکانات منظور کئے، یہ کافی نہیں ہوں گے۔ آپ کو یہ کرنا چاہئے کہ حیدرآباد اور سکندرآباد survey intensive household کے حساب سے کتنے لوگوں کے پاس اپنے خود کے گھر ہیں اور کتنے BPL families ہیں، اس کی مناسبت سے 6 تا 7 لاکھ Double Bedroom Housing یہاں پر take up کرنے کی ضرورت ہے۔ اس کے لئے آپ کیسے فنڈس حاصل کرتے ہیں۔ بینکس سے لونس حاصل کرتے ہیں یا bonds سے۔ کس طرح سے کر رہے ہیں؟ آپ اس اسکیم کو جلد سے جلد implement کرنا چاہئے۔ Double Bedroom Housing اسکیم کی ضرورت ڈسٹرکٹس میں اس لئے بھی نہیں رہی تھی کہ Phase-III اندراماں ہوزنگ کانگریس کے دور میں پرانی ریاست میں take

up کیا گیا تھا۔ اس کی وجہ سے کئی گاؤں اور Municipal towns میں غریبوں کو گھر دئے گئے۔ Double Bedroom Housing اسکیم کی ضرورت زیادہ سے زیادہ حیدرآباد اور سکندرآباد میں ہے۔ آپ اس پر توجہ دیجئے اور آپ کوشش کریں کہ یہاں پر یہ اسکیم جلد سے جلد implement ہو۔ یہاں 2 سے 3 لاکھ راشن کارڈس کی درخواستیں pending ہیں اور اس کے ساتھ ہی ساتھ جو بھی موجودہ راشن کارڈس ہیں ان کو بھی وقت پر راشن نہیں مل رہا ہے اور ایک تکلیف یہ ہو رہی ہے کہ جو POS مشینیں لگائی گئی ہیں۔ اس میں اگر بائیومیٹرک identity establish نہیں ہوئی ان کو خالی ہاتھ بھیج دیا جا رہا ہے۔ یہ تکلیف حیدرآباد ہی میں نہیں بلکہ دوسرے اضلاع میں بھی پیش آرہی ہے۔ جن کے راشن کارڈس pending میں ہیں۔ آپ financial year کے ساتھ ہی راشن کارڈس کے applications کو clear کردیں تو بہتر ہوگا۔ ساتھ ہی ساتھ آسرا پنشن اسکیم استفادہ کیلئے کئی لوگ apply کررہے ہیں مگر ان کو منظوری نہیں مل رہی ہے اور جب آسرا پنشن اسکیم کے introductions کے وقت ریونیو منسٹر صاحب نے میٹنگ کی تھی تو اس میں ہمارا مطالبہ یہ تھا کہ old age پنشن کیلئے 65 سال کی جگہ حد عمر 60 سال کردی جائے تو بہتر ہوگا۔ میں یہ گزارش کرتا ہوں کہ آپ old age پنشن کے لئے جو age limit رکھے ہیں۔ اگر اس کو 65 سال کی جگہ 60 سال کریں گے تو کئی لوگ cover ہوسکتے ہیں۔ ان کے لئے -/1,000 روپے کا پنشن ہے وہ ان کیلئے سہولت بخش ہوگا۔ جب آپ پنشن کی بات کررہے ہیں تو کل ہی یہاں پر بتایا گیا کہ 3 لاکھ پنشنرس کو وقت پر اس لئے پنشن نہیں مل سکا کیوں کے کرنسی نوٹس کی قلت پیدا ہوگئی تھی۔ پنشنرس کو ہر ماہ کے پہلے ہفتہ میں ہر ایک کو پنشن کی رقم disbursed ہوجانا چاہئے۔ وہ چاہے پوسٹ آفس کے ذریعے ہو یا بینکس کے ذریعے ہو۔ Widows and Old Age Pensions, Disabled Pensions اور Single Women آپ جلد سے جلد disbursed کریں تو بہتر رہے گا۔ جاریہ سال میں 1,226 کروڑ روپئے کا بجٹ Minorities Welfare کیلئے دیا گیا ہے اور اس میں اب تک 1,000 کروڑ روپئے کے releases ہوئے ہیں۔ میں یہ گزارش کرتا ہوں کہ 226 کروڑ روپئے جو باقی ہیں اس کو financial year close ہونے سے پہلے release کریں تو مناسب ہوگا۔ دوسری بات یہ ہے کہ ریاستی حکومت لونگ اسکیم کے لئے سبسیڈی component میں 1 لاکھ کو 80% کئے تھے اور 2 لاکھ کو 60% کئے تھے۔ آپ کو ڈیڑھ لاکھ applications مائناریٹیز ویلفیر ڈپارٹمنٹ کے پاس آئے اور ڈیڑھ لاکھ applications میں 5,000 سے 6,000 applicants کو ہی آپ نے امداد دی۔ میں یہ گزارش کروں گا کہ 2015-16 اور 2016-17 کی درخواستوں کو منگوائیں۔ چیرمین صاحب ایک دومنٹ میں اپنی بات ختم کرتا ہوں، 2017-18 میں بھی نہیں منگوائے۔ اس لئے یہ 2 سال سے التوا میں ہیں۔ میں یہ چاہتا ہوں کہ ڈیڑھ لاکھ جو applicants ہیں، ان کو پہلے آپ dispose کریں اور اس کے ساتھ ہی ساتھ فوری طور پر نئے سال سے fresh applications منگوانا شروع کریں۔ چیف منسٹر صاحب نے یہ بھی کہا ہے کہ BCs کے لئے اور جو دوسرے سیکشن ہیں ان کو گورنمنٹ کی طرف 100% سبسیڈی مل رہی ہے انہیں اب بینکوں کو جانے کی ضرورت نہیں پڑرہی ہے۔ تو میں یہ چاہتا ہوں کہ کم سے کم requirement کا جیسے چھوٹے کاروبار والے ہیں ان کو 1 لاکھ روپے کی حد تک سبسیڈی دی جارہی ہے اس میں 80% کی جگہ پر 100% سبسیڈی کی سہولت دیں۔ اگر 80% کی جگہ پر 100% سبسیڈی کے لئے بینکس اس منظوری نہیں دے رہے ہیں اور ان کی منظوری میں ٹال مٹول کررہے ہیں۔ سبسیڈی کو اگر 100% کیا جاتا ہے تو درخواست گزاروں کا مسئلہ کافی حد تک کم ہوجائے گا۔ اس کے علاوہ کل اسمبلی میں ہماری پارٹی کی طرف سے یہ مطالبہ کیا گیا تھا کہ پرانے شہر کے لئے 5,000 کروڑ روپے کے نئے پیکیج کا اعلان کیا جائے اور پچھلی حکومت 2006ء میں آنجہانی وزیر اعلیٰ ڈاکٹر راج شیکھر ریڈی نے پرانے شہر کی ترقی کیلئے 2,025 کروڑ روپے کا اعلان کیا گیا تھا۔ اس میں کئی کام باقی ہیں اور فنڈ کی قلت کی وجہ سے سابق پیکیج مکمل نہیں ہوسکا۔ میں یہ چاہتا ہوں کہ پرانے شہر کے سابقہ کام نامکمل ہیں ان ادھورے کام کو آپ مکمل کیجئے۔ پرانے شہر کے لئے نئے سرے سے 5,000 کروڑ روپے کا اعلان کیجئے۔ چیرمین صاحب conclude کررہا ہوں۔ جو 12% ریزرویشن کا مسئلہ ہے، اس میں یہ کوشش کرنا چاہئے کہ دوسری ریاستوں میں ریزرویشن 50% کی حد سے زیادہ ہورہا ہے، آندھرا پردیش میں کاپوس کو ریزرویشن اعلان ہونے کے بعد وہاں پر بھی 50% کی ترشول کراس ہورہی ہے۔ جو دوسری ریاستوں میں 50% سے زیادہ ہورہا ہے ان کے ساتھ co-ordinate کرکے سنٹرل گورنمنٹ پر دباؤ ڈال سکتے ہیں۔ اور ایک چیز یہ ہے کہ سدھیر کمیشن کا قیام عمل میں لایا گیا تھا اور اس کا extend کیا گیا جس نے اپنی دوسری رپورٹ بھی پیش کی۔ دوسری رپورٹ میں سدھیر کمیشن دیگر سات ریاستوں میں مائناریٹیز کے لئے جہاں پر ریزرویشن زیادہ ہے 50% کے قریب ہے یا اس سے زیادہ ہے اس کا مطالعہ کرے، جس میں کرناٹک، تمل ناڈو، کیرلا، اڑیسہ، چھتیس گڑھ اور مہاراشٹر قابل ذکر ہیں۔ تو میں یہ چاہوں گا کہ سدھیر کمیشن کی جو دوسری رپورٹ ہے اس کو بھی یہاں پر ٹیبل کیجئے۔ شکریہ

12.40 మ.

**శ్రీ పురాణం సతీష్ కుమార్:–** అధ్యక్షా, గౌరవ గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరుగుతున్న చర్చలో పాల్గొనేందుకు అనుమతించినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు, తెలంగాణ ప్రజల బలమైన కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చి, ఆవిధంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు, కులాలకు, మతాలకు, అన్ని సంఘాలకు, ఈరోజు ప్రజలు కోరుకుంటున్న సంక్షేమం, ప్రజల అభ్యుదయం కొరకు తెలంగాణ రాష్ట్రమంతటా జరుగుతున్న అభివృద్ధిని కళ్లకు కట్టినట్లుగా గవర్నర్‌గారు తన ప్రసంగంలో చెప్పడం జరిగింది.

అధ్యక్షా, కెసిఆర్ గారి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఈరోజు ఏ కార్యక్రమం తీసుకున్నా కూడా అందులో మానవతా కోణం ఉంటుంది. కళ్యాణ లక్ష్మీ కార్యక్రమం కావచ్చు, ఆసరా పెన్షన్లు, రైతులకు మరియు చేనేత పనివారలకు ఇస్తున్న చేయూత కావచ్చు, ఈ విధంగా ఏ కార్యక్రమం తీసుకున్నా అందులో మానవతా కోణం, మానవతా దృక్పథం ఇమిడి ఉంటుంది. ఈరోజు కళ్యాణ లక్ష్మీ పథకం క్రింద ఏదో రూ.75,116 లు ఇస్తున్నామని చూడకుండా, దాన్ని ఆర్థిక కోణంలో చూడకుండా మానవతా కోణంలో చూస్తే కెసిఆర్ గారి మానవతా దృక్పథం

ఏమిటో బోధపడుతుంది. పెళ్లీడుకు వచ్చిన ఆడబిడ్డ తల్లిదండ్రులకు భారమై, తల్లిదండ్రులు బాధపడుతూ, పెళ్లి సమయంలో తమ కొడుకును ఒక పది వేల రూపాయలు సహాయం చేయమంటే అతను చేయలేని పరిస్థితుల్లో, ఆ అన్నకు చెల్లెలు మీద ప్రేమ ఉన్నా కూడా అతని భార్య ఒప్పుకోని సందర్భంలో ఇవ్వలేని పరిస్థితి, నానా తంటాలు పడి తండ్రి ఆ అమ్మాయి పెళ్లి చేస్తున్నపుడు పాపం ఆ కొడుక్కి ముఖం చెల్లక చుట్టాల్లాగా వెళ్లి ఆ పెళ్లిలో వెనక వరుసలో కూర్చున్న సందర్భం ఉంది. పెళ్లీడుకు వచ్చిన ఆడబిడ్డ తల్లిదండ్రులకు భారం కాకుండా, ఎవ్వరి సహాయ సహకారాలు లేకుండా, ఆ కుటుంబలో శుభకార్యం జరిగినపుడు, ఆ కుటుంబంలో పెళ్లి సందడి జరిగినపుడు అందరూ కూడా సంతోషంగా కొత్త బట్టలు తొడుక్కొని ఆ శుభ కార్యానికి అటెండ్ కావాలని, అందులో పాల్గొన్న వారు ఎవ్వరూ కూడా నారాజుగా ఉండొద్దని, ఎవ్వరూ అసంతృప్తితో ఉండొద్దని, ఎవ్వరూ కూడా బాధలకు లోనుకావద్దనే ఉద్దేశంతో రూ.75,116లు ఇస్తుండడం వల్ల కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్‌ల ద్వారా సంబురంగా తెలంగాణ రాష్ట్రంలో పెళ్లిళ్లు జరుగుతున్నాయంటే, అందులో కెసిఆర్ గారి మానవతా కోణం రెఫ్లెక్ట్ అవుతుందని మనవి చేస్తున్నాను.

ఆసరా పెన్షన్ల క్రింద నెలకు వెయ్యి రూపాయలు ఇవ్వడం జరుగుతోంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు రూ.75లు ఇస్తే, డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో రూ.200లు ఇస్తే, ఆ రూ.200 లతో ఇద్దరు ముసలి వాళ్లు ఎలా బతుకుతారని ఆలోచించలేదు. కొడుకుకు కానీ, కోడలుకు గానీ ఆ కుటుంబాన్ని పోషించుకోవడమే భారమవుతున్న పరిస్థితి ఉన్నది. వాళ్లకు తల్లిదండ్రులు/అత్త మామల మీద మమకారం లేక కాదు, వాళ్ల కడుపులో బాధ ఉంది, కుటుంబాన్ని పోషించడం భారమైన సందర్భంలో ఆ తల్లిదండ్రులను చూడలేక, ఆ రూ.200లు ఎటూ సరిపోక, ఆ తల్లిదండ్రులను దూరం పెట్టిన మాట వాస్తవం. ఆ వాస్తవాన్ని గమనించిన ముఖ్యమంత్రిగారు రూ.1000 లు చేశారు. అందులో రూ.600 లేదా రూ.700 లు వాళ్ల పోషణకు ఖర్చయితే మిగిలిన రూ.200లు లేదా రూ.300 లు మందులకు పనికి వస్తున్నాయి. దాంతో కొడుకు, కోడలు తల్లిదండ్రులను/అత్తమామలను ప్రేమతో దగ్గరకు తీసుకొని, అ కుటుంబమంతా సంతోషంగా ఉంటోంది. జాయింట్ ఫ్యామిలీ అంతా కలిసికట్టుగా జీవిస్తున్నారంటే అందులో కెసిఆర్ గారి మానవతా కోణం, మానవతా దృక్పథం మనకు అర్థమవుతుంది. ఆయన ఒక గొప్ప మానవతావాది అనే విషయం స్పష్టమవుతోంది. కెసిఆర్ గారు తీసుకున్న ప్రతి పథకంలో ఇది ప్రతిబింబిస్తుందని చెప్పడంలో ఎట్టి సందేహం లేదు.

ఇక వ్యవసాయదారుల విషయానికి వస్తే – రాష్ట్రంలో 87 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. ఆ 87 శాతం ప్రజానీకానికి సహాయం చేయని ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాదని మనవి చేస్తున్నాను. వ్యవసాయం మీద ఆధారపడిన 87 శాతం ప్రజలు/రైతులకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 17 వేల కోట్ల రుణాలుంటే, కొత్త రాష్ట్రంలో పాత అప్పులు లేకుండా, పాత బాధలు లేకుండా, పాత లెక్కలు లేకుండా, కొత్త రాష్ట్రంలో సంతోషంగా రైతులు జీవించాలని రుణాలను మాఫీ చేయడం జరిగింది. ఏ పార్టీ నాయకుడు మైకు పట్టుకున్నా 'రైతే రాజు, దేశానికి పట్టెడు అన్నం పెట్టేవాడు రైతు' అని చెబుతాడు, ఆవిధంగా చెప్పుకున్న పార్టీలను చూశామే కానీ ఆ రైతులను కాపాడిన పార్టీలను, ఆ రైతులను పట్టించుకున్న ప్రభుత్వాలను ఇప్పటి వరకు చూడలేదు. కానీ ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారి సారథ్యంలో రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వం ఇది. రైతు సంక్షేమం కోసం పాటు పడుతున్న ప్రభుత్వం, రైతులు ఆత్మహత్యల బారిన పడకుండా కాపాడుతున్న ఏకైక ప్రభుత్వం టిఆర్‌యస్ పార్టీ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మా సహచర సభ్యులు రామచంద్రరావు గారు నిన్న మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తున్నా కేంద్ర ప్రభుత్వం పేరు ఎక్కడా ఉండడం లేదు, ఎక్కడా ఆ విషయం ప్రస్తావించడం లేదన్నారు. ఈ సందర్భంగా ఒకే ఒక ఉదాహరణ చెబుతాను. రూ.17 వేల కోట్ల రైతుల రుణ మాఫీ విషయంపై గౌరవ ముఖ్యమంత్రిగారు – ప్రధాన మంత్రి మోదీ గారిని అడిగితే ఒక కోటి రూపాయలు కూడా సహాయం చేయలేదు. అదే సందర్భంలో, ఉత్తర ప్రదేశ్‌లో బిజెపి పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో రైతుల రుణ మాఫీ విషయాన్ని పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత, వాళ్లకి రూ.50 వేల కోట్లను గ్రాంటుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. మనకి ఒక కోటి రూపాయలు కూడా ఇవ్వలేదు. బిజెపి అధికారంలో ఉన్న ఉత్తర ప్రదేశ్‌లోని రైతులే రైతులా? తెలంగాణ రాష్ట్ర రైతులు రైతులు కాదా? తెలంగాణ రాష్ట్రం నుండి పన్నుల రూపేణా వెళ్లే మొత్తాలతో కేంద్ర సర్కార్ ఖజానా నిండడం లేదా? అందులో తెలంగాణ రాష్ట్ర ప్రజలు వాటాదారులు కాదా?

మొన్న మనందరమూ కలిసి కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి వచ్చాం. అక్కడ జరుగుతున్న పనులను చూసి అందరూ మెచ్చుకున్నారు. హౌస్ బయట ప్రభుత్వాన్ని మెచ్చుకుంటున్నారు. పెద్ద ఎత్తున సరికొత్త టెక్నాలజీతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలో రెండో ప్రాజెక్టు కావచ్చు. చైనాలో ఈ టెక్నాలజీతో పెద్ద ఎత్తున ప్రాజెక్టు చేపట్టినా అది పూర్తి కాలేదు. మన ప్రాజెక్టు పూర్తయితే అది ప్రపంచంలోనే నెంబర్ వన్ ప్రాజెక్టు అవుతుంది. దక్షిణ తెలంగాణాను సస్యశ్యామలం చేసే ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు. కాళేశ్వరం ప్రాజెక్టును చూడడానికి మొన్న ఎమ్మెల్సీలందరమూ కలిసి వెళ్లినపుడు, ప్రతిపక్షాలన్నీ కూడా మెచ్చుకోవడం జరిగింది. పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు సభలో లేరు. కెసిఆర్ పుట్టిందే కాళేశ్వరం ప్రాజెక్టు కోసం, ఆయన రుణాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ తీర్చుకోలేరని వారు అన్నారు. అటువంటి ప్రాజెక్టులను నిర్మించి రాష్ట్ర రైతాంగానికి సాగు నీరు అందిస్తున్న ప్రభుత్వం టిఆర్‌యస్ పార్టీ ప్రభుత్వం.

గోదావరి, కృష్ణా బేసిన్‌లో మన వాటాను మనం వాడుకునే విధంగా, పొరుగు రాష్ట్రాలతో కయ్యానికి పోకుండా, వాళ్లను ఒప్పించి మెప్పించి మన వాటాను మనం తీసుకొని, రైతాంగానికి సాగు నీరు అందిస్తున్న ప్రభుత్వం ఇది. భూగర్భ జలాల మీద ఆధారపడి వ్యవసాయం చేసుకునే రైతుల కోసం ఉచితంగా విద్యుత్‌ను అందిస్తోంది ప్రభుత్వం. గతంలో కేవలం నాలుగైదు గంటలు ఇచ్చి రైతాంగాన్ని నాశనం చేసిన ప్రభుత్వాలను మనం చూశాం. కానీ ఈరోజు తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం ఫస్ట్ జనవరి నుంచి 24 గంటలు ఉచితంగా ఇచ్చి, రాష్ట్ర రైతాంగాన్ని కాపాడుతున్న ప్రభుత్వం టిఆర్‌యస్ ప్రభుత్వం. రైతులకు కావలసిన సాగు నీరు, ఉచిత కరెంటును ఇస్తున్న ప్రభుత్వం ఇది. ఇక రైతులకు కావలసింది పెట్టుబడి. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని, బ్యాంకుల చుట్టూ తిరగొద్దని, బ్యాంకుల చుట్టూ ఉండే బ్రోకర్లు, దళారీల బారిన పడి మోసపోకుండా కాపాడాలని చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఈ ప్రభుత్వం మానవతా దృక్పథంతో, రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎకరానికి పంటకు రూ.4 వేల చొప్పున సంవత్సరానికి రెండు పంటలకు రూ.8 వేలు పెట్టుబడి క్రింద ఇస్తున్న ప్రభుత్వం టిఆర్‌యస్ పార్టీ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను.

రైతులకు కావలసిన సాగు నీరు, కరెంటు, పెట్టుబడి ఇచ్చిన తర్వాత, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకొన్నది. రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తే ఆత్మహత్యలకు పాల్పడరు, బాధ పడరని, అసంఘటితంగా ఉన్న రైతాంగ వ్యవస్థను సంఘటితపరచడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసి, వాటి ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా ముందుకు వెళుతున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం.

ఒక ప్రణాళికాబద్ధంగా, ఆర్థికంగా ముందుకు పోతున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ప్రజల ఆకాంక్షల మేరకు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర జిఎస్‌డిపి చూస్తే ఈరోజు 8.6 శాతంతో నేషనల్ యావరేజ్ కంటె 1.1 శాతం ఎక్కువగా ఉంది. దీన్ని బట్టి చూస్తే కెసిఆర్ గారి ఆర్థికపరమైన కోణం ఎలా ఉందో ప్రజానీకానికి అర్థమవుతుంది. ఈరోజు జాతీయ తలసరి ఆదాయం రూ.1.03 లక్షలు కాగా, తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.1.54 లక్షలుగా ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

గతంలో రైతులు పండించిన పంటను నిల్వ చేసుకోవడానికి సరిపడ గోదాములు ఉండేవి కావు. నిల్వ చేసుకునే అవకాశం లేక రైతులు తమ పంటను కల్లంలోనే దళారులకు అమ్ముకునే పరిస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు నిల్వ సామర్థ్యం కేవలం 4.17 లక్షల మెట్రిక్ టన్నులుంటే, దాన్ని 18.30 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచి అందుకు అవసరమైన 356 గోడౌన్ల నిర్మాణం చేపట్టింది ఈ ప్రభుత్వం. 356 గోడౌన్లలో ఇప్పటికే 308 గోడౌన్ల నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చింది ప్రభుత్వం టిఆర్‌యస్ ప్రభుత్వం.

ఉద్యమ ప్రస్థానంలో కెసిఆర్ గారు ఒక మాట కూడా చెప్పారు. ఆ ఒక్క మాట ప్రకారమే గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మరుగున పడిన కుల వృత్తులను కాపాడుకుంటామని చెప్పారు. సాంస్కృతిక తెలంగాణ రాష్ట్రంలో 70, 80 సంవత్సరాలుగా వస్తున్న కుల వృత్తులు నాశనమైన సందర్భంలో, తెలంగాణ రాష్ట్రం వస్తే కుల వృత్తులను కాపాడుకుంటామని చెప్పిన దాంట్లో భాగంగా గొల్ల కురుమలు,యాదవులు, ముదిరాజులు, రజకులు, నాయీబ్రాహ్మణులు, ఎంబిసిలు.. వీళ్లందరికీ కూడా సెపరేటుగా బడ్జెటు కేటాయింపులు చేసి, అన్ని కుల వృత్తులను కాపాడుతున్న ప్రభుత్వం ఇది.

ఆనాడు కెసిఆర్ గారు మరొక మాట కూడా చెప్పారు. ఈనాటి తెలంగాణ రాష్ట్రం నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో

తెలంగాణ ప్రాంతం. ఈ తెలంగాణ ప్రాంతానికి పట్టిన సకల దరిద్రాలు పోవాలంటే, ఈ తెలంగాణ ప్రాంతం బాగు పడాలంటే దానికి ఏకైక మార్గం విద్య అనే మాటను చెప్పారు. టిఆర్‌యస్ పార్టీ అధికారంలోకి రాగానే 513 గురుకుల పాఠశాలలను ప్రారంభించి, కార్పోరేటు స్కూల్సుకి ధీటుగా, వాటికంటె మెరుగైన విద్యను ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులకు అందించడం జరుగుతోంది. విద్య, వైద్య విషయాలలో ఈ తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదిలాబాదు జిల్లాకు అంటువ్యాధుల జిల్లా అని పేరుండేది. ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల, వైద్య విధానంలో చోటు చేసుకున్న అవకతవకల వల్ల ఆరోజు ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన మరణాలు సంభవించేవి. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2017-18 వర్షా కాలంలో విష జ్వరాల వల్ల ఒక్కటంటే ఒక్కటి కూడా మరణం రిపోర్టు కాలేదంటే వైద్యం పట్ల ఈ తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందని మనవి చేస్తున్నాను.

1.00 మ. విద్యుత్ రంగానికి సంబంధించి, గతంలో కెసిఆర్ గారు ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు ప్రజలతో ధైర్యంగా 'నాకు రెండు సంవత్సరాల కాల వ్యవధి మీరు ఇవ్వండి, మీకు రెప్పపాటు కూడా కరెంటు పోకుండా నిరంతర విద్యుత్ ఇచ్చే బాధ్యతను నేను తీసుకుంటాను' అని ఆరోజు ఎన్నికల ప్రచార సభలలో చెప్పారు. కానీ, రెండు సంవత్సరాల కాల వ్యవధిని కూడా వారు తీసుకోకుండా కేవలం 6 మాసాల వ్యవధిలోనే డొమెస్టిక్ కరెంటుని నిరంతరాయంగా ఇచ్చిన ముఖ్యమంత్రి, మన కె.సి.ఆర్. గారు. ఈ విషయాలనే గవర్నరు గారి ప్రసంగంలో ప్రస్తావించడం జరిగింది.

ప్రధాన ప్రతిపక్షం వారు నిరాశ, నిస్పృహలో ఉన్నారు. ప్రజలు రాక వాళ్ళ బస్సు యాత్ర విఫలమైతే, ఆ కోపమంతా తీసుకువచ్చి గవర్నరు గారి మీద చూపించడం అత్తమీద కోపం దుత్త మీద చూపినట్లుగా ఉంది. వాళ్ళ బస్సు యాత్ర సఫలం కావాలంటే, ఆ బస్సు యాత్రలో పాల్గొనే నాయకులపై ప్రజలకు నమ్మకం ఉండాలి. 60 సంవత్సరాలుగా మీకు(కాంగ్రెస్ పార్టీ) అధికారమిస్తే, ప్రజల గురించి పట్టించుకోలేదు, ఈ ప్రాంత అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. ఇవాళ బస్సు యాత్రలు చేపడుతూ ప్రజలలోకి వచ్చి మళ్ళీ మాకు అధికారమివ్వండి, మేము అది చేస్తాం, ఇది చేస్తామని చెబితే నమ్మడానికి వీలు లేక ప్రజలు రాలేదు.

బస్సు యాత్రలు విఫలమైన వారికి అసెంబ్లీలో చర్చించేందుకు తగిన అంశాలేమీ లేక, అసెంబ్లీలో కూర్చున్నా కూడా ప్రయోజనం లేదనుకొని, చేసిన పనుల గురించి ప్రభుత్వం చెప్తుంటే దానిని ఎండార్స్ చేయవలసి వస్తుందని భావించిన వారు, అసెంబ్లీ నుండి తప్పించుకునేందుకై గవర్నరు గారిపైన అరాచకంగా.., అధ్యక్షా, వారు వాడిన ఆ పదాలను ఈ సభ లోపల వాడకూడదు. వాళ్ళు అరాచకంగా సభలో గవర్నరు గారి పైన దాడి చేయడాన్ని ఈ శాసన పరిషత్తు సభ్యులందరము ఖండిస్తున్నామని సభాముఖంగా తమరికి మనవి చేస్తున్నాం.

అధ్యక్షా, ఇవాళ ఢిల్లీ సర్కారు కూడా మన రాష్ట్రానికి సహాయం చేయడం లేదు. విభజన చట్టంలోపల పేర్కొన్నటువంటి హైకోర్టు విభజన గానీ, నియోజక వర్గాల పెంపు అంశం గానీ అమలు చేయడం లేదు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే మనస్తత్వం భారతీయ జనతా పార్టీ నేతలకు లేదు. మీరు(కాంగ్రెస్ పార్టీ) పోయి భారతీయ జనతా పార్టీని 'ఎందుకు మీకు మా రాష్ట్రం పట్ల సవతి తల్లి ప్రేమ ఉంది, మీరు ఎందుకు మా రాష్ట్ర అభివృద్ధి కోసం దోహద పడడం లేదు' అని అడగాలి.

సహచర సోదరుడు నిన్న మాట్లాడుతూ, 'ఇది ప్రామిసెస్ గవర్నమెంటు, పెర్ఫార్మెన్స్ గవర్నమెంటు కాదు' అని అన్నారు. అధ్యక్షా, ముమ్మాటికీ this Government is not only promises oriented, but also performance oriented Government.

అధికారంలోకి వచ్చిన తరువాత దేశ భవిష్యత్తుకు పాటు పడవలసిన ఢిల్లీ సర్కార్ కేవలం మాటలు చెప్పుకుంటూ, రాజకీయాల కోసం, రాజకీయ లక్ష్యాల కోసం వాళ్ళను ప్రశ్నించిన వారిపై కేసులు పెడతామని బెదిరించడం, జైళ్ళకు పంపించేట్లుగా అధికారం చెలాయిస్తున్నారు. కేవలం దేశంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలన్నీ కూడా మాకు బానిసలుగా ఉండాలి, మా చేతి కింద ఉండాలి అనేటువంటి మనస్తత్వంతో ఢిల్లీ సర్కార్ ముందుకు పోతున్నది.

(బెల్)

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:-** త్వరగా ముగించండి.

**శ్రీ పురాణం సతీష్ కుమార్:-** ఇవాళ ఆ సర్కారుని నిలదీయవలసినటువంటి బాధ్యత ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఉండాలని, ఆ మనస్తత్వం కలగాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. జై తెలంగాణ, జై భారత్.

**శ్రీ ఎన్. రామచంద్రరావుః-** (మైకు లేకుండా) అధ్యక్షా, క్లారిఫికేషన్ ఇవ్వాలి. నాకు అవకాశమివ్వండి.

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః-** నిన్న మీరు మాట్లాడినప్పుడు కూడా వారు మాట్లాడతామంటే మాట్లాడవద్దన్నాం. ఎవరి అభిప్రాయాలను వారు చెప్పుకున్నారు.

**శ్రీ ఎన్. రామచంద్ర రావుః-** (మైకు లేకుండా) అధ్యక్షా, గౌరవ సభ్యుల అభిప్రాయం రికార్డులోకి పోయింది కాబట్టి, చిన్న క్లారిఫికేషన్ ఇవ్వవలసి ఉంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి రూ.50,000/-కోట్లు ఇచ్చారని చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వానికి రూ.50,000/- కోట్లు రుణమాఫీ కోసం ఇవ్వలేదు. ఆ రాష్ట్రానికి రావలసిన వాటాను ఇచ్చారు. ఆ విధంగా అన్ని రాష్ట్రాలకూ ఇస్తున్నారు. రుణమాఫీ అనేది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశం. ఎక్కడా కూడా ఏ రాష్ట్రానికీ కేంద్ర ప్రభుత్వం రుణమాఫీ కొరకు ప్రత్యేకంగా నిధులివ్వలేదు. మరొక్క విషయం అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం (భారతీయ జనతా పార్టీ) జైలుకు పంపించిందని అన్నారు. ప్రశ్నిస్తున్నందుకు జైలుకి పంపిస్తోంది కేంద్ర ప్రభుత్వమా? లేక రాష్ట్ర ప్రభుత్వమా?

(బెల్)

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః-** మీరు దయచేసి కూర్చోండి.

**శ్రీ పురాణం సతీష్ కుమార్ః-** అధ్యక్షా, జైలుకి పంపించారు అని నేను అనడం లేదు. ఆ విధంగా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని అంటున్నాను.

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః-** దయచేసి ఇద్దరు సభ్యులూ కూర్చోండి. కాటేపల్లి జనార్ధన్ రెడ్డి గారూ, మీరు మాట్లాడండి.

**శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డిః-** అధ్యక్షా, ఉభయ సభలనుద్దేశించి గవర్నరు గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశం కల్పించినందుకు ప్రప్రథమంగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మన నీళ్ళు, మన నిధులు, మన నియామకాలు అనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుదనే లక్ష్యంతో మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత, ఆ లక్ష్యం సార్ధకత చెందింది అనడానికి దర్పణం పట్టే విధంగా గవర్నరు గారి ప్రసంగం ఉందని నేను తెలియజేస్తున్నాను. గతంలో తెలంగాణ రాక ముందున్న పరిస్థితులతో ప్రస్తుత పరిస్థితలను బేరీజు వేసుకుంటూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం వలన తెలంగాణ ప్రజలకు లాభం కలిగిందా, లేదా నష్టం కలిగిందా అనే ఆలోచన చేయవలసిన అవసరముంది.

ఆర్థికపరంగా చూసుకున్నట్లయితే, మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మన రాష్ట్ర జి.ఎస్.డి.పి. 4 శాతంగా ఉంటే, జాతీయ జి.డి.పి. 5.9 శాతంగా ఉండేది. అంటే రెండు శాతం వెనకబడి ఉన్న జి.ఎస్.డి.పి.ని జాతీయ జి.డి.పి. కన్నా 1 శాతం అధికంగా ఉండే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిని సాధించింది. అంటే, మన తెలంగాణ రాష్ట్ర సాధన సార్ధకత చెందిందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ అని తమరికి తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈరోజు ప్రతి తెలంగాణ పౌరుని యొక్క తలసరి ఆదాయం రూ.1.54 లక్షలుగా ఉంది.

ఈనాడు గౌరవ ముఖ్యమంత్రిగారి యొక్క ఆలోచన ఒక్కటే. ప్రతి కుటుంబము, ప్రతి వర్గము, ప్రతి కులము బాగు పడ్డప్పుడు మాత్రమే బంగారు తెలంగాణ సాధ్యమవుతుంది. అదే ఉద్దేశంతో ఇటు సంక్షేమ కార్యక్రమాలు, అటు అభివృద్ధి కార్యక్రమాలు ఒక బండికి రెండు చక్రాల మాదిరి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళే విధంగా వారి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలియజేస్తున్నాను.

మన తెలంగాణ రాష్ట్రం ముఖ్యంగా 80 శాతం వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. కనుక, వ్యవసాయ పరంగా జరిగిన అభివృద్ధిని గతంతో పోల్చి చూసుకున్నట్లైతే తెలుస్తుంది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో పడక పడక వర్షాలు పడితే, సాగు చేసుకున్న తరువాత విత్తనాల గురించి కాళ్ళకున్న చెప్పులను లైన్లలో పెట్టి, కాళ్ళకు చెప్పులు లేకుండా కొన్ని రోజుల పాటు తిరిగినటువంటి సందర్భాలున్నాయి. విత్తనాలు దొరికి, నాట్లు వేసిన తరువాత, సకాలంలో ఎరువులు వేసేందుకు ఎరువుల గురించి కొట్లాడిన సందర్భాలున్నాయి. ఆ తరువాత నాణ్యమైన విద్యుత్ సరఫరా లేక రైతులు ఇబ్బందులు పడిన పరిస్థితి ఆనాడు ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినా, నకిలీ ఎరువులు అమ్మినా వారి మీద పి.డి.యాక్టు అమలు చేసి దోషులను శిక్షించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో, రైతులందరికీ సకాలంలో మంచి విత్తనాలు, ఎరువులు అందుబాటులోకి వచ్చాయని తెలియజేస్తున్నాను.

గతంలో రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడడం జరిగింది. సుదీర్ఘ కాలం పాటు రైతులకు మేలు కలిగేవిధంగా, ఇరిగేషన్ పరంగా గానీ, ఇతర కార్యక్రమాలలో ఆరోజుల్లో

రైతులకు సహకారం అందక పోవడం వల్లనే, గత ప్రభుత్వాలు ముందు చూపుతో చర్యలు తీసుకోకపోవడం వల్లనే రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత అటువంటి పరిస్థితుల నుండి రైతులను వెంటనే బయటకు తీసుకువచ్చేందుకు ఎన్నో సంక్షేమ, సాగునీరు కార్యక్రమాల ద్వారా రైతు కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

గతంలో రుణాల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేది. ఆ బ్యాంకుల నుండి రుణాలు రాక, సహకార సంఘాలు సమయానికి డబ్బులు అందించలేక, వ్యవసాయం చేసుకోలేక ఇబ్బందులు పడినటువంటి పరిస్థితులు ఉండేవి. రైతే రాజుగా భావించే విధంగా ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు రైతుల కొరకు ఎన్నో కార్యక్రమాలను చేపట్టి, వారికి కావలసిన వ్యవసాయ పనిముట్లను సబ్సిడీలో అందించడమే కాకుండా, ప్రతి రైతుకి రానున్న ఆర్థిక సంవత్సరం నుండి ఎకరాకు రూ.8000/-ల చొప్పున అడ్వాన్స్ పెట్టుబడి అందించే కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. వ్యవసాయ రంగంలో అన్ని కులాల వారుంటారు, అన్ని మతాల వారుంటారు, అన్ని వర్గాల వారుంటారు. వారందరి అభివృద్ధిని కాంక్షిస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారు చేపట్టిన చర్యలను అభినందించవలసిన అవసరముంది. గొర్రెల పెంపకంతో యాదవులకు, చేపల పంపిణీతో బెస్త, ముదిరాజ్ కులాలకు లాభం కలిగే విధంగా ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం ద్వారా, అందరు ప్రజలు బాగుపడినప్పుడు మాత్రమే బంగారు తెలంగాణ రాష్ట్ర సాధన జరుగుతుందనే విషయాన్ని మన ముందుంచారు.

అధ్యక్షా, గత ప్రభుత్వాలు అప్పుడే ప్రాజెక్టులను చేపట్టినట్లయితే తెలంగాణ ప్రాంత రైతులకు ఇంతగా అన్యాయం జరిగి ఉండేది కాదు. అందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 23 భారీ నీటి పారుదల ప్రాజెక్టులను, 13 మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి కోటి ఎకరాల ఆయకట్టుకు నీళ్ళందించే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారు. అదే విధంగా మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా పూడుకుపోయిన చెరువులన్నింటినీ కూడా గంగాళాలుగా మార్చి, వాటర్ లెవల్‌ను పెంచడం ద్వారా రైతుల్లో విశ్వాసం కలిగించే విధంగా నీటిపారుదల శాఖామాత్యులు శ్రీ తన్నీరు హరీశ్ రావు గారు కూడా ఒక మిషన్‌లాగా పనిచేస్తున్నారు.

ఏది ఏమైనప్పటికీ, గతంలో ఉన్న పరిస్థితులకంటే ఈరోజు పరిస్థితులు చాలా మెరుగుపడ్డాయి. ఈ విషయమై ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరముంది. ఎందుకంటే, ఏమైనా ఒకటే సారి చేసే కార్యక్రమాలు కావు. తెలంగాణ రాష్ట్రంతోపాటు కె.సి.ఆర్. గారికి అల్లా ఉద్దీన్ అద్భుత దీపం కూడా ఇచ్చి ఉన్నట్లైతే, ఒకటే రోజులో మార్పు తీసుకుని వచ్చే వారు. కానీ, అలాంటి పరిస్థితి కాదు కనుక, దీర్ఘకాలం పాటు కార్యక్రమాలను చేపట్టే భాగంలో తెలంగాణ ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా వారు చేపడుతున్న కార్యక్రమాలను అభినందించవలసిన అవసరముంది.

గతంలో ఇదే సభలో మీరూ ఉన్నారు, మేమూ ఉన్నాము. తెలంగాణ రాష్ట్రం గురించి ఆరోజు రెండు వర్గాలుగా విడిపోయి కొట్లాడినటువంటి పరిస్థితి ఉంది. గతంలో రైతులకు పగలు కొన్ని గంటలు, రాత్రిపూట కొన్ని గంటలు కరెంటు ఇచ్చేవారు. రాత్రి పూట కరెంటు ఇచ్చినప్పుడు చేను దగ్గరకు వెళ్ళిన రైతుల్లో కొందరు పాము కాటుకు గురై చనిపోయిన సందర్భాలు కూడా ఆనాడు ఉన్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే, తెలంగాణ చీకటి రాష్ట్రం అవుతుందని ఆనాటి నాయకులన్నారు.

కానీ, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు గౌరవ విద్యుత్ శాఖామాత్యులు గారు చీకటి అనేదే లేని రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దినందుకు ప్రతి ఒక్కరమూ వారిని అభిందించాలి.

(బల్లలు చరచడం ద్వారా గౌరవ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.)

ఈరోజు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందించే విధంగా చర్యలు చేపట్టినందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. అంతే కాదు, భవిష్యత్తులో 12,931 మెగా వాట్ల విద్యుత్తుని ఉత్పత్తి చేసి, విద్యుత్ మిగులు రాష్ట్రంగా మన తెలంగాణ రాష్ట్రాన్ని రూపొందించే విధంగా ప్రయత్నం చేస్తున్నందుకు వారిని అభినందించాలి.

అధ్యక్షా, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం వ్యవసాయ పరంగానే కాదు, అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందాలి. ప్రపంచ పారిశ్రామికవేత్తలంతా మన తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నటువంటి విషయాన్ని మనమంతా గమనించవలసిన అవసరముంది. టిఎస్-ఐపాస్ ద్వారా ఎవ్వరు ఏ పరిశ్రమను నెలకొల్పుతామన్నా, ఆ పరిశ్రమకు 15 రోజుల్లోగా అన్ని పారిశ్రామిక అనుమతులు లభించే విధంగా ఎలాంటి అవినీతికి అస్కారం లేకుండా పారదర్శకంగా ఒక కార్యక్రమాన్ని రూపొందించి, ప్రపంచ పారిశ్రామికవేత్తలందరినీ మన

తెలంగాణ రాష్ట్రం ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నందుకు ముఖ్యమంత్రి గారిని, ఆ శాఖామాత్యులు కె.టి.ఆర్. గారిని కూడా అభినందిస్తున్నాను.

చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు గతంలో ఉండేవి. 'నేతన్నకు చేయూత' పథకం క్రింద పొదుపు నిధిలో రాష్ట్ర ప్రభుత్వ వాటాను 8 శాతం నుండి 16 శాతానికి పెంచి, వారిలో ఒక మానసిక స్థైర్యాన్ని కలిగించే విధంగా చర్యలు తీసుకున్న విషయాన్ని సభకు తెలియజేస్తున్నాను.

ఐ.టి. రంగాన్ని ఒక్క హైదరాబాద్ నగరమే కాకుండా రాష్ట్రంలోని మిగతా పట్టణాలకు కూడా విస్తరింపజేసి, అక్కడ ఉన్న ఐ.టి. నిపుణులకు అందరికీ అవకాశం కల్పించే విధంగా, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ వంటి ద్వితీయ శ్రేణి పట్టణాలలో కూడా ఐ.టి. ఇంక్యుబేషన్ కేంద్రాలను నెలకొల్పే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని సభకు తెలియజేస్తున్నాను.

1970 కి.మీ. పొడవైన రోడ్లను వేయడం ద్వారా అన్ని మండల కేంద్రాలను, అన్ని జిల్లా ప్రధాన కార్యస్థానాలకు అనుసంధాన పరిచే దిశలో కృషి చేయడంతోపాటు, 45 శాతం ప్రజలు నివసిస్తున్న పట్టణాలను అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చి ఆదర్శవంతమైన పట్టణాలుగా చేయడంలోనూ, హైదరాబాదు నగరాన్ని ఒక గ్లోబల్ సిటీగా రూపొందించేందుకు చర్యలు చేపడుతున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను.

విద్య మరియు వైద్యం అనేటువంటి రెండు ముఖ్యమైన వ్యవస్థలలో వైద్య రంగానికి సంబంధించి చేపడుతున్న కార్యక్రమాలలో, కె.సి.ఆర్. కిట్ కార్యక్రమం ద్వారా మగ శిశువుకు రూ.12,000/-లు, ఆడ శిశువుకు రూ.13,000/-ల విలువైన బ్రాండెడ్ వస్తువులను అందించడం జరుగుతోంది. ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆసుపత్రుల్లో ఎంతో కీలకమైన ఆపరేషన్లను కూడా సమగ్రంగా నిర్వహించే స్థితిలో అందరికీ మెరుగైన వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులు దశాబ్దాల కాలంగా ఎదురు చూస్తున్నటువంటి అంశం, ఉచిత వైద్యం. నేను ఉపాధ్యాయుల ప్రతినిధిగా ఉన్నాను. 'అయ్యా, మాకు కూడా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి ఈ.హెచ్.ఎస్. స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేయమని' గతంలో ఎన్నో ప్రభుత్వాలకు మొరపెట్టుకున్నప్పటికీ ఏ ప్రభుత్వమూ ముందుకు రాలేదు. తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు, తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్రతోపాటు, జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమైనదిగా పేర్కొంటూ, వారందరికీ ఈ.హెచ్.ఎస్. స్కీమ్ వర్తించే విధంగా, ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా, ఏ కార్పొరేట్ ఆసుపత్రిలో ఎంత ఖర్చైనా ప్రభుత్వమే భరించే విధంగా ఆరోగ్య పథకాన్ని రూపకల్పన చేసిన విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

గతంలో ఎవరైన ఉద్యోగులకు గానీ, ఉపాధ్యాయులకు గానీ, వారి మీద ఆధారపడి ఉన్న వారికి గానీ ఏదైనా ఆరోగ్య పరమైన ఇబ్బంది ఏర్పడితే, అప్పో-సొప్పో చేసి ఎన్ని లక్షలు ఖర్చయినా పెట్టుకొని చికిత్స చేయించుకునే వారు. రీ-ఇంబర్స్‌మెంట్ క్రింద రూ.2.00లక్షలకు మాత్రమే పరిమితి ఉండేది. కానీ, ఇప్పుడు ఎన్ని లక్షలు ఖర్చయినా ఒక్క రూపాయి పేమెంట్ కూడా చేయకుండా ప్రభుత్వమే భరించే విధంగా ఈ.హెచ్.ఎస్. స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేసినందుకు, నిజంగా ఒక ఉపాధ్యాయ ప్రతినిధిగా, ఉద్యోగ ప్రతినిధిగా గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఆరోగ్య శాఖామాత్యులు గారికీ నా ధన్యవాదాలు. ఆ విధంగా వైద్య పరంగా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతోంది.

విద్యాపరంగా చూసినట్లైతే, ఈరోజు 517 రెసిడెన్షియల్ పాఠశాలలను క్రొత్తగా నెలకొల్పడం జరిగింది. ఇప్పటికే పాఠశాలలు ఉండగా, మళ్ళీ రెసిడెన్షియల్ పాఠశాలలెందుకని కొంతమంది అంటుండవచ్చు. నేను కూడా గతంలో ఒక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న సమయంలో, మా పాఠశాలలో చదువుతున్న పిల్లల యొక్కస్థితిగతులను సర్వే చేయించడం జరిగింది. మా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే 80 శాతం మంది విద్యార్థుల కుటుంబాలు కేవలం ఒకే గదిలో సంసారం చేసే పరిస్థితిల్లో ఉన్నవారని తెలిసింది. ఒకే గదిలో సంసారం చేసే పరిస్థితిలో ఉండే కుటుంబాలలో చిన్నారుల విద్య ఏ విధంగా నడుస్తుంది? వారి విద్యాభ్యాసం ఏ విధంగా జరుగుతుంది? ఇటువంటి విషయాలను ఆలోచించి, అలాంటి విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దాలి, వారికి ఒక ప్రశాంతమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతోనే గౌరవ ముఖ్యమంత్రి గారు, 517 మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, బిసి గురుకులాలను నెలకొల్పి వారిలో ఒక ఆత్మవిశ్వాసం ఏర్పడే విధంగా వారి కొరకు కృషి చేసిన విషయాన్ని సభకు తెలియజేస్తున్నాను.

ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే, విద్యాపరంగా అభివృద్ధి చెందినప్పుడే అది సాధ్యమవుతుందనే ఉద్దేశంతో,

చదువుకోలేని పరిస్థితుల్లో ఉన్న వారు కూడా విదేశాలకు వెళ్ళి చదువుకునే విధంగా వారిని ప్రోత్సహిస్తున్నందుకు, అదే విధంగా సాంఘిక సంక్షేమ పాఠశాలలను చూస్తే, అవి కార్పోరేట్ స్కూళ్ళను తలదన్నే విధంగా ఈరోజు అన్ని హంగులతో వారికి విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందనే విషయాన్ని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఇవి అభివృద్ధి కార్యక్రమాల గురించిన వివరాలు.

1.20 మ. అధ్యక్షా, సంక్షేమ పథకాల విషయానికి వస్తే, వృద్ధులకు, దివ్యాంగులకు, బీడీ కార్మికులకు పింఛన్లు అందించి వారిలో ఒక నమ్మకాన్ని కలిగించింది ఈ ప్రభుత్వం. ఎందుకంటే, ప్రతి వ్యక్తి సుఖంగా జీవించాలనే లక్ష్యంతో చేస్తున్న విషయాన్ని అభినందించక తప్పదు. మహిళా భద్రతా విషయంలో కూడా ప్రభుత్వం షీ–టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారికి మహిళల మీద ఉన్నటువంటి అభిమానంతో మహిళా ఉద్యోగులకు 90 రోజుల చైల్డ్ కేర్ లీవ్‌ను ప్రప్రథమంగా మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. తెలుగు మహాసభలతో మన రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసే విధంగా ఘనంగా నిర్వహించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి ఎప్పుడూ లేని విధంగా గత పిఆర్‌సిలో 43 శాతం ఫిట్‌మెంట్‌ని అందించారు. అదేవిధంగా ఎప్పుడూ లేని విధంగా 18 నెలల ఎరియర్స్‌ని నగదు రూపంలో చెల్లిస్తున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వం. ఏదేమైనా ఉపాధ్యాయ, ఉద్యోగులు కొత్త పిఆర్‌సి గురించి ఎదురు చూస్తున్నారు. జూలై 1, 2018 నుండి కొత్త పిఆర్‌సి రావాల్సిన అవసరముంది. కనుక, సత్వరమే పిఆర్‌సి కమీషన్‌ను ఏర్పాటు చేసి గతంలో ఎన్నడూ లేని విధంగా సమయానికే అంటే, జూలై 1, 2018 నుండే కొత్త పిఆర్‌సి అందే విధంగా చర్యలు చేపట్టాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అదేవిధంగా ఉద్యోగుల్లో ఉన్నటువంటి అభద్రతా భావాన్ని తొలగించే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం ఈ నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం సాధించిన విజయాలకు దర్పణంగా ఉందని తెలియజేస్తూ, గవర్నర్ గారి ప్రసంగాన్ని సమర్థిస్తూ ఈ అవకాశాన్ని కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

جناب فاروق حسین(Janab Farooq Hussain): چیرمین صاحب شکریہ' میں عزت مآب گورنر صاحب کا شکریہ ادا کرتا ہوں جنہوں نے ہمارے ہردلعزیز چیف منسٹر جناب کے سی آر صاحب کی زیر قیادت ٹی آر ایس حکومت کی جانب سے نئی ریاست تلنگانہ میں کئے گئے ترقیاتی کام اور مختلف فلاحی اسکیمات کی ستائش کی۔ زراعت' آئی ٹی وصنعت اور آبپاشی کے میدان میں ہماری حکومت کے خدمات کا پورے ملک نے اعتراف کیا ان تینوں سیکٹرس میں ہمیں ایوارڈس بھی ملے ہیں۔ تلنگانہ جواب ملک میں اپنی ایک علحدہ شناخت بنائی ہے تیزی کے ساتھ ترقی کرنے والی ریاستوں میں شامل ہوگئی ہے۔ ریاست تلنگانہ کی ہمہ جہت ترقی اور کے سی آر صاحب کی قیادت میں زیر عمل اسکیمات کے مشاہدے اور اس پر عمل کیلئے ملک کی دوسری ریاستیں اپنی توجہ مرکوز کررہی ہیں۔ مجھے تلنگانہ کے شہری اور مقننہ ادارہ کے رکن ہونے کی حیثیت سے اس لئے بھی فخر ہے کہ ہماری ریاست میں اہم شعبوں' (1) زراعت (2) صنعت اور (3) آبپاشی میں تیز رفتار اور مثالی ترقی ہورہی ہے۔ چیرمین صاحب زراعت اور اس سے ملحقہ سرگرمیاں عصری ٹکنالوجی کے ساتھ جاری ہیں جس کے مثبت نتائج برآمد ہورہے ہیں۔ قابل لحاظ حد تک فصلیں پیدا ہورہی ہیں جس سے کسان برادری خوش ہے جب کسان خوش رہیں گے تو پورا نظام کنٹرول میں رہے گا۔ آبپاشی اسکیم کے ذریعہ گوداوری اور کرشنا کے دریاؤں سے دستیاب پانی کے جامع استفادہ کا خاکہ تیار کیا گیا ہے۔ ریاست میں 23 بڑے اور 13 میڈیم پروجیکٹ شروع کئے گئے ہیں۔ تا حال 16.64 ایکٹرنئی زمین کی آب یاری ہوگی۔ مشن کاکتیہ کے ذریعہ تالابوں کی جدید کاری کا ایک مثالی کارنامہ انجام دیا گیا جس سے تالابوں کو قبضوں سے بچانے میں جہاں ایک طرف مدد ملے گی وہیں ماہی گیروں کو مچھلیوں کے افزائش کے ذریعہ روزگار کا موقع بھی ملے گا۔ اسی طرح مشن بھگیرتا کے ذریعہ گھر گھر نلوں کے ذریعہ صاف وشفاف پانی کی سربراہی سے پینے کے پانی کا مسئلہ پوری طرح سے حل ہوجائے گا۔ چیرمین صاحب میں چیف منسٹر صاحب کو مبارکباد دیتا ہوں کہ انہوں نے ریاست میں زمینات کے ریکارڈ کو صحیح کرنے کا جو بیڑا اٹھایا ہے یہ ایک تاریخی اقدام ہے جس کی 100 سال کی تاریخ میں مثال نہیں ملتی۔ مختلف طبقات کی فلاح و بہبود کیلئے ریاست میں جو فلاحی اسکیمات روبہ عمل ہیں اس سے ہر ایک طبقہ خوش ہے جس کے ثمرات انہیں مل رہے ہیں۔ آئی ٹی اور صنعتوں کے قیام کیلئے بھی پوری دنیا تلنگانہ پر نظر لگائی بیٹھی ہے صنعت کارو سرمایہ دار ریاست کا رخ کررہے ہیں۔ یہ سب آئی پاس جیسی اختراعی اسکیم کی وجہ سے ہورہا ہے جنھیں صنعتوں کی منظوریوں میں جو سہولتیں مل رہی ہیں اس کی پورے ملک میں مثال نہیں ملتی۔ دھنگر طبقہ کیلئے بڑے پیانے پر بھیڑوں کی تقسیم کی اسکیم شروع کی گئی تا کہ انہیں ان کے موروثی پیشہ سے وابستہ کرتے ہوئے روزگار سے جوڑا جائے۔ اس اسکیم کو اچھی خاصی مقبولیت مل رہی ہے۔ تعلیم کے شعبہ کو مستحکم کرنے کیلئے حکومت سنجیدگی کے ساتھ عمل کررہی ہے۔ ایس سیز' ایس ٹیز' بی سیز اور میناریٹیز کیلئے 517 اقامتی اسکولس قائم کئے گئے ہیں۔ جہاں انہیں قیام وطعام' یونیفارم اور دوسری کئی ایک معیاری سہولتیں دی جارہی ہیں۔ چیرمین صاحب میں چیف منسٹر صاحب کا شکریہ ادا کرتا ہوں جنہوں نے حاملہ خواتین کی زچگیوں کیلئے سرکاری دواخانوں میں نہ صرف خاطر خواہ سہولتیں فراہم کی ہیں بلکہ زچگی کے بعد نوزائیدہ کیلئے تمام ضروریات کے سامان معہ مچھردان 12 اور 13 ہزار روپئے دیئے جارہے ہیں۔ ریاست کے اہم شہروں کے سرکاری دواخانوں میں کڈنی ( گردے ) کے مریضوں کے ڈیلاسیس کا انتظام بھی کیا گیا ہے۔ جس سے مریضوں کو مالی اور دوسری قسم کی سہولتیں مل رہی ہیں۔ آسرا پنشن کے ذریعہ لاکھوں غریب و مستحق شہریوں کو مدد مل رہی ہے۔ اردو کو ریاست میں دوسری سرکاری زبان کا درجہ دیا گیا اس زبان کے فروغ کیلئے بھی اقدامات کئے جارہے ہیں جس کی ترقی کی زندہ مثال بروقت 66 مترجمین کے تقرر کے اعلان سے ملتی ہے۔ چیرمین صاحب اور بہت ساری چیزیں ہیں لیکن اتنا وقت نہیں کہ اس کا احاطہ کیا جائے۔ میں نے صرف چند اہم چیزوں پر ہی اظہار خیال کیا ہے۔ انشاءاللہ بجٹ کے موقع پر مختلف اسکیمات پر روشنی ڈالوں گا اور عوام و ریاست کے تعلق سے چیف منسٹر صاحب کی دلچسپی کا تفصیل سے احاطہ کروں گا۔

మొన్న గవర్నర్ గారి ప్రసంగంపై ఎవరైతే కాగితాలు గానీ, హెడ్‌ఫోన్స్ గానీ విసిరిన సంఘటన ఏదైతే ఉన్నదో, అలాగే ఛైర్మన్ గారికి హెడ్‌ఫోన్స్ తగిలినటువంటి సంఘటనను మనందరం గమనించడం జరిగింది. కాబట్టి, అటువంటి సంఘటన గతంలో ఎప్పుడూ తెలంగాణలో గానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గానీ ఇటువంటి సంఘటనలు జరగలేదు, జరగకూడదు. రాజకీయాల్లో హింస అనేది లేదు. కాబట్టి, కాంగ్రెస్ వాళ్లు ఏదైతే వారి ఉనికిని కాపాడుకోవాలనే చర్య చేశారో దానిని యావత్ తెలంగాణ ప్రజలు ఖండిస్తున్నారు. నాకు మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. జై తెలంగాణ, జై భారత్.

మిస్టర్ ఛైర్మన్ : భోజన విరామం కొరకు సభను అరగంట పాటు వాయిదా వేయడమైనది.

( గం.1.29నిమిషాలకు భోజన విరామం కొరకు సభను వాయిదా పడింది)

4.00 సా. (భోజన విరామానంతరం సభ తిరిగి మ. 4.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రభుత్వ సమాధానం

**మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్:–** గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ జరిగిన చర్చకు ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరి గారు సమాధానం ఇస్తారు.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గారు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ప్రతిపాదించిన ధన్యవాద తీర్మానంపై చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. దానికి సమాధానంగా గౌరవ ముఖ్యమంత్రి గారు తరఫున సమాధానం చెప్పే అవకాశం నాకు లభించినందుకు నేను దీనిని అదృష్టంగా భావిస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో గౌరవ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, శ్రీ నారదాసు లక్ష్మణ రావు, శ్రీ ఎస్. రామచంద్ర రావు, శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు, శ్రీ సయ్యద్ అమినుల్ హసన్ జాఫ్రీ, శ్రీ పురాణం సతీష్‌కుమార్, శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, శ్రీ ఫారూఖ్ హుసేన్ గార్లు వారి యొక్క అభిప్రాయాలను, సూచనలను సభ దృష్టికి తీసుకురావడం జరిగింది.

ధన్యవాద తీర్మానానికి సమాధానం చెప్పే ముందు 12.03.2018 నాడు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ గారు చేసిన ప్రసంగం సందర్భంగా జరిగిన సంఘటన పట్ల విచారం వ్యక్తం చేస్తున్నాను. ఆనాడు జరిగిన ఉభయ సభల బిఏసి సమావేశాలలో కూడా ఆ దురదృష్టకర సంఘటనను ఖండించడం జరిగింది. దానిపై మనం చర్యలు కూడా తీసుకోవడం జరిగింది. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ వ్యవస్థలు, పాలనా వ్యవస్థలలో 130 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్నదని చెప్పుకునే రాజకీయ పార్టీ, ఈ దేశానికి స్వాతంత్ర్యం మేమే తెచ్చాం, తెలంగాణాను కూడా మేమే ఇచ్చామని ప్రజల పోరాటాలను మరుగున పరిచే ప్రయత్నం చేసే రాజకీయ పార్టీ ఏ రకంగా సభలో జరిగిన సంఘటనను సమర్థించుకుంటుందో మనమంతా చూస్తూనే ఉన్నాం.

ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు శాసన సభలో మాట్లాడుతూ ఒక మాట చాలా స్పష్టంగా చెప్పారు. "ఎంతో కష్టపడి తెలంగాణ ప్రజల పోరాటాల ఫలితంగా, అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం. తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఒక అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ఒక బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడమే నా బాధ్యత. ఆరోజు ఉద్యమకారునిగా నేను తెలంగాణ రాష్ట్రసాధన కొరకు పోరాటం చేశాను. ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఈ రాష్ట్రాన్ని భారతదేశంలో అగ్రగామిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నాను. ఇది నా బాధ్యత, నా కర్తవ్యం. ఎన్ని రకాలైనా, అవరోధాలు అడ్డు వచ్చినా అధిగమిస్తూ ముందుకు వెళతానే తప్ప, భయపడి వెనకడుగు వేయనని" చెప్పడం జరిగింది. చెప్పడమే కాకుండా ఈ రాష్ట్రఅభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు అడ్డు తగిలితే, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించేది లేదని చాలా స్పష్టంగా ఈరోజు వారు సమాధానం చెప్పడం జరిగింది.

అలాగే వారు ఇంకో మాట అన్నారు. రాజకీయ పార్టీల వలసలను ప్రోత్సహిస్తున్నారని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు, వారు సమాధానమిస్తూ, "తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాజకీయ పార్టీల పునర్ ఏకీకరణ జరగవలసిన అవసరమున్నది. తెలంగాణాను కోరుకునే వాళ్లు, తెలంగాణ అభివృద్ధిలో, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యే వాళ్లందరినీ కూడా టిఆర్ఎస్‌లోకి ఆహ్వానించాం. అది తెలంగాణ రాష్ట్ర

సుస్థిరతను దృష్టిలో పెట్టుకునే చేశాం తప్ప, మరొకటి కాదు" అని వారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కాబట్టి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో చాలా గొప్పగా ముందడుగు వేస్తున్నది.

శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం చాలా గొప్పగా పని చేస్తున్నది. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలను రెండు కళ్లలాగా ముందుకు తీసుకు వెళుతుందని, దేశ ప్రజలు చెప్పుకునే విధంగా ఇతర రాష్ట్రాలు చెప్పుకునే విధంగా మనం పరిపాలన సాగించాలి. అంతేగాని సంకుచిత రాజకీయాలు, స్వార్థపూరిత రాజకీయాలకు పూనుకొని ఈ తెలంగాణ రాష్ట్రానికి చెడ్డ పేరు తీసుకు రావొద్దు. ఈ రకమైన సంఘటనలు సరైనవి కావని వారు అక్కడ చెప్పిన విషయాన్ని మళ్లీ ఇక్కడ నేను చెప్పవలసిన అవసరం వస్తున్నది. అన్ని రాజకీయ పార్టీలు గౌరవ ముఖ్యమంత్రిగారు చేసిన సూచనలను అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది.

రెండవది, గవర్నర్ గారి ప్రసంగానికి సంబంధించి నేను నిన్న గౌరవ సభ్యులు రామచంద్ర రావు గారి ఉపన్యాసం విన్నాను. వారు ఒక మాట అన్నారు. గవర్నర్ ప్రసంగం గత సంవత్సరంతో పోలిస్తే పేజీలు తగ్గాయని అన్నారు. అంటే ప్రభుత్వం యొక్క పనితీరు తగ్గిందనే విధంగా వారు మాట్లాడడం జరిగింది. అధ్యక్షా, పేజీలు తగ్గడం ముఖ్యం కాదు. అందులో కంటెంట్ పెరిగిందా, రిజల్ట్స్ పెరిగాయా లేదా అనేది చూసుకోవలసిన అవసరమున్నది. నా ఉద్దేశంలో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ఏ రకంగా పనిచేస్తున్నది, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు మన పేద ప్రజలకు ఏ రకంగా అందుతున్నాయనేది చాలా ముఖ్యం. కాబట్టి పేజీల సంఖ్యను దృష్టిలో పెట్టుకోకుండా కంటెంట్‌ను దృష్టిలో పెట్టుకోవలసిందిగా నేను ప్రత్యేకంగా గౌరవ సభ్యులను కోరుతున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో ఉన్న ప్రతి ఒక్క అంశం కూడా రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం చేసిన అంశమే. దానినే గవర్నర్ గారు తమ ప్రసంగంలో పేర్కొన్నారు. గవర్నర్ గారి ప్రసంగంలో ఉన్న ప్రతి యొక్క అంశం కూడా అక్షర సత్యమని ఈ సందర్భంగా నేను సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఏమి సాధించింది, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఈ నాలుగు సంవత్సరాలలో ఏమి జరిగిందని చాలా మంది అడుగుతూ ఉంటారు. దానికి ఒక ఉదాహరణగా గౌరవ ముఖ్యమంత్రిగారు గణాంకాలను సభలో ప్రవేశపెట్టారు. నేను ఇక్కడ కూడా చెప్పాలని రాసుకొని వచ్చాను. ఇది అందరికీ ఉపయోగపడే గణాంకాలని నా అభిప్రాయం. ఆ గణాంకాల వివరాలు ఏమిటంటే, 2004 నుండి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 23 జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ క్రింద మనం రూ.1,29,683 కోట్లు ఖర్చు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న జూన్ 2వ తేదీ, 2014 నుంచి ఈరోజు వరకు తెలంగాణ రాష్ట్రంలోని పాత 10 జిల్లాలు గాని లేకపోతే ఇప్పుడున్న 31 జిల్లాల్లో గాని రూ.1,24,966 కోట్లు ఖర్చు చేశాం. ఇది ఎంత గొప్ప విషయం అధ్యక్షా. ఈ గణాంకాలను చూస్తే తెలంగాణ ప్రభుత్వం ఏ రకంగా పని చేస్తుంది, ఏ విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నదని చెప్పడానికి ఒక చక్కటి నిదర్శనమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యమ సమయంలో 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే ట్యాగ్‌లైన్ చెప్పడం జరిగింది. అంటే తెలంగాణ సర్‌ప్లస్ స్టేట్ అయి కూడా, తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ ఆదాయం ఉండి కూడా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మన రెవెన్యూస్ డైవర్ట్ చేయబడింది. మన నిధులు దారి మళ్లించబడ్డాయి దానికి ఇది ఒక పెద్ద ఉదాహరణ అని ఈ సందర్భంగా మీ అందరికీ నేను సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

చాలా మంది రాజకీయాలను, రాజకీయ అవకాశాలను దృష్టిలో పెట్టుకొని, రాబోయే రోజులలో వారికి రాజకీయ మనుగడ ఉంటుందో, లేదో అనే భయంతో చాలా రకాలుగా మాట్లాడుతుంటారు. తెలంగాణ వచ్చిన తరువాత ఏమి జరిగింది, ఏమి సాధించారని చాలా మంది మాట్లాడుతుంటారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలందరూ తెలంగాణ కొరకు ఉద్యమం చేస్తుంటే, ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి గారు శాసన సభలో మాట్లాడుతూ, "మీరు తెలంగాణ కొరకు లావు లావు కొట్లాడుతున్నారు, తెలంగాణ వస్తే ఏం వస్తది? తెలంగాణ వస్తే మీకు కరెంటు కష్టాలు వస్తయి, తెలంగాణలో చిమ్మ చీకట్లు ఉంటాయి, తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్స్ లేవు, అవన్నీ ఆంధ్రాలో ఉన్నాయి, వినియోగం మాత్రం తెలంగాణలో ఎక్కువగా ఉన్నది, మీరు నష్టపోతారు, వ్యవసాయానికి కూడా నీళ్లు ఇవ్వలేరు, కరెంటు కూడా ఇవ్వలేరు" అని ఆనాడు చెప్పడం జరిగింది.

ప్రతి సంవత్సరం కూడా రైతులు కరెంటు కోతలకు వ్యతిరేకంగా నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు, ప్రతిసారి అసెంబ్లీలో ఎండిపోయిన పంటలతో సభ్యులు వచ్చి ఆందోళన

చేసిన కార్యక్రమాలను మనం ఆరోజు చూశాం. కానీ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఏ రకమైన అద్భుతం జరిగిందో మనందరం కూడా చూశాం. ఆనాడు కరెంటు కోతలకు వ్యతిరేకంగా ఆందోళన చేసిన రైతులు, 24 గంటల కరెంటు వద్దు, 12 గంటల కరెంటే ముద్దు అని ఈరోజు గ్రామాలలో మాట్లాడుతున్నారంటే, ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణం చేశామో, దయచేసి మనందరం కూడా అర్థం చేసుకోవలసిన అవసరముంది. ఇవ్వాళ వ్యవసాయ రంగానికి 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ రాష్ట్రమని ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యుత్ ఉత్పత్తిలో 28,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలనే ఒక లక్ష్యాన్ని పెట్టుకొని, ఆ లక్ష్యానికి అనుగుణంగా మన జనరేషన్ ప్లాంట్స్‌ను ఏర్పాటు చేసుకుంటూ, వాటిని ముందుకు తీసుకెళ్లే విధంగా ఒక టార్గెట్ పెట్టుకున్నారు. 7,700 మెగావాట్ల స్థాపిత జనరేషన్ ఉన్న మనం ఈరోజు దానిని 15,000 మెగావాట్లకు పెంచుకున్నాం. వచ్చే సంవత్సరాలలో దానిని 28,000 మెగావాట్లకు పెంచుకోవాలనేదే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన. రాబోయే సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉండబోతుంది. ఆ మాటకొస్తే తెలంగాణ ఈరోజే మిగులు రాష్ట్రంగా ఉంది. కానీ, అటు ఇండస్ట్రియల్ డిమాండు గాని, అగ్రికల్చర్ డిమాండు గాని, డొమెస్టిక్ డిమాండు గాని తదితర అన్ని రకాలైన వినియోగదారులను దృష్టిలో పెట్టుకొని వచ్చే సంవత్సరమే విద్యుత్‌లో తెలంగాణను సర్‌ప్లస్ స్టేట్‌గా అభినందించే ఒక చక్కటి అవకాశమున్నదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా తెలంగాణ రైతాంగం అనేక రకాలుగా సరైన సాగునీటి అవకాశాలు లేక, ప్రాజెక్టుల్లోకి నీళ్లు రాక, వచ్చినా ఆ నది జలాలను ఇతర ప్రాంతాలకు మళ్లించుకొని పోతుంటే, పంటలు పండక నిరాశతో దిగుబడి రాక, అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయాలు మనందరికీ కూడా తెలుసు. అలాంటి పరిస్థితుల్లో రైతును ఆదుకోవాలనే ఒక సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి గారు దాదాపు 35 లక్షల మంది రైతులకు ఉపయోగపడే విధంగా నాలుగు సంవత్సరాలలో నాలుగు విడుతలుగా రూ.16,250 కోట్లతో పంట రుణాలను మాఫీ చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా అక్కడక్కడ రైతులకు కొంచెం ఇబ్బంది కలిగి ఉండొచ్చు.

ఒకవైపు పంట రుణాలను మాఫీ చేసి, రెండవ వైపు వ్యవసాయ రంగానికి 24 గంటలు నాణ్యమైన కరెంటు ఇవ్వడం జరిగింది. గతంలో ఎరువులు, విత్తనాల కొరకు రైతులు రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు చేసే పరిస్థితి ఉండేది. ఇవ్వాళ ఎరువులు, విత్తనాలను సకాలంలో సమృద్ధిగా అందుబాటులో పెడుతూ, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. 2018-2019 ఆర్థిక సంవత్సరం నుంచి వచ్చే ఏప్రిల్ మాసంలోనే రైతులకు వ్యవసాయానికి పంట పెట్టుబడి కూడా ఇవ్వబోతున్న మొట్టమొదటి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

వానాకాలం పంటకు రూ.4,000/-, యాసంగి పంటకు రూ.4,000/-. ఎకరానికి సంవత్సరానికి రూ.8,000/-ల పెట్టుబడి ఇవ్వబోతున్న మొట్టమొదటి ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రభుత్వం. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈరోజు వరకు పంట పెట్టుబడి గురించి ఆలోచన చేయలేదు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, రైతు సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వం, రైతు క్షేమంగా ఉండాలని కోరుకునే ప్రభుత్వం, రైతును రాజును చేయాలని ఆలోచించే ప్రభుత్వం కాబట్టే ఇవ్వాళ వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు ఆసరాగా ఉండాలనే ఉద్దేశంతో ఒక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకొని పంట పెట్టుబడిని అందించబోతున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మీ అందరికి నేను సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

ఒకవైపు ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అవసరమైన ఉచిత విద్యుత్, పెట్టుబడి, ఎరువులు, విత్తనాలను అందిస్తూనే, పంట రుణాలను మాఫీ చేయడం జరిగింది. ఆనాడు 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని దాశరథి చెప్పారు. కానీ ఈరోజు 'నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణి' అని మన కెసిఆర్ గారు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న కోటి ఎకరాలకు సాగునీరు అందించాలనే ఒక బృహత్ సంకల్పంతో కార్యక్రమాలను చేపట్టిన విషయం మనందరికీ తెలుసు. అందులో భాగంగా ఈరోజు కాళేశ్వరం, పాలమూరు, కల్వకుర్తి, దేవాదుల ఎత్తిపోతల పథకాలతో పాటు అనేక ఎత్తిపోతల పథకాలను చక్కగా గౌరవ ముఖ్యమంత్రిగారే డిజైన్ చేసి, ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను రీ-డిజైన్ చేసి, కృష్ణా, గోదావరి జలాలలో తెలంగాణకు రావలసిన వాటాను వాడుకునే విధంగా ప్రాజెక్టులకు రూపకల్పన చేయడం జరిగింది. ఇవ్వాళ వాటి కోసం వేలకోట్ల రూపాయలను ఖర్చు చేసి ఆ ప్రాజెక్టులను మనం ముందుకు తీసుకెళుతున్నాం.

నా జిల్లాకు సంబంధించిన ఒక అనుభవం మీకు చెప్పాలనుకుంటున్నాను. ఒక రోజు వస్తానంటే, గౌరవ సభ్యులు రామచంద్ర రావు గారిని, జాఫ్రీ గారిని జనగాంకు తీసుకెళతాను. ఇవ్వాళ దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా మార్చి నెలలో గోదావరి నదికి అడ్డంగా మట్టితో ఆనకట్టలాగా ఒక కాఫర్ డ్యాం కట్టి, ఆ నిల్వ ఉన్న నీటిని ప్రతి సంవత్సరం కరవుకు గురయ్యే ప్రాంతాలైన పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్, జనగాం ప్రాంతాలకు గోదావరి నీళ్లను తీసుకొచ్చి ఇవ్వాళ చెరువులను నింపుతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఏనాడు జరగని ఈ ప్రయోగం, ఏనాడు జరగని ఈ కార్యక్రమం ఈరోజు దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా వరంగల్ జిల్లాలో జరుగుతున్నది.

అంతేందుకు అధ్యక్షా, ఇవ్వాళ మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పుడు యాసంగి కాలంలో రెండవ పంట ఆరున్నర లక్షల ఎకరాలలో పంట సాగులో ఉందంటే ఇది చాలా ఆశ్చర్యకరమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇది తెలంగాణ రావడం ద్వారా సాధ్యమైంది తప్ప, కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా రావడం వల్ల సాధ్యమైంది తప్ప, వారి ఆలోచనల ద్వారా సాధ్యమైంది కాబట్టి ఈ ఫలితం వచ్చింది. వేరే ప్రభుత్వాలు ఉంటే ఇది సాధ్యమయ్యే పనికాదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు రావలసిన వాటాను సద్వినియోగం చేసుకొని, ముందుకు పోవాలని మనం ప్రయత్నం చేస్తుంటే, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పెద్దలు అడుగడుగున ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. దాదాపు 200 కేసులు వివిధ కోర్టులలో వేశారు. చివరికి 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' అనుమతులు ఇస్తే, ప్రొసీజర్ ఫాలో కాలేదని, మళ్లీ కోర్టుకు వెళ్లిన దుర్గతి ఆ కాంగ్రెస్ పార్టీకి పట్టిందంటే, వాళ్లు తెలంగాణ మేలును కోరుకుంటున్నారా, తెలంగాణ నాశనాన్ని కోరుకుంటున్నారా అనేది నాకు అర్థం కావడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్పారు. అయినా కూడా వాళ్లలో మార్పు రావడం లేదు. ఇది చాలా బాధాకరమని, ఈ సందర్భంగా నేను సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎవరు ఎన్ని విధాలా కోర్టులకు వెళ్లి ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నం చేసినా, కెసిఆర్ గారి నాయకత్వంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకం, పాలమూరు ఎత్తిపోతల పథకంతోపాటు మిగతా అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి కోటి ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది, దానికి కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 71 సంవత్సరాలు కావొస్తున్నది. 71 సంవత్సరాల తర్వాత కూడా రక్షిత మంచినీరు లేక ఫిల్టర్ వాటర్ లేక దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఎన్ని రకాలైన జబ్బులబారిన పడడం మనం గమనిస్తున్నాం. ఈరోజు వరకు కూడా తెలంగాణ రాష్ట్రంలో అనేక ఆదివాసి గూడెంలలో, గిరిజన తండాలలో, మాదిగ, మాల పల్లెల్లో, ఊరికి దూరంగా ఉన్న చిన్న చిన్న పల్లెల్లో, ఆవాసాలలో రక్షిత మంచినీరు లభ్యమయ్యే పరిస్థితి లేదు. దానిని గమనించిన ముఖ్యమంత్రి గారు, తాను గతంలో ఎంఎల్ఏగా ఉన్నప్పుడు సిద్దిపేట నియోజక వర్గంలో ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి గోదావరి నీళ్లను త్రాగునీటికి అందించారో ఆ యొక్క ప్రయోగాన్ని తెలంగాణ వ్యాప్తంగా అమలు చేయాలని ఆలోచించి ఇవ్వాళ మిషన్ భగీరథ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. దాని ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఒకవైపు బల్క్ సప్లై చేస్తూనే, మరొక వైపు అంతర్గతంగా పనులను పూర్తి చేసి ప్రతి ఇంటికి ప్రభుత్వ ఖర్చులతో నల్లాను బిగించి, శుభ్రపరిచిన నీళ్లను అందించాలనే ఒక బ్రహ్మాండమైన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమానికి దాదాపు రూ.40,000 కోట్లు దాటే అవకాశాలున్నాయి. ఖర్చుకు ఏ మాత్రం కూడా వెనుకాడకుండా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి కూడా సురక్షితమైన మంచినీరు అందించి, వారి ఆరోగ్యాలను కాపాడాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్న ప్రభుత్వం కెసిఆర్ గారి ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలను అందుకుంటున్న పాలసీ ఏదైన ఉందంటే, టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇండస్ట్రియల్ పాలసీ (టిఎస్–ఐపాస్). ఈ విధానం ద్వారా ఇప్పటి వరకు దాదాపు 6,206 పరిశ్రమలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వగా, అందులో దాదాపు 3,703 పరిశ్రమలు ఇప్పటికే పనులు ప్రారంభించాయని చెప్పడానికి నాకు గర్వంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వివిధ దేశాల నుండి వస్తున్న ప్రతినిధులు కూడా 'ఇక్కడ ఇండస్ట్రియల్ పాలసీ ఏ విధంగా ఉంది, ఇన్వెస్ట్‌మెంట్స్ ఇక్కడికే ఎందుకు వస్తున్నాయి, అందుకు గల కారణాలు ఏమిటి' అని అధ్యయనం చేసే పరిస్థితి వచ్చిందని మీ అందరికీ సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

ఒకవైపు సాగునీటి, త్రాగునీటి రంగాలలో, విద్యుత్ ఉత్పత్తి సరఫరాలలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటూనే,

మరొకవైపు ఈ రాష్ట్ర ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకుంటున్నారని మనకందరికీ తెలుసు. ముందుగా కెసిఆర్ కిట్‌తో ప్రారంభించుకుందాం. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్‌గారు ఈ 'కెసిఆర్ కిట్' అనే పథకాన్ని అమలు చేయడానికి జరిపిన చర్చలో ఆనాడు నేను కూడా పాల్గొనడం జరిగింది. ఆ సందర్భంలో వారు ఒక మాట అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పేద కుటుంబాలలో ఒక ఆడబిడ్డ గర్భిణీ అయినప్పుడు, 7వ నెల గాని, 8వ నెల గాని, 9వ నెల గాని వచ్చినప్పుడు, రేపో, మాపో డెలివరీ అవుతుందని తెలిసినా, ఆరోజు పూట గడవక, పొట్ట నింపుకోవడానికి కూలీకి వెళుతున్న పరిస్థితులను మనం గమనిస్తున్నాం.

4.20 సా. నిండు చూలాలు వ్యవసాయ, భవన నిర్మాణ కూలీ పనుల కోసం వెళ్లి రూ.150/-, రూ.200/-లు సంపాదిస్తే తప్ప రోజు గడవని పరిస్థితులు ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ రోజు చాలా బాధపడ్డ పరిస్థితిని నేను గమనించాను. ఆమె కూలీకి వెళితే ఎంత డబ్బులు వస్తాయని లెక్కగట్టి సుమారు నెలకు రూ.2000/- వస్తాయని తెలుసుకొని గర్భిణీ స్త్రీలు కూలీ పనులకు పోకుండా ప్రసవానికి మూడు నెలల ముందు ప్రసవానికి మూడు నెలల తరువాత మొత్తం ఆరు నెలలకు ఒక్కొక్క నెలకు రూ.2000/- చొప్పున మొత్తం రూ.12,000/-లను ఆమె సంపాదిస్తుందని ఆమె కూలీకి వెళ్లకుండానే అబ్బాయి పుడితే రూ.12,000/- లను, అమ్మాయి పుడితే రూ.13,000/- ఇచ్చే విధంగా ఒక పథకాన్ని రూపొందించారు. అదే విధంగా ప్రసవం తరువాత రూ.2000/- విలువ గల 'కెసిఆర్ కిట్'ను కూడా ఇవ్వడం జరుగుతోంది. ఉన్నత వర్గాల వారి పిల్లలు పుట్టినప్పుడు ఏమైతే బ్రాండెడ్ వస్తువులను ఉపయోగిస్తున్నారో అటువంటి 16 వస్తువులతో కూడిన 'కెసిఆర్ కిట్'ను అందించడం జరుగుతోంది. ఒక నిండు చూలాలు ప్రసవానికి సిద్ధంగా ఉన్న విషయం ఆసుపత్రులకు సమాచారం అందిస్తే ప్రభుత్వ అంబులెన్స్ నేరుగా వారి గ్రామానికి వెళ్లి ఆ గర్భిణీని ఆసుపత్రికి తీసుకొచ్చి, ప్రసవం అనంతరం 'కెసిఆర్ కిట్'ను కూడా ఇచ్చి, వారి కుటుంబ సభ్యులతో సహా ఇంటి దగ్గర క్షేమంగా అదే అంబులెన్స్‌లో దింపేటట్లుగా 'అమ్మ ఒడి' అనే ఒక కార్యక్రమాన్ని కూడా రూపొందించారు. పేదల కష్టాలను స్వయంగా చూసిన వ్యక్తి, పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి, కూలీల బ్రతుకులు తెలిసిన వ్యక్తి కాబట్టే శ్రీ కెసిఆర్‌గారు ఇంత గొప్ప పథకాన్ని రూపొందించారు.

గ్రామీణ ప్రాంత ప్రజల కష్టాలను కళ్లారా చూసిన వ్యక్తి మన గౌరవ ముఖ్యమంత్రి గారు. పథకాలను రూపొందించడంలో ఎంతో లోతుగా ఆలోచించి రూపకల్పన చేస్తున్నారు అనడానికి ఈ పథకం ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. 'కళ్యాణ లక్ష్మి' పథకం క్రింద గతంలో రూ. 50,000/-లు ఇస్తున్న మొత్తాన్ని రూ.75,116/-లకు పెంచడం జరిగింది. పెండ్లి కోసం ఇస్తున్న నగదును పెళ్లికి తరువాత ఇస్తే పెండ్లికొడుకు తీసుకొని జల్సాలకు ఖర్చు చేస్తాడని, లేదా అత్త, మామలు చెక్కు ద్వారా వచ్చే డబ్బు తీసుకుంటారని ఆలోచన చేసారు. ఆడపిల్ల పెండ్లి చేసి అప్పుల పాలయ్యేది అమ్మాయి తల్లిదండ్రులు కాబట్టి, మనం ఇచ్చే ఆర్థిక సహాయం ఆడపిల్లల తల్లిదండ్రుల కష్టాలను తీర్చాలనే ఉద్దేశ్యంతో రూ.75,116ల చెక్కును ఆడపిల్ల తల్లి పేరున ఈ తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో చాలా డయాలసిస్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్ల సంఖ్యను పెంచడం, ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుంది. గతంలో 'కెసిఆర్ కిట్' ఇవ్వనప్పుడు ప్రైయివేటు ఆసుపత్రులకు వెళితే నార్మల్ డెలివరీకి కూడా దాదాపు రూ.30,000/-ల దాకా ఖర్చు పెట్టవలసి వచ్చేది. సిజేరియన్‌కి అయితే దాదాపు రూ.50,000/-ల వరకు ఖర్చు జరిగేది. ఈనాడు దాదాపు రూ.50,000/-లు ఖర్చు కాకుండా అదనంగా దాదాపు రూ.15,000/-ల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను. 'కెసిఆర్ కిట్' ఇవ్వడం ద్వారా ఈనాడు రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య విపరీతంగా పెరిగాయి.

ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక గొప్ప ప్రకటన చేసారు. రేపు బడ్జెట్ ప్రసంగంలో కూడా దానిని పొందుపరచడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో 'తెలంగాణ హెల్త్ ప్రొఫైల్' అనే మరొక ముఖ్య పథకాన్ని కూడా త్వరలో తీసుకురాబోతున్నారు. తెలంగాణలో 3కోట్ల 64 లక్షల మంది ప్రజలున్నారని సమగ్ర కుటుంబ సర్వే తెలియజేసింది. ఈ పథకం ప్రకారం ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి హెల్త్ ప్రొఫైల్స్‌ను తయారు చేసి, ప్రతి ఒక్కరికి 'హెల్త్‌కార్డు'లను ఇవ్వాలనే ఒక గొప్ప ఆలోచనను మన గౌరవ ముఖ్యమంత్రిగారు చేసారు. అదే విధంగా ప్రతి సంవత్సరం ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు జరిపించి అవసరమైన వారికి కంటి అద్దాలు, అపరేషన్ చేయాలనే వారికి కంటి ఆపరేషన్లు చేసి

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఒక గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టినందుకు రాష్ట్ర ప్రజలందరి తరఫున గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

తెలంగాణ ప్రాంతంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలలతో అన్ని కలిపి 296 గురుకుల పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల కాలంలో గౌరవ ముఖ్యమంత్రిగారు దేశమే ఆశ్చర్య పోయే విధంగా 'కేజీ టు పీజీ' లో భాగంగా 542 గురుకుల పాఠశాలలను ప్రారంభించారు.

ఒక రోజు ముఖ్యమంత్రిగారు ఎస్సీ సబ్ ప్లాన్ మీద ప్రగతి భవన్‌లో ఎస్టీ ఎమ్మెల్యేలతో, ఎస్సీ ఎమ్మెల్యేలతో సమావేశాన్ని నిర్వహించినప్పుడు మా సభ్యులందరూ అడిగారు. సార్ ఇప్పటికీ కూడా ఎస్సీ అమ్మాయి ఇంటర్మీడియట్ పూర్తి చేసి డిగ్రీ చదువు కోసం పట్టణానికి వెళితే కులం పేరు చెబితే ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదని చెబితే ఆయన మనసు కరిగిపోయింది. చాలా బాధపడ్డారు. ఇప్పటికీ కూడా ఈ పరిస్థితులు ఉన్నాయా అని ఆశ్చర్యపోయారు. వెంటనే స్పందించి రాష్ట్రంలో ఎస్సీలకు 30 రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను, ఎస్టీలకు 22 కళాశాలలు, బీసీలకు 1, మొత్తం 53 గురుకుల డిగ్రీ కళాశాలలను ప్రారంభించిన ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. కేజీ టు పీజీ ఏమైందని నన్ను కొందరు అడుగుతున్నారు. వారిని చూస్తే నాకు బాధ కలుగుతుంది. 542 గురుకుల పాఠశాలలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదా? అవి వారికి కనపడటం లేదా? వారి కళ్లకు కనపడకపోతే రేపు గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టే కంటి పరీక్షలలో కాంగ్రెస్ పార్టీ వారికే మొదటగా పరీక్షలు చేయిస్తామని తెలియజేస్తున్నాను. మన అభివృద్ధి వారికి తప్పకుండా కనిపించాలని కోరుకుంటున్నాను.

ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయి. 'ఆరోగ్య లక్ష్మి', 'ఆరోగ్య శ్రీ', త్వరలో ప్రారంభించబోయే 'తెలంగాణ హెల్త్ ప్రొఫైల్' పథకాలు చాలా అద్భుతమైనవి. ఈ పథకాల వివరాల గురించి చెప్పమని కేంద్రప్రభుత్వం ఆరా తీసింది. మిషన్ భగీరథ పథకం గురించి వివిధ రాష్ట్రాల మంత్రులు, అధికారులు వచ్చి చూసి వారి రాష్ట్రాలలో కూడా అమలు చేయాలనే ఆలోచన చేస్తున్నారంటే ఎంతో గొప్ప పథకాలను రూపొందించి వాటిని అమలు జరుపుతున్న మన గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

తెలంగాణకు మొదటి నుండి అన్యాయం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యమ సమయంలో నాకు ఒక మాట చెప్పారు. తెలంగాణ ఈ రోజు వెనుకబడి ఉండటానికి, అన్యాయానికి గురి కావడానికి ఈ ప్రాంతానికి, ఈ రాష్ట్రానికి మొదటి విలన్ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. దానికి కారణం ఆనాడు ప్రధానమంత్రిగా ఉన్న జవహర్ లాల్ నెహ్రూగారు తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్ర రాష్ట్రంలో కలిపారు. ఆనాడే తెలంగాణకు అన్యాయం జరగడానికి బీజం పడింది.

1969వ సంవత్సరంలో తెలంగాణ మొదటి దశ ఉద్యమం జరిగినప్పుడు వరంగల్ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల విద్యార్థిగా నేను కూడా ఆ ఉద్యమంలో పాల్గొనడం జరిగింది. ఆ తరువాత 1971వ సంవత్సరంలో తెలంగాణ ప్రజా సమితి పేరిట బ్రహ్మాండంగా ఉద్యమం జరిగింది. ఎన్నికలు కూడా జరిగాయి. ఆ ఎన్నికలలో తెలంగాణలో 14 లోక్‌సభ స్థానాలకు గాను 10 లోక్‌సభ స్థానాలను టిపిఎస్ గెలుచుకుంది. ఆ రోజు దేశవ్యాప్తంగా ఎన్నికల ఫలితాలు రాగా వరంగల్ నుండి ఎస్.బి. గిరి ఎన్నికయ్యారు. 1969లో 'ముల్కీ రూల్స్' కు అనుకూలంగా ఉద్యమం చేయడం జరిగింది. ఆ ఉద్యమంలో మనం అన్నది ఏమిటంటే నాన్ ముల్కీ గో బ్యాక్. మా ఉద్యోగాలు మాకే రావాలి, మా ఉద్యోగాలు స్థానికులకే చెందాలని నినాదాలు చేసాము. సుప్రీంకోర్టు మనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన తరువాత కూడా, తెలంగాణలో టిపిఎస్ 10 స్థానాలను గెలిపించుకున్న తరువాత కూడా ఆనాడు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ గారు మనల్ని మోసం చేసారు. ఆరు సూత్రాల పథకాన్ని తీసుకొచ్చారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా ముల్కీ రూల్స్ పోయాయి. లేదంటే సుప్రీంకోర్టు తీర్పు మేరకు, తెలంగాణ ప్రజల కోరిక మేరకు ముల్కీ రూల్స్ కనుక అమలులో ఉంటే మనకు ఈ రకమైన అన్యాయం జరిగేది ఉండేది కాదు. అక్కడ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అన్యాయం చేసింది. మరలా తెలంగాణ ఉద్యమంలో కూడా కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేయడం వలన 400 మంది చనిపోవడానికి కారణమైనారు.

కాంగ్రెస్ పార్టీ వారందరూ రాజీనామా చేసి కొత్త ఎన్నికలకు పోతారని నిన్న మొన్నా అక్కడక్కడా అనుకుంటుంటే వింటున్నాము. దాని కోసం హైకమాండ్ అనుమతి అడిగారంట. వారి హైకమాండ్ ఢిల్లీలో ఉంది. ప్రతి విషయానికి ఢిల్లీ వైపు చూస్తూ ఉంటారు. మీరు చేద్దామనుకున్న ఆ రాజీనామాలు తెలంగాణ ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ ఉద్యమ సమయంలోనే చేసి ఉంటే ఇంతకు ముందే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కదా! తెలంగాణ బిడ్డలు అన్యాయంగా చనిపోయేవారు కాదు కదా! అని ఈ సభ ద్వారా సవినయంగా వారిని ప్రశ్నిస్తున్నాను. ఎవరెన్ని రకాలుగా మాట్లాడినా, ఎవరెన్ని ఆటంకాలు, అవరోధాలు సృష్టించినా మొక్కవోని దీక్షతో గౌరవ ముఖ్యమంత్రిగారు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నారు.

ఈనాడు గవర్నర్ ప్రసంగంలో కూడా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక విషయాలను కూడా ప్రస్తావించడం జరిగింది. అందులో ప్రధానంగా రెండు ముఖ్యమైన కార్యక్రమాలను నిర్వహించుకున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా భూ రికార్డుల ప్రక్షాళన జరిగింది. గ్రామాలలో ఎన్ని రకాల భూవివాదాలు ఉంటాయో తమరికి తెలియంది కాదు అధ్యక్షా. రికార్డ్ టైమ్‌లో బ్రహ్మాండంగా భూ రికార్డుల ప్రక్షాళన చేసుకోవడం జరిగింది. గ్రామాలలో రైతులందరికీ పట్టా పాస్ పుస్తకాలు ప్రభుత్వం త్వరలో ఇవ్వబోతున్నది.

అదే విధంగా అన్ని వర్గాల ప్రజలకు వర్తించే విధంగా 41 లక్షల మందికి 'ఆసరా పింఛన్ల'ను ఇవ్వడం జరుగుతోంది. దాదాపుగా రూ. 5,500 కోట్లను ఈ పథకం క్రింద ప్రభుత్వం ఖర్చు చేయడం జరుగుతోంది. మొన్న ఖమ్మం జిల్లా పర్యటనకు గౌరవ ముఖ్యమంత్రిగారు వెళ్లినప్పుడు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు మొదలగు వారందరూ ఖమ్మం ప్రాంతంలో ఎక్కువగా బోదకాలు వ్యాధికి గురవుతున్నారని వారికి పింఛను మంజూరు చేయాలని కోరితే తెలంగాణ రాష్ట్రంలో 45,000 మంది బోదకాలు సమస్యతో బాధపడుతున్నారని గణాంకాల ద్వారా తెలుసుకొని వారందరికీ కూడా 'ఆసరా పింఛన్ల'ను మంజూరు చేసారు. ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, నేత కార్మికులకు, గీత కార్మికులకు 41 లక్షల మందికి రూ. 5,500 కోట్లను ఈనాడు ఆసరా పింఛన్ల కోసం ఖర్చు చేయడం జరుగుతోంది.

రాష్ట్రంలో శాంతి, భద్రతలుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు హోం మినిష్టర్‌గారు శ్రీ నాయిని నరసింహా రెడ్డిగారి ఆధ్వర్యంలో శాంతి, భద్రతలను చాలా చక్కగా నిర్వహిస్తున్నారు. ఈరోజు రాష్ట్రంలో గుడుంబా, పేకాట, మత ఘర్షణలు, గ్యాంబ్లింగ్, రౌడీయిజం, ఫ్యాక్షనిజమ్ లేవు. 'షీ-టీమ్'ల ద్వారా మహిళలపైన జరిగే అత్యాచారాలు, దాడులు గణనీయంగా తగ్గిపోయాయి. రాష్ట్రంలో పరిపాలన టిఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో చక్కగా సాగుతుంది.

గౌరవ ముఖ్యమంత్రిగారు కరీంనగర్ రైతు సమన్వయ సమితి సదస్సులో అలాగే ఈరోజు శాసనసభలో కూడా ఒక ప్రకటన చేసారు. భారతదేశంలో రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాలుగా ఆదుకోవలసిన అవసరమున్నది. ప్రధానంగా మహారాష్ట్రలో ఇటీవల జరిగిన రైతుల మహాపాద యాత్ర చూసిన తరువాత అయినా ప్రభుత్వాలు కళ్లు తెరవాల్సిన అవసరముందని చెబుతూనే, ఒకవైపు రైతులకు సంబంధించి నాణ్యమైన ఉచిత కరెంటును అందిస్తూ, మరొక వైపు పంటను పండించుకోవడం కోసం సంవత్సరానికి ఎకరానికి రూ.8,000లు పెట్టుబడి ఇస్తూ, ఇంకొక వైపు రైతు ఏదైనా ప్రమాదం వల్ల చనిపోతే, ఆ రైతు కుటుంబం రోడ్డున పడకుండా ఉండటానికి, వారికి ఆర్థిక సహాయం అందించడానికి ప్రతి రైతు కుటుంబానికి రూ.5,00,000ల ప్రమాద బీమా పథకాన్ని ఈ సంవత్సరం నుండి అమలు చేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు తెలిపారు.

**4.40 సా.** ఇవన్నీ కూడా మ్యానిఫెస్టోలో చెప్పిన అంశాలు. కాని మ్యానిఫెస్టోలో చెప్పని అంశాలు కూడా అనేకం ప్రజల సంక్షేమం కొరకు ఈ ప్రభుత్వం అమలుచేస్తున్నది. సంకుచిత రాజకీయాలు మరియు స్వార్థపూరిత రాజకీయాలకు వెళ్లకుండా తెలంగాణ పునర్నిర్మాణంలో అందరమూ భాగస్వాములం కావాలని, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారి నాయకత్వాన్ని మరింత బలపరిచే ప్రయత్నం చేసి, రాష్ట్ర అభివృద్ధిలో వేగం పెంచడానికి దోహదపడాలని కోరుతూ, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రవేశపెట్టిన తీర్మానానికి ప్రభుత్వం తరుపున నా సమాధానం చెబుతూ, తమరి అనుమతితో నేను సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

( సభ్యుల హర్షధ్వానాలు )

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:** క్లారిఫికేషన్స్.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): میری یہ گزارش ہے کہ سدھیر کمیشن کی دوسری رپورٹ کو ٹیبل کیجئے۔ جو سدھیر کمیشن کی مائناریٹیز ریزرویشن کے بارے میں مسلمس بیاک ورڈنیس کی تفصیلات ہیں وہ دوسری رپورٹ میں آئی ہے۔ اس کو ٹیبل کرنے کی گزارش ہے۔ Commissioner of Enquiries Act کے تحت قائم ہوا۔ جب تک Legislature میں ٹیبل نہیں ہوتا تب تک اس کو پبلک نہیں کر سکتے ہیں۔ صاحب ٹیبل کرنے کی گزارش ہے۔

SRI KADIUM SRIHARI:– We will examine.

**శ్రీ ఎస్. రామచంద్ర రావు:–** గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు మోషన్ ఆఫ్ థాంక్స్‌లో చాలా వివరంగా చెప్పారు. అక్కడ సభలో ముఖ్యమంత్రిగారు మాట్లాడింది కూడా నేను విన్నాను. నేను ఒకటి, రెండు క్లారిఫికేషన్సు అడగదలచుకున్నాను. యూనివర్శిటీలలో అనేక ఫ్యాకల్టీలు ఖాళీగా ఉన్నాయి. అలాగే నాన్-టీచింగ్ స్టాఫ్‌ని కూడా కాంట్రాక్టు విధానంలో కొనసాగిస్తున్నారు. ఉస్మానియా యూనివర్శిటీ గురించి మనం చాలా గర్వంగా చెప్పుకుంటాము. కాబట్టి ఈ రెండు అంశాలను పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

మరొక అంశం మనకు వివిధ పథకాల క్రింద కేంద్రం నుండి గ్రాంట్లు తదితర రూపంలో సహాయం అందుతూ ఉంటుంది. ఈ విధంగా ఇచ్చిన సహాయం గురించి రాష్ట్ర ప్రభుత్వం చెప్పవలసి ఉంటుంది. ఏయే పథకాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేయయవుందో, వాళ్లు ఎంత ఫండ్ ఇచ్చారో తెలియజేయవలసి ఉంది. కేంద్రం ఏమీ చేయడం లేదనే భావన ప్రజల్లో ఉండకూడదు. దయచేసి ఏ పథకానికి ఎంత మొత్తం కేంద్రం నుండి అందుతున్నదో చెప్పినట్లయితే ప్రజల్లో కూడా క్లారిటీ ఉంటుందని నా భావం.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, మనది ఫెడరల్ వ్యవస్థ. దీనిలో కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఉంటాయి. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసాగాని, రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసాగాని ప్రజల ముందు ఉంచవలసిన అవసరం ఉంది. ఏ పైసా దేనికి ఖర్చు పెడుతున్నామో తెలియజేయవలసిన అవసరం ఉంది. కాకపోతే తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే సహాయం అంతా కూడా మన రాజ్యాంగానికి లోబడి, మన ఫిస్కల్ డిసిప్లిన్‌కు లోబడి, నిర్దేశింపబడిన సూత్రాలకు లోబడి మాత్రమే మనకు సహాయం వస్తున్నది తప్ప, అంతకంటే ఎక్కువ మనకేమీ కేంద్ర ప్రభుత్వం నుండి రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే సహాయం ఈ రాష్ట్రంలో ఏ రకంగా, ఎక్కడ ఖర్చుపెడుతున్నామనేది సపరేట్‌గా బడ్జెట్‌లో చూపించడం జరగదు. ఇది మన రాష్ట్రంలోనే కాదు, ప్రతి రాష్ట్రంలోనూ ఉంది. కాకపోతే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ క్రింద మనకు పదివేల కోట్ల రూపాయలు వచ్చింది, దానిని ఈ విధంగా ఖర్చు చేశామని చూపిస్తామే తప్ప, వేరే రకంగా చూపించడం జరగదు. కాబట్టి గౌరవ సభ్యులు శ్రీ రామచంద్రరావు గారు అడిగినట్లు ఆ రకంగా కేంద్ర సహాయాన్ని చూపించడం జరగదని మనవి చేస్తున్నాను.

తరువాత వారు యూనివర్శిటీల గురించి చెప్పారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఉస్మానియా యూనివర్శిటి శతాబ్ది ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని మన తెలంగాణలో ఉన్న మొత్తం 11 యూనివర్శిటీలకు మౌలిక వసతుల అభివృద్ధి కొరకు, ల్యాబ్సను మరియు లైబ్రరీలను అభివృద్ధి చేయడానికి ఇతర వసతుల కల్పనకు మొత్తం రూ.420 కోట్లను ఇవ్వడం జరిగింది. ఆ పనులకు గాను కొన్నిటికి టెండర్లు పిలిచారు, మరికొన్నింటికి టెండర్లు పిలవబోతున్నారు, అవి వివిధ దశలలో ఉన్నాయి.

రెండవది యూనివర్శిటీలలో ఉన్న 1661 పోస్టులను మొత్తం భర్తీ చేయడానికి రాష్ట్రప్రభుత్వ పరంగా అనుమతులను ఇచ్చాము. వాటికి యూనివర్శిటీలు నోటిఫికేషన్లు జారీ చేయవలసిన అవసరం ఉన్నది. మొన్ననే నేను స్వయంగా వైస్ ఛాన్స్‌లర్ల సమావేశం నిర్వహించి వారికి స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వచ్చే జూన్‌లో ఎకడమిక్ ఇయర్ ప్రారంభం అయ్యే లోపల, మీకే పూర్తి స్వాతంత్ర్యం ఇస్తున్నాము కాబట్టి, పూర్తి అనుమతులు ఇచ్చాము కాబట్టి అవసరమైన స్టాఫ్‌ను రిక్రూట్ చేసుకోమని చెప్పడం జరిగింది. I hope by starting of next Academic year all the new recruitees will be placed.

**MR. DEPUTY CHAIRMAN:-** There are no amendments to the Motion of thanks to the Governor's Address. The question is:

"That the following Motion moved by Dr. Palla Rajeshwar Reddy is before the House.

"That an Address be presented to the Governor as follows:

That the Members of Telangana Legislative Council assembled in this Ninth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 12-03-2018 be passed"

(Pause)

The Motion was adopted and the Address was presented.

The House is adjourned to meet again at 11.00 a.m. on Thursday, the 15th March, 2018.

(The House then adjourned at 4.47 p.m. to meet again at 11.00 a.m. on Thursday, the 15th March, 2018.)

* * *

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**